తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

సోమవారం 22.01.2024 | సంపుటి : 10 సంచిక : 192 | పేజీలు : 12 వెల: రూ.4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

మూసీ రివర్ ఫ్రంట్ నిర్మాణానికి కసరత్తు

దుబాయ్‌లోని ఓ ఆకాశహర్మ్యం నుంచి దుబాయ్‌వాటర్ ఫ్రంట్‌ను తిలకిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

లండన్‌లో థేమ్స్ ,దుబాయ్‌లో వాటర్ రివర్‌ఫ్రంట్‌లను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- మూసీ పట్ల ఆసక్తి కనబరుస్తున్న పలు సంస్థలు
- ప్రపంచ దృష్టిని ఆకర్షించే డిజైన్లు, నమూనాలపై దుబాయ్‌లో 70 సంస్థలతో ముఖ్యమంత్రి సంప్రదింపులు
- ప్రపంచ స్థాయి సిటీ ప్లానర్లు, డిజైనర్లు, మెగా మాస్టర్ ప్లాన్ డెవలపర్లు, ఆర్కిటెక్ట్‌లతో వరుస భేటీలు
- 56 కి.మీ పొడవునా మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రతిపాదనలు
- తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి, మూసీ ప్రాజెక్టుపై పలు సంస్థల ఆసక్తి
- తదుపరి సంప్రదింపులకు త్వరలోనే రాష్ట్రానికి వచ్చేందుకు అంగీకారం

దుబాయ్(జనంసాక్షి): లండన్ నుంచి బయల్దేరిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదివారం దుబాయ్‌లో బిజీ బిజీగా గడిపారు. ప్రపంచ స్థాయి సిటీ ప్లానర్లు, డిజైనర్లు, మెగా మాస్టర్ ప్లాన్ డెవలపర్లు, ఆర్కిటెక్ట్ లతో సీఎం వరుసగా భేటీ అయ్యారు. హైదరాబాద్ సిటీలో మూసీ రివర్ ఫ్రంట్ డిజైన్లు, అభివృద్ధిపైనే కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. 56 కిలోమీటర్ల పొడవునా మూసీ రివర్ ఫ్రంట్, గ్రీన్ అర్బన్ పార్క్ లు, షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లు, అభివృద్ధి నమూనాలు, వాటికి అవసరమైన పెట్టుబడులపై వివిధ సంస్థలతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. దుబాయ్ లో దాదాపు 70 సంస్థలతో ఆయన సంప్రదింపులు జరిపారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలు, డిజైన్, ప్లానింగ్, ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు, కన్సల్టెన్సీ నిపుణులతో సమావేశమయ్యారు. దాదాపు అన్ని సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి, హైదరాబాద్ లో మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టుపై ఆసక్తి ప్రదర్శించాయి. తదుపరి సంప్రదింపులకు త్వరలోనే రాష్ట్రానికి వచ్చేందుకు అంగీకరించాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'చారిత్రాత్మక నగరాల న్నీనీటి వనరుల చుట్టే అభివృద్ధి చెందాయి. నదులు, సరస్సులు వాటికి సహజత్వాన్ని తెచ్చిపెట్టాయి. మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్ సిటీ ప్రపంచంలోనే అద్భుతమైన నగరంగా మారుతుంది...' అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మూసీ రివర్ ప్రాజెక్టుకు అపురూపమైన డిజైన్లు, నమూనా లు రూపొందించాలని కోరారు. ఇతర సిటీలు, రాష్ట్రాలతో తాము పోటీ పడటం లేదని, ప్రపంచంలోనే

మిగతా 2లో..

తాటాకు చప్పుళ్లకు భయపడం:రాహుల్

మాది సైద్ధాంతిక పోరాటం..వ్యక్తులపై కాదు

మణిపుర్‌లో కొన్ని నెలలుగా హింస జరుగుతున్నా.. ఇప్పటివరకూ మోదీ సందర్శించకపోవడం సిగ్గుచేటు: రాహుల్

కలియాబోర్(జనంసాక్షి): మణిపుర్‌లో కొన్ని నెలలుగా హింస జరుగుతున్నా.. ఇప్పటివరకూ ప్రధాని నరేంద్ర మోదీ ఆ రాష్ట్రాన్ని సందర్శించలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆక్షేపించారు. ఆయన అనుకుంటే సైన్యం సహాయంతో కేవలం మూడు రోజుల్లోనే మణిపుర్‌లో హింసకు ముగింపు పలికేవారని.. కానీ భాజపా అలా చేయాలని అనుకోలేదని మండిపడ్డారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రధాని ఉండి ఉంటే హింస చెలరేగిన మూడో రోజే మణిపుర్‌ను సందర్శించేవారని.. ఆ మర్నాడే హింసాత్మక పరిస్థితుల్ని నియంత్రించేవారన్నారు. ఆదివారం అస్సాంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా నాగాన్ జిల్లా కలియాబోర్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తన యాత్ర కొనసాగుతున్న వేళ కొందరు భాజపా కార్యకర్తలు జెండాలు పట్టుకొని తమ బస్సు వైపు వచ్చారని.. తాను బస్సు దిగి వెళ్లగానే అక్కడి నుంచి వెళ్లిపోయారన్నారు. తమ యాత్రకు సంబంధించిన ఎన్ని పోస్టర్లను చింపేసినా పట్టించుకోమన్నారు. తాము చేస్తున్నది సైద్ధాంతిక పోరాటమని.. ఎవరికీ భయపడబోమన్నారు. దేశంలో అత్యంత అవినీతి పరుడైన సీఎం హిమంత బిశ్వశర్మేనని.. అస్సాంలో పిల్లల నుంచి ఎవరిని అడిగినా ఈ విషయం చెబుతారన్నారు. భాజపా పాలనలో అస్సాం యువతకు ఉద్యగాల్లేవని.. ప్రైవేటు కాలేజీలు, యూనివర్సిటీల్లో లక్షలాది రూపాయులు ఫీజులు

మిగతా 2లో..

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్(జనంసాక్షి): ప్రభుత్వాన్ని కూలుస్తామని కొందరు నాయకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ప్రజాతీర్పును అగౌరవపరచడం సరికాదన్నారు.

మిగతా 2లో..

షబ్బీర్ అలీ | వేం నరేందర్‌రెడ్డి | హర్కర వేణుగోపాల్ | మల్లు రవి

నలుగురు కాంగ్రెస్ నేతలకు కీలక పదవులు

ప్రభుత్వ సలహాదారులుగా వేం నరేందర్‌రెడ్డి,షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్.. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవి నియామకం

నలుగురికీ కేబినెట్ హోదా కేటాయింపు ● తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం నలుగురు సలహాదారులను నియమించింది. సీఎం సలహాదారుగా మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి, ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ,మైనారిటీ శాఖల సలహాదారులుగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ప్రోటోకాల్,పబ్లిక్‌రి లేషన్‌కు కాంగ్రెస్ నేత హర్కర వేణుగోపాల్, ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవిలను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ నలుగురికీ కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా షబ్బీర్ అలీ వ్యవహరించనున్నారు. ప్రొటోకాల్, పబ్లిక్ రిలేషన్స్ సలహాదారుగా వేణుగోపాల్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. నామినే టెడ్ పోస్టుల భర్తీపై కాంగ్రెస్ పార్టీ దాదాపుగా కసరత్తు దాదాపు పూర్తిచేసింది. దీనిలో భాగంగానే ఇటీవల మహేశ్‌కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లకు ఎమ్మెల్సీ అభ్యర్థులగా అవకాశం కల్పించింది. ప్రభుత్వ సలహాదారుల నియామకం

మిగతా 10లో..

కార్యకర్తలు కష్టపడితే భారాసకు పూర్వవైభవం

ఇంకో 7-8 స్థానాలు గెలిచి ఉంటే హంగ్ వచ్చేది: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): బీఆర్ఎస్ ఇంకో ఏడో ఎనిమిదో స్థానాలు అదనంగా గెలిచి ఉంటే రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ ఉండేదని, తక్కువ ఓట్ల తేడాతో 14 సీట్లు కోల్పోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. 200 యూనిట్లలోపు విద్యుత్ బిల్లులు కట్టొద్దని.. ఆ బిల్లులు సోనియాగాంధీనే కడుతుందని కాంగ్రెస్ నేతలు చెప్పారని.. కరెంటు బిల్లులు ఆమెకే పంపాలని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ కన్నా కేవలం నాలుగు లక్షల ఓట్లు ఎక్కువ సాధించిందన్నారు. పోయిన మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానాన్ని

మిగతా 2లో..

మేమూ సాంప్రదాయాలను పాటిస్తున్నాం

మతం, భక్తి గురించి ఎవరితోనో చెప్పించుకోవాల్సిన అవసరం మాకు లేదు

కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్

బెంగళూరు(జనంసాక్షి): మతం, భక్తి గురించి ఎవరితోనో చెప్పించుకోవాల్సిన అవసరం తమకు లేదని కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ అన్నారు. మన సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను తాము ఎన్నో ఏళ్లుగా పాటిస్తున్నామని చెప్పారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక వేళ రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించకపోవడాన్ని ఆయన సమర్థించుకున్నారు. ఆదివారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. అయోధ్యలో శ్రీరామ మందిర ప్రతిష్ఠాపనకు సోమవారం సెలవు ప్రకటించాలన్న భాజపా నేతల డిమాండ్‌పై స్పందించిన డీకేఎస్.. మందిరం అంశాన్ని వాళ్లు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు."

మిగతా 10లో..

లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటేస్తే మూసీలో వేసినట్లే

కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటు వేస్తే మూసీ నదిలో వేసినట్లేనని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో భారాస ఎంపీలు గెలిచినాఓడినా వచ్చే నష్టమేమీ లేదని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని.. వాటిని ఎలా అమలు చేయాలనే రూట్‌మ్యాప్ ఇప్పుడు వారి వద్ద లేదని విమర్శించారు. ప్రధాని మోదీ హయాంలో

మిగతా 10లో..

శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

రూ.41కోట్ల విలువైన హెరాయిన్ స్వాధీనం

హైదరాబాద్(జనంసాక్షి): శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతరాజ్జతీయ విమానాశ్రయంలో భారీగా హెరాయిన్‌ను కస్టమ్స్ అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. విమానాశ్రయంలో తనిఖీలు చేస్తున్న సమయంలో జాంబియా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ మహిళా ప్రయాణికురాలి నుంచి భారీగా మత్తు పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మహిళ హ్యాండ్ బ్యాగ్‌తో పాటు సూట్ కేస్ , డాక్యుమెంట్ ఫోల్డర్‌లో డ్రగ్స్ దాచిపెట్టి అక్రమంగా తరలించేందుకు ప్రయత్నిస్తూ అధికారులకు చిక్కింది. ప్రయాణికురాలిని దక్షిణ ఆఫ్రికా వాసిగా గుర్తించారు. నిందితురాలి నుంచి 5.93 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్

మిగతా 10లో..

మూడు ఈశాన్య రాష్ట్రాల అవతరణ దినోత్సవం

మణిపూర్, త్రిపుర, మేఘాలయా ప్రజలకు మోదీ శుభాకాంక్షలు

దిల్లీ(జనంసాక్షి): ఈశాన్య రాష్ట్రాలైన మణిపుర్, త్రిపుర, మేఘాలయా నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవాలను నిర్వహించుకుంటున్నాయి. ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఇది మూడు రాష్ట్రాల ప్రజలు సాధించిన విజయాలను గుర్తు చేసుకునే ప్రత్యేక సందర్భమని ట్వీట్ చేశారు. "రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మణిపుర్ ప్రజలకు శుభాకాంక్షలు. భారత దేశాభివృద్ధికి రాష్ట్రం బలమైన సహకారాన్ని అందించింది. ఈ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాల పట్ల గర్విస్తున్నాను. మణిపుర్ నిరంతర అభివృద్ధి చెందాలని ప్రార్థిస్తున్నా" అని మోదీ ట్వీట్ చేశారు."మేఘాలయా ప్రజలకు శుభాకాంక్షలు. రాబోయే రోజుల్లో

మిగతా 10లో..

ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం

- అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్లలో లాగ్‌బుక్‌లు
- యాదాద్రిలో భక్తులకు అన్ని వసతులు
- కొండపైకిఆటోల అనుమతి పరిశీలిస్తున్నాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి

భువనగిరి(జనంసాక్షి): అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్లలో లాగ్‌బుక్‌లు పెడతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం భువనగిరి కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధిపై చర్చించిన ఆయన.. రూ.100 కోట్లతో మోడల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఈ దస్త్రంపై ఇప్పటికే మంత్రి పొంగులేటి సంతకం చేశారని వెల్లడించారు. త్వరలో భువనగిరి ఖిల్లా రోప్ వే నిర్మాణం కానుందని తెలిపారు. యాదాద్రిలో భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని, కొండపైకి ఆటోల అనుమతి విషయమై చర్చిస్తున్నట్టు చెప్పారు. గృహాలకు ఉచిత విద్యుత్ పథకంపై కేటీఆర్ ఆలోచించి మాట్లాడాలని సూచించారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
22.01.2024

ఘనంగా ముగిసిన అంతర్జాతీయ చెస్ పోటీలు

కరీంనగర్ బ్యూరో జనవరి 21 (జనం సాక్షి) : కరీంనగర్ పట్టణంలో విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ రోడ్ లోని వైశ్య భవన్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న ఫస్ట్ కరీంనగర్ ఆల్ ఇండియా బిలో 1600 చదరంగ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ సప్లై రాష్ట్ర మాజీ చైర్మన్ , మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ , డాక్టర్ ధోని శ్రీనివాస్, ఎండి రేడియాలజిస్ట్ లు హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. రవీందర్ సింగ్ మాట్లాడుతూ... చెస్ ప్రాచీన క్రీడా అని జ్ఞాపకశక్తి పెంపొందిస్తుందని విద్యార్థులు ఈ క్రీడను అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ను నిర్వహించిన విశ్వనాథ్ చెస్ అకాడమీ నిర్వాహకులు అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ టోర్నీ కన్వీనర్ ఎ. రాజేంద్రప్రసాద్ లను అభినందించారు. అనంతరం కన్న కృష్ణ మాట్లాడుతూ... చదరంగం క్రీడ మెదడుకు మేత అని అభివర్ణించారు. ఇలాంటి అంతర్జాతీయ టోర్నమెంట్లకు వైశ్య భవన్ వేదికగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో జరిగే మరిన్ని టోర్నమెంట్లకు మా వంతు పూర్తి సహకారం అందిస్తామని వారు తెలియజేశారు. అనంతరం ప్రముఖ వైద్యులు ఎండి రేడియాలజిస్ట్ ధోని శ్రీనివాస్ మాట్లాడుతూ... టోర్నీ నిర్వాహకులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని టోర్నమెంట్ను నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం పిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోన శ్రీనివాస్ మాట్లాడుతూ... చదరంగా క్రీడ విద్యార్థుల్లో మేదస్సు పెంపొందిస్తుందని పేర్కొన్నారు. టోర్నీ నిర్వాహకులు అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ మాట్లాడుతూ... కరీంనగర్లో చెస్ క్రీడాకారుల అభివృద్ధి కొరకై అవగాహన కొరకై అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్ లను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. క్రీడాకారుల నైపుణ్యం పెంపొందించే దిశగా స్థానిక జ్యోతి నగర్ లో విశ్వనాథ్ చెస్ అకాడమీ ప్రతిరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కరీంనగర్ ప్రాంత చెస్ క్రీడాకారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో భాగంగా సుమారు 12 రాష్ట్రాల నుండి చెస్ క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని సుమారుగా 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఎ. రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. అనంతరం టోర్నమెంట్ చీఫ్ ఇంటర్నేషనల్ ఆర్బిటర్ చంద్రమౌళి మాట్లాడుతూ... టోర్నమెంట్ చాలా ఆసక్తికరంగా జరిగిందని తెలిపారు. చీఫ్ పిడి ఆర్బిటర్లుగా సృజయ్, కుషి వ్యవహరించి విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ సహాయకులుగా కొప్పర్తి శివయ్య, ఎ. కుమార్, శ్రేయ ఎ.రాజేంద్ర జగన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.52 కోట్లు బ్యాంకు సొమ్మును ఆన్‌లైన్‌గేమ్స్‌కు వాడేశాడు

ఢిల్లీలో ఓ బ్యాంకు ఉద్యోగి నిర్వాకం

దిల్లీ(జనంసాక్షి): కస్టమర్లు దాచుకున్న ఫిక్స్‌డ్ డిపాజిట్ సొమ్మును కొల్లగొట్టి, ఆన్‌లైన్ గేమ్స్ కోసం వాడుకున్న మాజీ బ్యాంకు ఉద్యోగి ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. వివరాల్లోకి వెళ్తే.. దిల్లీలోని పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు ఖల్సా కళాశాల బ్రాంచ్‌లో ఉద్యోగిగా పని చేస్తున్న సమయంలో బేదాన్షు శేఖర్ మిశ్రా.. ఖాతాదారులు దాచుకున్న రూ.52 కోట్ల ధనాన్ని గుట్టు చప్పుడుకాకుండా దోచుకున్నాడు. సహోద్యోగుల సిస్టమ్ఐడీ, పాస్‌వర్డ్ సేకరించి అనధికారికంగా ఆ మొత్తాన్ని ఆన్‌లైన్ గేమ్ నిర్వాహకుల ఖాతాలకు బదిలీ చేశారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో నవంబర్ 2022న అతడిని ఉన్నతాధికారులు విధుల నుంచి తొలగించారు. 2021-22 మధ్య కాలంలో ఈ నేరం జరిగినట్లు సీబీఐ దర్యాప్తులో తేలింది. దీనిపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. దర్యాప్తు చేపట్టిన దర్యాప్తు సంస్థ.. ఆయన పేరిట ఉన్న దాదాపు 2.56 కోట్ల విలువైన డిపాజిట్లు, స్థిరాస్తులను అటాచ్ చేసినట్లు తాజాగా వెల్లడించింది. " బేదాన్షు శేఖర్ మిశ్రా.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. అక్రమంగా కస్టమర్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాల్లోని సొమ్మును.. ఇతర అకౌంట్లకు బదిలీ చేశారు. తన బ్యాంకు ఖాతాదారులను మోసం చేయడంతోపాటు సంతకాల ఫోర్జరీకి పాల్పడ్డారు. రూ.52కోట్లకు పైగా ప్రజాధనాన్ని స్వాహా చేశారు." అని ఈడీ పేర్కొంది. ఈ సొమ్ములో కొంత మొత్తాన్ని ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలకు కమిషన్ ప్రాతిపదికన బదిలీ చేసినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ మేరకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నోటీసులు జారీ చేసి.. అతడి ఫిక్స్‌డ్ డిపాజిట్లు, స్థిరాస్తులను అటాచ్ చేసినట్లు వెల్లడించింది.

క్షేత్రస్థాయి అధ్యయనంతోనే సమస్యలకు పరిష్కారం

జనంసాక్షి: రోగం ఏమిటో తెలిస్తే...మందు వేయడం సులభం. అందుకే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మెల్లగా సమస్యలను గుర్తించి.. పరిష్కరించే ప్రయత్నాలను మొదలు పెట్టింది. ధరణిలో భూ సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు వేసింది. ధరణి పోర్టల్‌లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా... ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పేరుతో భూముల రిజిస్ట్రేషన్ల లో జరిగిన అవక తవకలను కూడా ప్రభుత్వం వెలికితీయనుంది. అయితే ఇందులో పట్టా బూములు, అసైన్డ్ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములను కూడా గుర్తించాల్సి ఉంది. అలాగే బక్కరైతుల భూములను బలవంతంగా లక్కొని రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను కూడా కమిటీ గుర్తించాలి. ఇందు కోసం కొత్తగా ఏర్పడ్డ కమిటీ గ్రామాల వారీగా వివరాలు నమోదు చేయాలి. అన్యాయం అయిందన్న వారు దరఖాస్తులు చేసుకునే వెసులబాటు ఉండాలి. ధరణిలో ఎక్కినంత మాత్రాన తమకు ధోకా లేదన్న భావన లేకుండా చేయాలి. ధరణి స్థానంలో భూమాతను తీసుకొస్తామని కూడా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో ముందుగా ధరణిలో సమస్యలను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో పేరుకు పోయన భూ సమస్యలకు కారణమైన పోర్టల్‌లో మార్పులు చేర్పులు చేస్తే తప్ప పరిష్కారం సాధ్యంకాదని, రెవెన్యూ అకారులు కూడా ప్రభుత్వానికి ఇప్పటికే సూచించారు. పోర్టల్‌లో సాంకేతికంగా అనేక సమస్యలు ఉన్నాయని నివేదించారు. దీంతో ధరణి పోర్టల్‌లో సమస్యలను తొలగించి సరికొత్తగా రూపొందించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం ఓ మంచి అడుగుగా భావించాలి. చిత్తశుద్ధితో సమస్యలను అధ్యయనం చేసి పరిషఫ్కరించే దిశగా అడుగులు వేయాలి. క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించాలి. ఈ దిశగా ఐదుగురు సభ్యుల కమిటీ పనిచేయగలగాలి. సమాచారం తెప్పించు కుంటే.. అధ్యయనం చేయడం సులువు కాగలదు. కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం... తెలంగాణ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది కనుక సమగ్ర అధ్యయనంతో ముందుకు సాగాలి. ధరణిపై వేసిన కమిటీలో కన్వీనం తోపాటు నలుగురు సభ్యులను నియమించింది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్... నవీన్ మిత్తల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రైతుల సమస్యలపై పట్టున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌గా పని చేసిన రేమండ్ పీటర్‌ను ఈ కమిటీలో సభ్యులుగా స్థానం కల్పించింది.

మూసీ రివర్ ఫ్రంట్ నిర్మాణానికి కసరత్తు

అత్యుత్తమమైన బెంచ్‌మార్క్ నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. 'చారిత్రాత్మక నగరాలన్నీ నీటి వనరుల చుట్టే అభివృద్ధి చెందాయి. నదులు, సరస్సులు వాటికి సహజత్వాన్ని తెచ్చి పెట్టాయి. మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్ సిటీ ప్రపంచంలోనే అద్భుతమైన నగరంగా మారుతుంది?' అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మూసీ రివర్ ప్రాజెక్టుకు అపురూపమైన డిజైన్లు, నమూనాలు రూపొందిం చాలని కోరారు. ఇతర సిటీలు, రాష్ట్రాలతో తాము పోటీ పడటం లేదని, ప్రపంచంలోనే అత్యుత్తమ మైన బెంచ్‌మార్క్ నెల కొల్పేందుకు ప్రయత్నిస్త న్నామని అన్నారు. దుబాయ్ లో ఆదివారం వర్కింగ్ డే. ముఖ్యమంత్రి నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అర్ధరాత్రి వరకు ఈ సంప్రదింపులు కొనసాగించనుంది. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు సీఎం హైదరాబాద్ కు చేరుకుంటారు. సీఎంతో పాటు సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ వి.శేషాద్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్ మెంట్ అథారిటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, సీఎం స్పెషల్ సెక్రెటరీ బి.అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్, మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ అమ్రాపాలితో పాటు అధికారులు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. కాగా దుబాయ్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధికారుల బృందంతో కలిసి దుబాయ్ వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టును సందర్శించారు. ఆదివారం మధ్యాహ్నం ఆకాశ హర్మ్యం పైకి వెళ్లి ఏరియల్ వ్యూ లా కనిపించే వాటర్ ఫ్రంట్ అందాలను తిలకించారు. చుట్టూ నీళ్లు.. పక్కనే ఆకాశాన్ని అంటుతున్నట్లు కనిపించే అందమైన భవంతులు, నీళ్ల చుట్టూ అందమైన రహదారులతో ఒకదానికొకటి అనుబంధంగా రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు దుబాయ్‌లో పర్యాటకులను అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ ప్రాజెక్టు నిర్వహణ వ్యవహారాలు, దాంతో ముడిపడి ఉన్న సామాజిక ఆర్థిక ప్రభావాలను సీఎం అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత సమయం పట్టింది.. ఎంత ఖర్చయింది..? ఏమేం సవాళ్లు ఎదురయ్యాయి..? నిర్వ హణకు అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు .హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ నిర్మించేందుకు దేశ విదేశాల్లోని వివిధ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రతినిధి బృందం అధ్యయనం చేస్తోంది. అందులో భాగంగానే సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రతినిధి బృందం లండన్‌లో థేమ్స్ రివర్ ఫ్రంట్?ను, దుబాయ్ లో వాటర్ ఫ్రంట్ ను సందర్శించింది.

రష్యా గ్యాస్ ఎగుమతి టెర్మినల్‌లో భారీ పేలుడు

సెయింట్ పీటర్స్‌బర్గ్(జనంసాక్షి): రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరం సమీపంలో భారీ పేలుడు సంభవించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న గ్యాస్ ఎగుమతి టెర్మినల్‌లో ఈ ఘటన చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆస్తి, ప్రాణ నష్టంపై ఇప్పటి వరకు స్పష్టమైన సమాచారం లేదు. ఘటనాస్థలికి సమీపంలోనే విదేశాలకు చెందిన మూడు భారీ ట్యాంకర్లు ఉన్నట్లు స్థానిక మీడియా తెలిపింది. అయితే, వాటికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని పేర్కొంది. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పేలుడు జరిగిన సమయంలో కొన్ని డ్రోన్‌లు ఆ ప్రాంతంలో సంచరించినట్లు స్థానిక మీడియా మేర్కొంది. ఉక్రెయిన్, రష్యా మధ్య ఇటీవల డ్రోన్ దాడులు ఎక్కువవుతున్న తరుణంలో ఈ ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. రష్యా ఆక్రమిత ఉక్రెయిన్‌లోని డొనెట్స్క్‌లో ఆదివారం ఉదయం జరిగిన క్షిపణి దాడిలో 13 మంది మృతి

చెందిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ సైన్యమే ఈ దాడికి పాల్పడినట్లు రష్యా ఆరోపిస్తోంది. అక్కడికి కొన్ని గంటల వ్యవధిలోనే ఈ పేలుడు సంభవించడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో సెయింట్ పీటర్స్‌బర్గ్ గవర్నర్ అలెగ్జాండర్ డ్రోడ్జెన్‌కో హై అలర్ట్ ప్రకటించారు. ప్రత్యేక భద్రతా బలగాలను ఆ ప్రాంతంలో మోహరించారు. అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఆయన వెల్లడించారు.

రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ ప్రాంతంపై క్షిపణి దాడి .. 13మంది మృతి

కీవ్(జనంసాక్షి): రష్యా ఆక్రమిత ఉక్రెయిన్‌లో క్షిపణి దాడి స్థానికంగా కలకలం రేపింది. ఆదివారం ఉదయం డొనెట్స్క్‌లోని టెక్స్టిల్నిక్ మార్కెట్‌పై జరిగిన క్షిపణి దాడిలో కనీసం 13 మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో మరో 10మందికి గాయాలు కాగా.. వీరిని ఆస్పత్రికి తరలించినట్లు ఆ ప్రాంతంలోని రష్యా అధికారి ఒకరు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఉక్రెయిన్ సైన్యమే ఈ దాడికి పాల్పడినట్లు సదరు అధికారి చెప్పారు. అయితే, ఈ ఘటనపై ఇప్పటివరకు కీవ్ స్పందించలేదు.

తాటాకు చప్పుళ్లకు భయపడం

చెల్లించి చదువుకున్నా.. ఉపాధి దొరకడంలేదని ఆరోపించారు. ఈ దుస్థితికి ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం హిమంత బిశ్వశర్మలే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది పొడువునా ఎంతగానో శ్రమించి రైతులు సాగుచేసిన పంటలకు గిట్టుబాటుధర రావడంలేదన్నారు. అస్సాం ప్రభుత్వం ప్రజల్ని భయపెడుతూ.. వారి గళాన్ని అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నా తమ యాత్రకు భారీగా మద్దతు లభిస్తోందన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తాం

కరెంట్ బిల్లులు చెల్లించవద్దనడం పద్ధతేనా? అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఒకట్రెండు స్థానాలు మాత్రమే వస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో స్నేహధర్మం పాటించి తాము కోరిన ఐదు నియోజకవర్గాల్లో ఒక సీటు ఇవ్వాలని కోరారు.

ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం

అలైన్‌మెంట్ మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, దీనిపై వారం తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆర్ ఆర్ఆర్ తెలంగాణకు మణిహారమని పేర్కొన్నారు

జేఈఈ మెయిన్ పేపర్ 2 అడ్మిట్ కార్డులు విడుదల

హైదరాబాద్(జనంసాక్షి): జేఈఈ మెయిన్ సెషన్ -1 పరీక్షలకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే అడ్వాన్స్ సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను విడుదల చేసిన అధికారులు.. తాజాగా పేపర్-2 పరీక్షకు అడ్మిట్ కార్డుల్ని విడుదల చేశారు. బీఆర్క్, బీ ప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ అడ్మిట్ కార్డుల్ని ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ఎంటర్ చేసి సబ్‌మిట్ చేయడం ద్వారా అడ్మిట్‌కార్డుల్ని పొందొచ్చు. పేపర్ -1కు సంబంధించిన అడ్మిట్ కార్డులు ఇంకా విడుదల కావాల్సి ఉంది. దేశవ్యాప్తంగా జనవరి 24, 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 తేదీల్లో జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. గతేడాది కన్నా ఈసారి రికార్డు స్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. దేశంలో దాదాపు 12.30లక్షల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 2.5లక్షల మందికి పైగా ఉన్నారు. దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు జేఈఈ మెయిన్ ర్యాంకులనే ప్రామాణికంగా తీసుకుంటారు

కేస్లాపూర్‌లో సందడే సందడి

నాగోబా జాతరకు సర్వం సిద్ధం

ఆదిలాబాద్,జనవరి19(జనంసాక్షి): నాగోబా జాతర ప్రాంతంలో సందడి నెలకొంది. అధికారులు, ప్రజాప్రతినిధుల రాకపోకలు, పనులతో ఇక్కడంతా పండగ వాతావరణం నెలకొంది. కేస్లాపూర్‌లో ఈ నెల మెస్రం వంశీయులు నిర్వహించే మహాపూజలతో ప్రారంభం అయ్యాయి. నాగోబా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు హాజరవుతున్నారు. ప్రధానంగా గోండులు అత్యంత పవిత్రంగా భవించే జాతర కావడంతో ప్రభుత్వం అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తోంది. నాగోబా దర్శనం కోసం వచ్చే ప్రముఖులకు భక్తుల నుంచి ఇబ్బందులు ఎదురు కాకుండా చూస్తున్నారు. గిరిజనుల సంప్రదాయ సంస్కృతికి సంబంధించిన ఆటలపోటీల నిర్వహణపై శ్రద్ధ తీసుకున్నారు. నాగోబా ఆలయంతోపాటు అవసరం ఉన్న చోట్లల్లో ప్రత్యేక బ్యారికేడ్లను ఏర్పాటు చేసి సమస్యలు లేకుండా అధికారులు అప్రమత్తం అయ్యారు. ముఖ్యంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతొ జాతర సందడిగా మారింది. ఆదివాసీ గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపైనా ఉందని స్థానిక నేతలు అన్నారు. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. నాగోబా జాతర ఉత్సవాలు నిర్వహణతోపాటు చేపట్టే అభివృద్ధికి నిధులు మంజురు చేసిందన్నారు. సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు తెలిసేలా పండుగలను జరుపుకో వాలన్నారు. మెస్రం వంశీయులు నిర్వహించే ప్రత్యేక పూజలతోపాటు వారి సంప్రదాయాలు చాలా బాగున్నాయన్నారు. ఆదివాసీ గిరిజనులు తమ సంస్కృతిని ఇలాగే ముందుకు తీసుకుపోవాలన్నారు. నాగోబా జాతరలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

కార్యకర్తలు కష్టబడితే భారాసకు పూర్వవైభవం

అతి తక్కువ ఓట్లతో కోల్పోయామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ అన్నారు. కార్యకర్తలు కష్టపడి పని చేస్తే మల్కాజ్‌గిరిలో ఈ సారి విజయం మనదేనన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లులు జనవరి నుంచి కట్టొద్దని రేవంత్, గత నవంబర్ నుంచే కట్టొద్దని కోమటి రెడ్డి వెంకట రెడ్డి పిలుపునిచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. వారి మాటలనే నేను గుర్తు చేశానన్నారు. నేను బిల్లులు కట్టొద్దంటే భట్టి నాది విధ్వంసకర మనస్తత్వం అని అంటున్నారని.. నిజాలు మాట్లాడితే విధ్వంసకర మనస్తత్వమా? అంటూ ప్రశ్నించారు. సోనియా గాంధీనే బిల్లులు కడుతుందని కాంగ్రెస్ వాల్లే చెప్పారని.. కరెంటు బిల్లులు సోనియాకే పంపుదామని పిలుపు నిచ్చారు. సోనియాకు ప్రజలు బిల్లులు పంపేలా బీఆం ఎస్ ఎమ్మెల్యేలు నేతలు ప్రజలను సమాయాత్తం చేయాల న్నారు. తప్పించుకునే కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని.. మనం ఇప్పటి నుంచే ఒత్తిడి చేయాలన్నారు. నిరుద్యోగ

భృతిపై భట్టి ఇప్పటికే అసెంబ్లీ సాక్షిగా మాట తప్పారని కేటీఆర్ విమర్శించారు. నిరుద్యోగ భృతి పై కాంగ్రెస్ తప్పించుకున్నట్టే పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదాపై మాట మార్చిందన్నారు. కాంగ్రెస్ హామీల నుంచి తప్పించుకుంటున్న తీరును ప్రజాకోర్టులోనే సాధికారికంగా ఎండగట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు సమాచార హక్కు చట్టాన్ని కూడా కార్యకర్తలు సమర్థంగా వాడుకోవాలన్నారు. మనం పాలన మీదే దృష్టి పెట్టి యూట్యూబ్ ఛానెల్స్‌లో వచ్చిన అడ్డగోలు దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టలేకపోయామన్నారు. ప్రగతి భవన్‌లో విలాస వంతమైన సౌకర్యాలూ అంటూ దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు భట్టి అందులోనే ఉంటున్నారని.. విలాసాలే అందులో ఉంటే భట్టి ఈ పాటికే టాంటాం చేయక పోయేవారా ? అంటూ ప్రశ్నించారు. ఆన్‌లైన్‌లో రేషన్‌కార్డులు ఇచ్చాం.. ఆ విషయం కార్యకర్తలకు కూడా తెలియలేదన్నారు. పార్టీ కమిటీలు కూడా పూర్తిగా వేయకపోవడంతో నష్టం జరిగిందని.. ఇక ముందు ఆలా జరుగదన్నారు. మూడు నెలలకోసారి అన్ని కమిటీల సమావేశం నిర్వహించుకుందామన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు ఇక ముందు జరుగవన్నారు.

ఓటమిపై కుంగిపోవద్దు

బీఆర్ఎస్ కార్యకర్తలకు హరీశ్‌రావు భరోసా

హైదరాబాద్(జనంసాక్షి): బీఆర్ఎస్‌కు విజయాలతో పాటు అపజయాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. గత అపజయాలకు కేసీఆర్ కుంగిపోతే తెలంగాణ వచ్చేదా అని వ్యాఖ్యానించారు. 2009 లో మనకు పది సీట్లే వచ్చాయని.. ఇక పని అయిపోయిందని కేసీఆర్ ఊరుకుంటే తెలంగాణ వచ్చేదా? అని ప్రశ్నించారు. ఈ ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశాల్లో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ లేదని కార్యకర్తలు కుంగిపోవద్దని కార్యకర్తల్లో ధైర్యం నింపారు. భవిష్యత్ లో వచ్చేది మళ్ళీ మనమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ 420 హామీల్లో వాళ్ళు పావలా వంతుకు మించి అమలు చేయలేరని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మల్కాజ్‌గిరిలో పోయిన సారి రేవంత్ తక్కువ ఓట్లతో గెలిచాడని గుర్తు చేశారు. గెలిచిన తర్వాత మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని రేవంత్ రెడ్డి ఎప్పుడూ పట్టించుకున్న పాపాన పోలేదని.. ఒక్క పైసా నిధులు తీసుకురాలేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో ఈ సారి మనం గెలిచి సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సీట్లను గెలిచామని.. ఇప్పుడు ఎంపీ సీటు కూడా గెలవాలని అన్నారు. ఇది పరీక్షా సమయమని.. మనం పార్లమెంటు ఎన్నికల్లో కచ్చితంగా గెలవాలని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీల హామీ ఇచ్చి కాంగ్రెస్ అభాసు పాలైందని హరీశ్‌రావు అన్నారు. అక్కడ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పరిస్థితి ఘోరంగా ఉండబోతోందని సర్వేలు చెబుతున్నాయన్నారు. ఇక్కడ కూడా కాంగ్రెస్‌కు కర్ణాటక లాంటి పరిస్థితే ఉంటుందని జోస్యం చెప్పారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ వచ్చే లోపే కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలి.. కానీ కోడ్ బూచీ చూపి హామీల అమలును కాంగ్రెస్ వాయిదా చేయాలని చూస్తోందని విమర్శించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అబద్దాలు ప్రచారం చేసి గతంలో కన్నా ఎక్కువ సీట్లు గెలిచిందని ఆరోపించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు పాలపొంగు లాంటిదేనని అసెంబ్లీ ఎన్నికల్లో నగర ఓటర్లు నిరూపించారని స్పష్టం చేశారు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల ఫలితాలు కూడా అసెంబ్లీ ఎన్నికల కన్నా భిన్నంగా ఉంటాయన్నారు. కీలకమైన పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లు అధికారంలో కొనసాగి మళ్లీ అధికారంలోకి రావడం అరుదు అని అన్నారు. రాజస్థాన్‌లో, ఛత్తీస్‌గఢ్‌లో ఐదేళ్లకే కాంగ్రెస్ అధికారం కోల్పోయిందని గుర్తు చేశారు. కొన్ని చిన్న చిన్న కారణాలతోనే బీఆర్ఎస్ ఓడిపోయిందని హరీశ్‌రావు అన్నారు. కార్యకర్తల సూచనలు పరిగణనలోకి తీసుకుని పార్టీని బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని అన్నారు. ఆ రెండు పార్టీల డ్రామాలు ఎండగట్టి పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కార్యకర్తలు ఇప్పట్నుంచే నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ముందుకు..

- భౌతిక వాదాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విప్లవకారులదే..
- దేశంలో హిందూత్వ భావాలు పెరుగుతున్నాయి
- లెనిన్ రచనల్లో వీటికి సమాధానాలున్నాయి..
- లెనిన్ శత వర్ధంతి సభలో బీవీ రాఘవులు

హైదరాబాద్, జనవరి 21 (జనంసాక్షి) : దోపిడీ, అసమానతలు, ఆర్థిక సంక్షోభం లేని కష్టజీవుల రాజ్యం రావాలనీ, ఆ దిశగా సోవియట్ రష్యా అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఐ(ఎం) పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి'సభను పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ నాటి పరిస్థితుల్లో లెనిన్ చెప్పిన విషయాలు, సమాజాన్ని ప్రపంచదేశాల్లో నడిపించాలనే ప్రజాఉద్యమాలకు, విప్లవోద్యమాలకు మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు. సమాజాన్ని పురోగమనంవైపుకు నడిపించాలనే వారికి ఇప్పటికీ మార్గదర్శకంగా ఉన్నాయని చెప్పారు. లెనిన్ సమాజాన్ని అనేక విషయాలను అనేక విధాలుగా అధ్యయనం చేశారన్నారు. సైద్ధాంతికంగా మార్క్సు, ఎంగెల్స్ సిద్ధాంతాలను మరింత అభివృద్ధి చేశారని తెలిపారు. సమాజాన్ని మార్చటానికి అనువుగా ఆ సిద్ధాంతాలను అన్వయించటమే కాకుండా.. వాటిని వినియోగించి సమాజాన్ని ముందుకు నడిపడానికి వినియోగించారని గుర్తు చేశారు. నాటి పాలక వర్గాలు కష్టజీవులను గందరగోళపర్చటానికి, వారి ప్రయోజనాన్ని నెరవేర్చేందుకు ఉపయోగపడే వాదనలపై విశ్లేషణాత్మకమైన రచనలు చేశారని గుర్తు చేశారు. అప్పటికే సమాజంలో వ్యాపించి ఉన్న సైద్ధాంతిక ప్రచారాలను పరిశీలించి వాటిని విమర్శణాత్మకంగా బట్టబయలు చేశారని వివరించారు. భౌతిక వాదం, ఆచరణవాదం విమర్శ ఆయన ముఖ్యమైన రచనగా చెప్పొచ్చన్నారు. భౌతిక వాదాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విప్లవ కారులపైనే ఉందన్నారు. ఆ వాదాన్ని రక్షించుకోకపోతే..భావవాదం విస్తారంగా ప్రజల్లో వ్యాపిస్తుందనీ, అది విప్లవానికి ఆటంకంగా తయారవుతుందనీ, పాలక వర్గాలకు తోడ్పడుతుందనీ, వారి దోపిడీని రక్షించటమే బావవాదం లక్షణం అని విశదీకరించారని తెలిపారు. రాజకీయ, సామాజిక, విద్యా తదితర అన్ని వ్యవస్థల్లో భావవాదం ఇమిడి ఉంటుందనీ,అ ందుకే దాన్ని నిలవరించే విప్లవకారులుండాలన్నారు. అందుకు తగిన ప్రచారం నిర్వహించాలని చెప్పారు. కాలం మారుతున్నా కొద్ది కొత్తకొత్త సవాళ్లు ముందుకు వస్తుంటాయనీ, వాటికనుగుణంగా మన ఆలోచనలు కూడా మారాలన్నారు. 1906లో విప్లవం ఓడిపోయిన తర్వాత అంతా నిరాశ..నిస్పృహలు ఏర్పడ్డప్పుడు లెనిన్ నిబ్బరంగా ఉన్నారన్నారు. ఎన్నో సవాళ్లను తిప్పికొట్టారని వివరించారు. 1917లో విప్లవాన్ని సాధించారని తెలిపారు. భారత దేశంలో హిందూత్వ భావాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భావవాదాన్ని రోజువారీ యుద్ధంలో ఎలా ఎదుర్కొవాలో లెనిన్ రచనలు ఉపయోగపడతాయన్నారు. అదే విధంగా ఆర్థిక శాస్త్రంలో కృషి ఎంతో చేశారన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పులు అర్థం చేసుకునేందుకు ప్రత్యేక రచనలు చేశారన్నారు. 1991లో పరిస్థితి మారిందన్నారు. భావజాల రంగాన్నంతా పెట్టుబడి తనగుప్పెట్లో పెట్టుకుందన్నారు. ప్రపంచాన్నంతా ఇప్పటికే గుత్తాపెట్టుబడి దారి వర్గం కంట్రోల్ చేస్తుందన్నారు. రండో ప్రపంచ యుద్ధంలో చనిపోయిన వారికంటే..ప్రాంతీయ యుద్ధాల్లో చనిపోయిన వారు 20 రెట్లు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. ఇంధన వనరులపైన ఆధిపత్యం కోసం తెగల మధ్య ఘర్షణలను సృష్టింటమే సామ్రాజ్య వాద లక్షణమని వివరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

బొడిగె గాలన్న మృతి తీరని లోటు

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సైదాపూర్, జనవరి 21 (జనంసాక్షి) : చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ భర్త మాజీ పీపుల్స్ వార్ నేత, తెలంగాణ ఉద్యమకారులు గాలన్న మృతి తీరని లోటని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం సైదాపూర్ మండలం వెంకటేశ్వర్లపల్లిలో బొడిగె శోభ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ గాలన్న చిన్నతనం నుంచే పేద ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ, వామపక్ష ఉద్యమాలలో పనిచేశారని గుర్తుచేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గాలన్న తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. పరామర్శించిన వారిలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, మహిళా కన్వీనర్ అక్కునపల్లి శిరీష,నార్త్ జోన్ రాష్ట్ర కన్వీనర్ జన్ను స్వరూప జిల్లా అధ్యక్షులు మేకల రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి తదితరులు ఉన్నారు.

కిడ్నీ క్యాన్సర్ గడ్డలను తొలగించిన సంజీవని వైద్య బృందం

దేవరకొండ, జనవరి 21 (జనం సాక్షి) : డిండి మండలం కొట్టతండాకు చెందిన మంగ్లీ కొద్ది రోజులుగా దగ్గు, కడుపునొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు దేవరకొండలో సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డాక్టర్ కృష్ణను సంప్రదించగా మంగ్లీకి సంబంధిత పరీక్షలు నిర్వహించి కిడ్నీ క్యాన్సర్‌గా గుర్తించారు. అనంతరం అనుభవగ్నులైన డాక్టర్ల పర్యవేక్షణలో లాప్రోస్కోపి నిర్వహించి కిడ్నీ నుండి క్యాన్సర్ గడ్డలను తొలగించారు. ఎలాంటి ఇబ్బందులూ లేకుండా క్షేమంగా మంగ్లీ బయటపడినందుకు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతమైన దేవరకొండ పట్టణంలోనూ పెద్దపెద్ద నగరాలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యంత ఆధునిక వైద్య విధానాలను అనుసరిస్తూ అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తూ పేదప్రజల పాలిట 'సంజీవని'లా మన్ననలు పొందుతున్నందుకు ఈ సందర్భంగా డా.కృష్ణను అభినందించారు. ఈ ఆపరేషన్‌లో డాక్టర్ వినయ్, డాక్టర్ యుగంధర్ రెడ్డి, డాక్టర్ జవహర్, వైద్య సిబ్బంది నాగ, నందు, శాంతి, శివ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, జనవరి 21 (జనంసాక్షి) : అయోధ్యలో నేడు బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా జైపూరి కాలనీ హనుమాన్ వ్యాయామ శాల ఆధ్వర్యంలో జైపూర్ కాలనీ సాయిబాబా టెంపుల్ నుండి కర్మన్‌ఘాట్ హనుమాన్ గుడి వరకు పాదయాత్రకు ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ సీతారాముల చిత్ర పటానికి పూల మాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ జి లక్ష్మణ్ గౌడ్, గిరి యాదవ్, గోపి, మాధవశర్మ, భాను తదితరులు ఉన్నారు.

భైంసా అల్పోర్స్‌లో శ్రీరాం ఆకృతిలో విద్యార్థుల విన్యాసం

భైంసా జనవరి 21 (జనం సాక్షి) : నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని శ్రీ రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులు శ్రీరామ్ ఆకృతిలో కూర్చున్నారు. ఈ విన్యాసం పలువురిని ఆకట్టుకుంది. విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం హిందువుల చిరకాల స్వప్నమని ధర్మ రక్షణకు ఒక గొప్ప వేదిక అని అన్నారు.

బాధ్యతా రాహిత్యంగా కేటీఆర్, హరీష్‌రావు వ్యాఖ్యలు

- కరెంట్ బిల్లులు సోనియాకు పంపాలనడం సరికాదు
- పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ ఒకటి, రెండు స్థానాలకే పరిమితం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

వరంగల్ బ్యూరో, జనవరి 21 (జనం సాక్షి) : బీఆర్ఎస్ నాయకులు ఎన్నికలలో ఓడిన నాలుగైదు రోజుల నుండే మతిభ్రమించి శాపనార్థాలు పెడుతూ ప్రజా తీర్పుకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం హనుమకొండలోని హరిత హోటల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక వైపు రాష్ట్రంలో రోజుకో శాఖ నుండి శ్వేత పత్రం బయటికి వస్తుంటే అబద్దాలు, వంచనతో ప్రజాస్వామ్య బద్దంగా గెలిచిన ప్రభుత్వాన్ని ఎలా దించేయాలా అని చూస్తున్నారని విమర్శించారు. కరెంట్ బిల్లులు కట్ట వద్దని, సోనియాకు పంపాలని మాజీమంత్రి కేటీఆర్ చెప్పడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 46 రోజులే కావస్తున్నదని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు వంద రోజుల వరకు వేచి చూడలేరా అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ఇచ్చిన దళితునికే ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, కేజీ టూ పీజీ విద్య, డబుల్ బెడ్రూం, దళిత బందు, నిరుద్యోగ బృతి లాంటి హామీలను నెర వేర్చారా అని ప్రశ్నించారు. కాళేశ్వరం,సీతారామ ప్రాజెక్టులలో భారీ అవినీతి చోటు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. ఎన్నికలలో ఓడినా బీఆర్ఎస్ నాయకుల అహంభావం, నియంతృత్వ పోకడలు తగ్గ లేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నుండి కొందరినీ లాక్కుని ప్రజా తీర్పు ను అగౌరవ పరచాలని చూస్తున్నదని, అది ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగించడమే నని అన్నారు. ఇటీవల జరిగిన సింగరేణి ఎన్నికలలోనూ కార్మికులు ఓట్లను గంపగుత్తగా ఏఐటీయూసికే వేశారని, రానున్న పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ కు రాష్ట్రంలో ఒకటి, రెండు స్థానాల కంటే ఎక్కువ సీట్లు రావని అన్నారు. సింగరేణితో పాటు ఆర్టీసీ, బ్యాంకులు, అంగనవాడీ, మెడికల్ తదితర అన్ని రంగాలలో ఎర్రజెండా అభిమానులే ఉన్నారని, ప్రజల తరుపున ప్రశ్నించాలంటే చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

ఒక పార్లమెంటు స్థానాన్ని కోరుతున్నాం

పార్లమెంటు ఎన్నికలలోనూ కాంగ్రెస్ స్నేహ ధర్మాన్ని పాటిస్తుందని భావిస్తున్నామని, రాష్ట్రంలోని ఒక పార్లమెంటు స్థానాన్ని కోరుతున్నామని కూనంనేని సాంబశివరావు తెలిపారు. తాము కోరుతున్న ఐదు స్థానాలలో వరంగల్ పార్లమెంటు స్థానం కూడా ఉందని, అందుకే ఇక్కడే తొలి సమావేశాన్ని నిర్వహించి సిపిఐ పార్లమెంటు కమిటీని వేసుకుంటున్నామని తెలిపారు. కమ్యూనిస్టులు కలిస్తేనే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ లది దొంగాట అని, రేపు తెలంగాణలో బీఆర్ఎస్ ఒకటి, రెండు ఎంపీలు గెలిస్తే ఇండియా కూటమికి మద్దతు తెలుపుతారా చెప్పాలని ప్రశ్నించారు.

బీజేపీ ది రామజపం కాదు మోడీ జపం

బీజేపీ ది రామజపం కాదని, మోడీ జపం అని, ప్రజలలో హిందూత్వ సెంటిమెంట్ రెచ్చగొట్టి తిరిగి అధికారంలోకి రావాలని చూస్తున్నారని కూనంనేని సాంబశివరావు తెలిపారు. రాముడు అందిరి దేవుడైనా బీజేపీ రాముని పేరుతో ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా కార్యదర్శులు సి హెచ్ రాజారెడ్డి, బి. విజయ సారథి, కర్రె బిక్షపతి, మేకల రవి, కె. రాజ్ కుమార్, రాష్ట్ర, జిల్లా నాయకులు పంజాల రమేష్, మండ సదాలక్ష్మి, మారుపాక అనిల్, ఆదరి శ్రీనివాస్ వలీ ఉల్లాఖాద్రి, షేక్ బాష్ మియా, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ
- తెలంగాణ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్, జనవరి 21 (జనంసాక్షి) : తెలంగాణ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉద్యోగుల సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం 2024 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 317 జీవో ద్వారా ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగులకు న్యాయం చేస్తామన్నారు. భార్యాభర్తల కేటగిరి ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా ముఖ్య సమన్వయకర్త మహమ్మద్ ఫయాజ్ అలీ కోఆర్డినేటర్ నాగేందర్ సింగ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు విజయభాస్కర్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్ కార్యదర్శులు కర్నే రవీందర్, రఫే, తిరుపతి చారి, బి.కనకయ్య, పి.సత్యనారాయణ, సంపత్ రెడ్డి, కిరణ్, జి.కనకయ్య పాల్గొన్నారు.

బంగారు మైసమ్మకు నారదాసు వసంతరావు బోనం

హాజరైన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

కరీంనగర్, జనవరి 21 (జనంసాక్షి): హౌజింగ్ బోర్డు కాలనీలోని నారాదాసు వసంత్ రావు, స్రవంతమ్మ ఇంటి ఆవరణలో ప్రతిష్టించబడిన బంగారు మైసమ్మ అమ్మవారికి ఆదివారం అభిషేకం నిర్వహించారు. ఒడిబోయ్యంతో పాటు బోనం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్ టీఆర్ఎస్ యువజన నాయకులు వసంతరావు కుటుంబ సభ్యులు యాటపిల్లలతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ తదితరులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎ బలగం బ్రదర్స్, పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజు, జక్కుల నాగరాజు, దూలం సంపత్, పెరుమండ్ల అభిషేక్, అనిల్ ముదిరాజ్, మదు పటేల్, హరీష్ యాదవ్‌లతో పాటు అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆపన్న హస్తాల కోసం ఎదురుచూపు

- నిరుపేద వలస కుటుంబం ఆర్తనాధాలు
- ఒళ్లు కాలిన కుమారుని చికిత్స కోసం ఆర్థికసాయం కోసం వేడుకోలు

అచ్చంపేట, జనవరి 24 (జనంసాక్షి) : వారిది వలసొచ్చిన కుటుంబం. హైదరాబాద్‌కు వెళ్లి కాయకష్టం చేసుకుని జీవిస్తున్నారు. కలిగిన కాడికి జీవిస్తున్నారు. అట్లాంటి వారి జీవితంలో ఒక్కసారిగా ఉలికిపాటు. కుమారుని ఒంటిపై వేడివేడి టీ పడి చర్మం కాలిపోయింది. ఆస్పత్రిలో చికిత్స కోసం మూడు లక్షలు అవసరం పడ్డాయి. దీంతో వారి ధీనావస్థను 'జనంసాక్షి'తో పంచుకున్నారు.

అచ్చంపేటనియోజకవర్గ పరిధిలోని పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన పెరుముల అనిల్ బతుకుతెరువు కొరకు పొట్ట చేత పట్టుకొని భార్యా పిల్లలతో హైదరాబాదు వెళ్లి, కాయ కష్టం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల తన ఇంట్లో వేడివేడి చాయి ఉన్న పాత్ర అతని ఐదేళ్ల కుమారుడిపై ఒలికి చర్మం కాలిపోయింది. హుటాహుటిన బాలుని హైదరాబాదు బిఎన్‌రెడ్డినగర్‌లోని సంరక్ష ఆస్పత్రికి తరలించారు. బాలునికి చికిత్స చేసిన వైద్యులు ప్లాస్టిక్ సర్జరీకి మూడు లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారని ఆవేదన చెందారు. ఇప్పటికే వైద్యానికి లక్ష రూపాయలు ఖర్చవగా ప్లాస్టిక్ సర్జరీకి అవసరమయ్యే మూడు లక్షల రూపాయల కొరకు ఎదురు చూస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, దాతలు కనికరించి ఆపన్న హస్తాలతో గూగుల్ పే ఫోన్ పే 9515279648, 9550443952 నంబర్ల ద్వారా ఆర్థిక సహాయం చేసి తన కొడుకును ఆదుకోవాలని సామాజిక మాధ్యమాల ద్వారా వేడుకున్నారు.

మల్టీఫుల్ స్క్లీరోసిస్‌కు నిమ్స్‌లో ప్రత్యేక వైద్యం

నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ నగరి బీరప్ప

ఖైరతాబాద్, జనవరి 21 (జనం సాక్షి) : మల్టీఫుల్ స్క్లీరోసిస్ జబ్బుతో బాధపడే రోగులకు పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ నగరి బీరప్ప చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఆస్పత్రి ఆడిటోరియంలో న్యూరాలజీ విభాగం ఆధ్వర్యంలో మల్టీఫుల్ స్క్లీరోసిస్ అప్‌డేట్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అప్పుడప్పుడు కాళ్లు, చేతులు తిమ్మిర్లు రావడం మధుమేహులకు చిరపరిచితమే కానీ మధుమేహం లేకపోయినా తిమ్మిర్లు, మంటలు, నీరసం, నిస్సత్తువ ఉంటే మాత్రం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి లక్షణాలుంటే మల్టీఫుల్ స్క్లీరోసిస్‌కు సంకేతమన్నారు. నరాలపై మైలిన్ పొర దెబ్బతినడంతో ఈ సమస్య వస్తుందని ఉత్పన్నం అవుతుందని వివరించారు. మన శరీరంలోని నాడీ వ్యవస్థలో అద్భుతమైన సమాచార వ్యవస్థ ఉంటుందన్నారు. రక్తప్రసరణ వ్యవస్థ శరీరమంతటికి ఆక్సిజన్, పోషకాలను అందిస్తుందని, శరీరంలోని వ్యర్థాలు, మలినాలు, కార్బన్ డై ఆక్సైడ్‌ను బయటకు పంపిస్తుందని నాడీ వ్యవస్థ కండరాలు, అవయవాల నుంచి నాడుల ద్వారా సమాచారాన్ని సేకరిస్తూ మెదడుతో ఆజ్ఞలను పంపుతుందని, నరాలతో మెదడుకు నిత్యం సమాచారం వెళ్తుంటుందని, ఈ నరాల చుట్టూ మైలిన్ పొర కప్పి ఉంటుందని వివరించారు. ఈ పొర దెబ్బ తినడంతోనే మల్టీఫుల్ స్క్లీరోసిస్ అంటారని తెలిపారు. ఇలాంటి సమస్యలతో బాధపడే రోగులకు ఆస్పత్రిలో ఉన్న ఆధునిక యంత్రాల సాయంతో న్యూరాలజీ విభాగం వైద్యులు రోగులకు వ్యాధిని నయం చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యూరాలజీ విభాగాధిపతి అప్సన్ జబీన్, ప్రొఫెసర్ సూర్యప్రభ, అసోసియేట్ ప్రొఫెసర్ శిరీష, వైద్యులు సుల్తానా షేక్, మహేష్ కిమ్స్ ఆస్పత్రి వైద్యులు మోహన్, సీతాలక్ష్మీ ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వివాదం.. ఆత్మరక్షణలో బిఆర్ఎస్!!

మరోసారి కృష్ణా జలాల పంపిణీ వివాదం తెరపైకి వచ్చింది.నాగార్జునసాగర్,శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణను కేఆర్ ఎంబికి అప్పగిస్తూ కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం తెలిపింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వాకం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నవి.2016లో కేంద్ర జలవనరుల మంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో తెలంగాణకు 299 టీఎంసీల నీరు సరిపోతుందని అప్పటి సీఎం కేసీఆర్ సంతకం చేయడాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి ఇవ్వడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న విమర్శలు అర్థ రహితమని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు.మొన్నటి వరకు అధికారంలో ఉండి ఎందుకు మాట్లాడలేదని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కొనసాగుతున్న నీటి వివాదానికి కేసీఆర్ కారణమని రెండేళ్ల కిందటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీల వినియోగానికి సీఎం కేసీఆర్,అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావులు న్యూఢిల్లీలో ఏడాదిపాటు అంగీకారం తెలిపారని రేవంత్ అప్పుడే చెప్పారు.



రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ గురించి ఏపీ అసెంబ్లీలో ప్రకటించిన వెంటనే కేసీఆర్,జగన్మోహన్ రెడ్డిలు ప్రగతి భవన్‌లో ఆ ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన జీ.ఓ. 203కి కేసీఆర్ పూర్తి మద్దతు తెలియజేశారన్న విమర్శలున్నవి. కృష్ణా పరీవాహక ప్రాంతం నుంచి ఈ ప్రాజెక్టుకు ప్రతిరోజూ మూడు టీఎంసీలు తీసుకోవాలని జీఓ కోరుతోంది. ఏపీ ముఖ్యమంత్రి చేపట్టిన భారీ ప్రణాళికలపై కూడా కేసీఆర్ స్పందించలేదని కొందరు గుర్తు చేస్తున్నారు. అయితే ఏపీ ప్రాజెక్టు పనులు చేపడితే దక్షిణ తెలంగాణ శాశ్వతంగా ఎడారిగా మారుతుందని,తక్షణమే ఆపాలని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు.కానీ కేసీఆర్ మౌనంగానే ఉన్నారు.

తెలంగాణ నీటి వాటాను కాపాడుకోవడంలో విఫలమై, సమస్యను విద్యుత్ ఉత్పత్తికి మళ్లించేందుకు కేసీఆర్ తన ఇష్టానుసారం ప్రయత్నించారు. కేఆర్ఎంబీ పరిధిలో లేని అంశాలను కేసీఆర్ ప్రభుత్వం లేవనెత్తి గందరగోళం సృష్టించినట్టు కథనాలు వస్తున్నవి. కృష్ణా నదీ జలాల విషయంలో కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీ, తెలంగాణల మధ్య వివాదాలు తరచూ వస్తున్నాయి.భారతదేశంలోని పెద్ద నదుల్లో కృష్ణ నాలుగోది.మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రవహిస్తోన్న ఈ నది, పొడవులో గంగ, బ్రహ్మపుత్ర, గోదావరుల తరువాతి స్థానంలో ఉంటుంది.దాదాపు 1300 కిలోమీటర్లు ప్రవహించే ఈ నది,మహారాష్ట్ర నుంచి కర్ణాటక, అక్కడి నుంచి తెలంగాణ, ఆ తరువాత ఆంధ్రాలోకి వస్తుంది. సుమారు 90 కిలోమీటర్ల దూరం తెలంగాణలో ప్రవహించి, ఆ తరువాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల సరిహద్దుగా ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాల వివాదాలు ఉండేవి.ఒకే రాష్ట్రంలో ఉన్నప్పటికీ, తెలంగాణ, ఆంధ్ర మధ్య కూడా కృష్ణా నీటి విషయంలో వివాదం ఉంది.ఏపీలో కూడా రాయలసీమ, కోస్తా ప్రాంతం మధ్య కూడా కృష్ణా నీటి విషయంలో వివాదం ఉంది.కృష్ణానదిపై శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టులు తెలంగాణ, ఆంధ్రాలకు ఉమ్మడిగా ఉన్నాయి.ఈ ప్రాజెక్టులకు కుడివైపున ఏపీ ఉండగా,ఎడమవైపున తెలంగాణ ఉంది.వీటికి ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు తెలంగాణ భూభాగంలో ఉండగా,దిగువన ఉన్న ప్రకాశం బ్యారేజీ ఏపీ భూభాగంలో ఉంది. ఇవి కాక అనేక లిఫ్టు పథకాలు ఉన్నాయి. రెండు రాష్ట్రాల అవసరాలను ఈ ప్రాజెక్టులు తీరుస్తున్నాయి. కాగా విభజన తరువాత బేసిన్ల లెక్కల ప్రకారం చూస్తే తెలంగాణ రాష్ట్రంలో కృష్ణా బేసిన్ 68శాతం ఉండగా,నీటి వాటా 37 శాతం వచ్చింది. ఇక ఆంధ్రలో కృష్ణా బేసిన్ 32శాతం ఉండగా, నీటి వాటా 64 శాతం వచ్చింది.ఉమ్మడి రాష్ట్రానికి ముందు నుంచి ఉన్న 811 టీఎంసీల నీటిని రెండు రాష్ట్రాలు పంచుకున్నాయి. ఏపీకి 512 టీఎంసీలు,తెలంగాణకు 299 టీఎంసీలు అనుకున్నారు.

ఆంధ్రాకు వచ్చిన దాంట్లో తిరిగి కోస్తాకు 367 టీఎంసీలు, సీమకు 145 టీఎంసీలు అనుకున్నారు. ఇది కేవలం ఒప్పందం మాత్రమే. తీర్పు కాదు.

సహజ జల సూత్రాల్లో బేసిన్ నిబంధన ప్రామాణికంగా తీసుకుంటే తెలంగాణ మొదటి వినియోగదారు.విభజన చట్టం కింద కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేశారు.విడిపోయిన తరువాత నీటి పంపకాలు కూడా కొత్తగా చేపట్టాలని తెలంగాణ కోరింది. అంతకుముందు తీర్పుల సమయంలో తెలంగాణ లేదు. తెలంగాణ వాదన వినేలా కొత్త ట్రిబ్యునల్ కావాలని కేసీఆర్ ప్రభుత్వం 2014లో కేంద్రానికి లేఖ రాసింది.కృష్ణాలో అసలు మొత్తం కేటాయింపులు కొత్తగా చేయాలని తెలంగాణ పట్టుపడుతోంది.దీనికి కర్ణాటక, మహారాష్ట్ర ఒప్పుకోలేదు. విడిపోయిన రెండు రాష్ట్రాలూ వాటి మధ్య పంపకాల సంగతి చూసుకోవాలి తప్ప,మొత్తం నది నీళ్లు తిరిగి పంపకాలు చేయడం కుదరదని మహారాష్ట్ర, కర్ణాటక, బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నవి. కృష్ణా నది జలాల వినియోగంపై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం ఇటీవల తీవ్రస్థాయికి చేరుకుంది. ఎన్జీటీ నుంచి సుప్రీంకోర్టు వరకూ రెండు రాష్ట్ర ప్రభుత్వాలూ ఫిర్యాదులు చేసుకున్నాయి.కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయడంతో పాటు ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించింది.

కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ ఈ అంశంపై 2021 జూలై 15 అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.ఇకపై కృష్ణా, గోదావరి నదీ జలాలపై పెత్తనం ఆ రెండు నదుల యాజమాన్య బోర్డులకు దక్కుతుందని తేల్చేసింది. ఇకపై కృష్ణా, గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ బోర్డుల ద్వారా జరుగుతుందని స్పష్టం చేసింది.కృష్ణా బేసిన్‌లోని 36 ప్రాజెక్టులు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పరిధిలోకి, గోదావరి పై నిర్మించిన 71 ప్రాజెక్టులు గోదావరి నదీ యాజమాన్య బోర్డు నియంత్రణలోకి వస్తాయి.జూరాల నుంచి శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజ్ వరకూ కృష్ణా రివర్ మేనేజ్ బోర్డు పర్యవేక్షిస్తుంది. శ్రీశైలం లెఫ్ట్, రైట్ బ్రాంచ్ కెనాల్స్‌తో పాటు హెడ్ వర్క్స్, విద్యుత్ ప్రాజెక్టులు కూడా బోర్డు పరిధిలోకి వెళతాయి.విభజన చట్టం 11వ షెడ్యూల్లో ఉన్న హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు, కల్వకుర్తి, గాలేరు-నగరి, వెలిగొండ, నెట్టెంపాడు, తెలుగుగంగ కూడా బోర్డు పరిధిలోకి చేరుతాయి.రాయలసీమ లిఫ్ట్ స్కీమ్‌తో పాటు డిండి, పాలమూరు-రంగారెడ్డి వంటి అనుమతుల్లేని ప్రాజెక్టులు కూడా బోర్డు పరిధిలోనే ఉంటాయి. కొత్త ప్రాజెక్టులకు ప్రతిపాదనలు, సాంకేతిక అనుమతులు కూడా బోర్డు చేస్తుంది.ప్రాజెక్టుల కోసం కేటాయించిన అన్ని పోస్టులు కూడా బోర్డుల పరిధిలోనే ఉంటాయి.విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, యంత్రాలు, ఇతర సామగ్రి సహా అన్నీ బోర్డుల పరిధిలోకి వస్తాయి. బోర్డు ఆదేశాలకు అనుగుణంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్పత్తి చేసిన విద్యుత్ సరఫరా, పంపిణీని చూస్తాయి. కార్యాలయాలు, నిర్వహణ సామాగ్రి, ఫర్నీచర్, వాహనాలు, ఆయా ప్రాజెక్టుల రికార్డులు, డాక్యుమెంట్లు కూడా బోర్డులకు చెందుతాయి. నిర్వహణ కోసం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల్లో బోర్డుకు చెరి రూ.200 కోట్లు చెల్లించాలి. ఉమ్మడి ప్రాజెక్టులు, కాలువల వద్ద కేంద్ర బలగాలను నియమిస్తారు. వీటి నిర్వహణ బాధ్యతను బోర్డులే చూస్తాయి. విపత్తులు, వరదలు, కరువులు ఏర్పడితే బోర్డు మార్గనిర్దేశం చేస్తుంది.కృష్ణా జలాల ట్రిబ్యునల్ అవార్డ్ సహా ఇతర రాష్ట్రాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను కూడా బోర్డులు చూస్తాయి.కాగా కేంద్రప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ ఏకపక్షంగా ఉందని ఇరిగేషన్ శాఖ రిటైర్డ్ ఇంజినీర్ ఎస్ శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. నోటిఫికేషన్ జారీకి ముందు రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించలేదని ఆయన అన్నారు. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు లేకుండా బోర్డులకు పెత్తనం ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడున్న కేటాయింపు ప్రకారం తెలంగాణ రాష్ట్రం అన్యాయం అవుతుందన్నారు. సుప్రీంకోర్టులో సవాలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి శ్యామ్ ప్రసాద్ రెడ్డి సలహా ఇచ్చారు.ఏపీ విభజన తర్వాత నీటి వనరుల వినియోగం కోసం అపెక్స్ కౌన్సిల్ ను చేశారు.ఈ కౌన్సిల్ కు కేంద్ర జలశక్తి మంత్రిగా చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులు.అపెక్స్ కౌన్సిల్ తీసుకొనే నిర్ణయాలను అమలు చేయడం కోసమే కృష్ణా, గోదావరి నదులకు విడివిడిగా యాజమాన్య బోర్డులు ఏర్పాటు చేశారు. అపెక్స్ కౌన్సిల్, యాజమాన్య బోర్డులకు నదీ జలాలను పంపిణీ చేసే అధికారం లేదు. నదీ జలాల పంపిణీ అంతర్రాష్ట్ర నదీ జలాల వివాద చట్టం-1956 కి అనుగుణంగా కేంద్రం నియమించే ట్రిబ్యునల్స్ ద్వారా జరుగుతాయి.

రెండు రాష్ట్రాలూ ఒక ఒప్పందానికి వచ్చి, పోలవరం ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు ఇవ్వాలని, అప్పుడు కృష్ణా నది నుంచి కృష్ణా డెల్టాకు ఇవ్వాల్సిన నీరు మిగులుతుందని అప్పట్లో కేసీఆర్ అన్నారు. దాన్ని శ్రీశైలం, నాగార్జునసాగర్ ల దగ్గరే నిలిపి అటు దక్షిణ తెలంగాణ,ఇటు రాయలసీమ వాడుకోవచ్చునని ఆయన ప్రతిపాదించారు.ఏపీ ప్రభుత్వం ఈ ప్రతిపాదనను వ్యతిరేకించింది.

ఇక కరెంటు కోసం కట్టిన శ్రీశైలం ప్రాజెక్టును ముందుగా తాగు నీటి కోసం, తరువాత సాగు నీటి కోసం వాడుకోవడం క్రమంగా మొదలైంది. ఆ క్రమంలో చెన్నైకి తాగునీరు ఇచ్చేందుకు తెలుగు గంగ పథకం చేపట్టారు.ఆ తెలుగు గంగ కాలువలోకి నీటిని తీసుకోవడం కోసం కర్నూలు జిల్లాలోని పోతిరెడ్డిపాడు అనే చోట ఒక హెడ్ రెగ్యులేటర్ వ్యవస్థ నిర్మించారు.శ్రీశైలం డ్యామ్ నుంచి నీటిని కాలువల్లోకి ఎత్తిపోసే వ్యవస్థే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్.మొదట్లో దీన్ని 11,500 క్యూసెక్కుల నీటిని కాలువల్లోకి పారించే సామర్థ్యంతో నిర్మించారు. దీని ద్వారా చెన్నైకి తాగునీరే కాకుండా, కృష్ణాలో వరద వచ్చినప్పుడు అదనంగా వచ్చే నీటిని రాయలసీమకు ఇవ్వవచ్చు. పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంపుపై అప్పట్లో పెద్ద వివాదాలు చెలరేగాయి. కృష్ణా నది బేసిన్ పరిధిలోకే వచ్చే మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాలు తీవ్ర కరవుతో ఉన్నప్పుడు, ముందు మహబూబ్‌నగర్ కు ఇవ్వకుండా అసలు కృష్ణా బేసిన్‌లో లేని రాయలసీమకు నీరు ఇవ్వడం సరికాదని తెలంగాణ వాదిస్తోంది.డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2005లో పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాని సామర్థ్యాన్ని 11,500 నుంచి 44 వేల క్యూసెక్కులు పెంచాలనేది ప్రతిపాదన. దీనిని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మొత్తానికి పోతిరెడ్డిపాడు సామర్థ్యం పాత, కొత్త కలిపి 55 వేల క్యూసెక్కులు దాటింది.ఎన్నో సందర్భాల్లో నీటి అవసరాల కోసం కర్ణాటక,ఏపీ సరిహద్దుల్లోని రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ దగ్గర, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దగ్గరా గొడవలు, కొట్లాటలు జరిగాయి.

ఇక జస్టిస్ బ్రిజేశ్ కుమార్ అధ్యక్షులుగా, జస్టిస్ ఎస్‌పి శ్రీవాస్తవ, జస్టిస్ డికె సేథ్ సభ్యులుగా 2004 ఏప్రిల్‌లో కొత్త ట్రిబ్యునల్ వేశారు. అందులో శ్రీవాస్తవ మధ్యలో మరణించగా, ఆయన స్థానంలో బిపి దాస్‌ను నియమించారు.దీని పేరు కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ 2007 జూలైలో పని ప్రారంభించింది.2010 డిసెంబరులో ఒక ముసాయిదా తీర్పు ఇచ్చింది.ఈ ముసాయిదా తీర్పు కింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 1001 టీఎంసీలు,కర్ణాటకకు 911 టీఎంసీలు,మహారాష్ట్రకు 666 టీఎంసీల నీరు ఇచ్చారు. 2013 నవంబరులో బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తుది తీర్పు ఇచ్చింది.అందులో కర్ణాటకకు నాలుగు టీఎంసీలు తగ్గించి ఆంధ్రకు పెంచారు.అయితే ఈ తీర్పులను పాటించలేదని పలు రాష్ట్రాలు పక్క రాష్ట్రాలపై పలు కేసులు వేశాయి.

ఎస్కే జకీర్

కమనీయ జ్ఞాపికై

తరమదా నిసీధి నవ్వుల వెన్నెలై!
కురవదా వాన జోల లాలలై!!
మురవదా సితార గగనతారై
చెదరదా కల గలిపిన నిజమై
నడవదా పొద్దు తిరిగిన పుష్పమై!
గడవదా కాలం పలుకుఝరికి బానిసై!!
నలగదా స్వేదం నుదుటి సింధూరమై!
ముడవదా మల్లె చుక్కల్లో పల్లకై!!
కలువదా కలువ తటాకము తామరై!
చెరగదా విధిరాత గీత బొమ్మ కనుసైగై!!
కదలదా తుమ్మెద మకరంద మధువై!
ఇమడదా కురువరస నెమలి పింఛమై!!
జరగదా భూ బ్రహ్మాండం తల్లక్రిందులై!
నలుపదా కనుసన్నలలో మధుఅదరమై!!
తెలుపదా నూగులాబీ రేకుల పానుపై!
పాలరాయి లో
రమణీయ
ప్రతిమ దీపికై!
కమనీయ
జ్ఞాపికై!!

చదువుల రాజేష్

ఊసు

సిరితా దోచిన వచ్చును
సిరితా బంగారు లంకె
చిక్కన వచ్చున్
సిరితా మోసం చేసిన
విరివిగ దక్కును
దొరకదు విత్తం నీతిన్

రేడియమ్
9291527757

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఒక్కరికి 10 లక్షలు

సింగరేణి ఉద్యోగులుగా రాక్షసి బొగ్గ పెల్ల, పుట్టెడు బండల కింద చావుతో సావాసం చేస్తు దేశానికి విద్యుత్ శక్తి ఇంధనం సృష్టించిన వారు ఉద్యోగ విరమణ తర్వాత మూసివేసిన గనులుగా ఎందుకు పనికిరాని వస్తువుగా శేష జీవితాన్ని అత్యంత దుర్లభమైన పరిస్థితిలో గడుపుతున్నారు. ఉచితంగా అపరిమితంగా వైద్య సౌకర్యాలు కల్పించాలని సింగరేణి యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించిన చెత్తబుట్టలో దాఖలు చేస్తున్నారు. ఒక్కసారి కూడా మా సమస్యలపై స్పందించడం లేదు కనీసం చర్చలకు కూడా పిలవడం లేదు పదేపదే వివరిస్తున్నట్టు సింగరేణిలోని జాతీయ కార్మిక సంఘాలు గత గుర్తింపు సంఘం ఎన్నడు కూడా రిటైర్డ్ ఉద్యోగుల వైద్య సౌకర్యాల గురించి యాజమాన్యంతో సంప్రదింపులు జరిపినట్టు కనిపించదు. రిటైర్డ్ ఉద్యోగులతో 40 వేల రూపాయలు కట్టించుకుని 8 లక్షల రూపాయల కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం ద్వారా భార్యాభర్తలు ఇరువురికి జీవితాంతం వైద్య సౌకర్యాలు ఎంప్యానెల్డ్ దవాఖానాలలో కల్పిస్తున్నారు. కానీ ఈ దవఖానలలో వైద్య సౌకర్యం పొందడం అంటే భగీరథ ప్రయత్నమే. సింగరేణి బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని ఈ దవాఖానాల యాజమాన్యాలు తెలుపుతున్నాయి. ఇది ఇట్లా ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఎలాంటి పైసా తీసుకోకుండా ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఉచితంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలతో ప్రవేశపెడుతున్నది కానీ జీవిత సర్వస్వం ధారపోసి అంకితభావంతో ఉద్యోగంచేసిన వారికి 8 లక్షల రూపాయల వైద్య సౌకర్యాన్ని కొలిండియా నియమ నిబంధనలను అనుసరించి కల్పిస్తున్నది. 51 శాతం వాటా కలిగియున్న రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న సింగరేణి కోల్ ఇండియాతో సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉద్యోగులకు ఎన్నో ఆర్థిక ప్రయోజనాలు కేడర్ స్కీమ్స్ ప్రమోషన్లు కల్పిస్తున్నది ఇది వాస్తవం కూడా. కానీ సంస్థకు లాభాలు చేకూర్చిన రిటైర్డ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వివక్ష వైఖరి ప్రదర్శిస్తున్నది. సింగరేణి నిధులను రాష్ట్రంలోని ఇతర అభివృద్ధి పనుల కోసం ఇతోధికంగా వెచ్చిస్తున్నారు. గతంలో సింగరేణి దవఖానాలలో ఇన్ మరియు అవుట్ పేషంట్ వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించినారు కానీ ప్రస్తుతం ఇన్ పేషెంట్ సౌకర్యం కొరకు సిపిఆర్ఎంఎస్ కార్డు నుండి మినహిస్తున్నారు ఇది చాలా శోచనీయమైన విషయం సంస్థకు సేవ చేసి లాభాలకు పునాదులు వేసిన వారికి ఉచిత ఇన్ పేషంట్ సౌకర్యం ఎత్తివేయడం అత్యంత బాధాకరమైన విషయం.మా విచిత్రమైన దీన పరిస్థితిని అర్థంచేసుకొని ఉచిత అపరిమిత కార్పొరేట్ వైద్య సౌకర్యాలు కల్పిస్తారని చేతులెత్తి నమస్కరిస్తూ గొప్ప పరిపాలనాదక్షుడైన ప్రస్తుత చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను సింగరేణి ప్రాంత ప్రజా ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుచున్నాము. సత్వరమే తగు చర్యలు తీసుకుంటారని వేచి చూస్తూ ఉంటాము.

దండంరాజు రాంచందర్ రావు
రిటైర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్ సింగరేణిభవన్, అధ్యక్షుడు
సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, కాప్రా
9849592958

మనుషుల కోసం పర్యావరణం బలి!

దేశంలో మనుషుల స్వార్థం కోసం పర్యావరణం బలి అవుతున్నది. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆదివాసీలున్న ప్రాంతాల్లో పర్యావరణం విధ్వంసం జరుగుతున్నది.మానవ కక్కుర్తి, అభివృద్ధి పేరిట ప్రభుత్వాల అభివృద్ధి పేరిట నిర్మాణాలు, ఇతర కార్యకలాపాలు పర్యావరణం ను దెబ్బ తీస్తున్నాయి.హిమాచల్ ప్రదేశ్, ఉత్తరా ఖండ్ పరిస్థితి ని చూస్తే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది.హిమాచల్ ప్రదేశ్ అయితే సర్వనాశనం అయిపోయింది. ఇక్కడ పక్కా ప్రణాళిక ఏదీ వరదలను ఎదుర్కొడానికి లేదు. దేశంలో సెలవులను ఎంజాయ్ చేయడం కోసం చల్లని ప్రదేశాలు అయిన, సిమ్లా, కులు మనాలికి, రోతంగ్ కు వెళుతుంటారు. కొందరు రాజకీయ నేతలకు, పారిశ్రామిక వేత్తలకు, సినిమా వాళ్లకు, టోటల్‌గా డబ్బున్న ఆసాములకు ఇక్కడ స్వంత ఇండ్లు, ఆస్తులు, హొటల్లు ఉన్నాయి. గుట్టల మీద, నడుమ, నదుల దారికి అడ్డుకట్ట వేసి, నదుల దారులు మళ్లించి భవనాలు నిర్మించుకున్నారు.చాలా ప్రాంతాల్లో చెట్లను నరికి వేశారు. గుట్టలను కూల్చి మైదానాలు గా మార్చారు. దీనితో పర్యావరణ సమస్య ఏర్పడి వర్షాలు వచ్చినపుడల్లా మనుషులు ఉంటున్న మైదానాల్లో కి వచ్చి నదులు తమ ప్రతాపం చూపుతూ ఉంటాయి. పెద్ద ఎత్తున విధ్వంసం జరుగుతుంది.

2023 జూన్, జులై, ఆగస్టు ప్రారంభం లో పడిన వర్షాలకు 400 మంది మృత్యు వాత పడిన సమాచారం ఉంది.మానవ పర్యావరణ విధ్వంసం వల్ల మూడు దశాబ్దాలు గా హిమాలయాల్లో వినాశనమే జరుగుతుంది. హిమాలయ పర్వతాలు సేఫ్ గా లేనే లేవు, అంటున్నారు పర్యావరణ వేత్తలు! 2023 లో భారీ వర్షాలకు, వరదలకు 10 వేల కోట్ల ఆస్తి నష్టం జరిగింది. ఇక జిల్లా లోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వరదల వల్ల తమ గృహాలే తమ మరణాలకు కారణం అయ్యాయి, అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమ్ చేసుకోవచ్చు. వెయ్యి కోట్ల విలువ గల హాస్పిటలిటీ ఇండస్ట్రీ



దెబ్బ తిన్నది.1990 తర్వాత ఈ సారి అతి భారీ నష్టం వాటిల్లింది అంటున్నారు. 'ఆల్ వెదర్' రోడ్ల నిర్మాణం పేరిట గుట్టలు కూల్చే పని ప్రభుత్వం చేస్తున్నది. ఇక సీఎం ట్విట్టర్ హ్యాండిల్ మీద రాష్ట్రము కు సహాయం రిక్వెస్ట్ చేయడం, సహాయక చర్యలు మినహా మిగతా విషయాలు లేవు. రెండు అంతస్తుల అనుమతి తీసుకుని, ఏడు, ఎనిమిది అంతస్తులు నిర్మించడం, అక్రమంగా నిర్మాణాలు ఉండడం, పవర్ ప్రాజెక్ట్ లు, ఇతర నిర్మాణాలు ఉన్న వారు ఏమి సహాయం చేసారు, ఈ విషయాలు ఏమి ఉండవు. హిల్ స్టేషన్స్ లో విచ్చలవిడిగా నిర్మాణాలు, మన సిమ్లాకు, కులు, మనాలి కి వస్తుంటే మనకు కనిపిస్తాయి. నదుల ఒడ్డున ఇండ్లు కనిపిస్తాయి. హొటల్లు చూస్తాము. ఇవన్నీ ఆక్రమణలు! వీటి మీద చర్యలు ఉండవు, గత ఏడాది మాదిరి 2023 లోనూ ఇలాగే వర్షాలు, వరదలు,200 మంది మరణాలు, వేలాది మందికి రెస్క్యూ కార్యక్రమం, అంతే, ఇప్పుడు మళ్ళీ అదే చర్విత చరణం, కాని వరదల వల్ల ఎలా హిమాచల్ ను కాపాడు కోవాలి, అందుకు ఏమి చేయాలి? అనే ఆలోచన, ప్లాన్ లేదు? వరదల్లో మంచి సహాయక చర్యలు చేపట్టారు, స్పందించారు, ఇలా ఓట్లు దండుకునే ఉపాయాలు, మాటలు, పనులు తప్ప శాస్వీత చర్యలు లేవు అంటే అతిశయోక్తి కాదు.

నదుల దారులు ఆపి డ్యాములు నిర్మించినారు. అవి,200 కు పైగా రోడ్లు కొట్టుకు పోయాయి. డ్యాముల నిర్మాణం లో ఏ మాత్రం కనీస నిబంధన లేదు, ఇందులో ఫుల్ అవినీతి, అక్రమాలు ఉన్నాయి. అదో కోణం!ఖాళీ స్థలం ఉంటే చాలు భారీగా కార్లు పెట్టేస్తారు. మొత్తంగా ప్రతీ ఏడాది ప్రకృతి కి కోపం వస్తుంది, హిమాచల్ దెబ్బ తింటున్నది. ప్రపంచంలో మనం చూస్తున్నాము, గ్రీస్ జంగల్ లో అగ్గి రాజుకున్న పరిస్థితి ని, తుఫాన్ లు వస్తున్నాయి, హీట్ వేవ్ జులై లో మానవ జీవనం మీద ఎలాంటి ప్రభావం చూపింది, రానున్న రోజులు ఇంకా ఎంత ప్రమాదకరంగా ఉండ బోతున్నాయో చూస్తాము. ఫోర్ లైన్ రోడ్లు అవసరమే, వద్దు అని ఎవరూ అనడం లేదు, అయితే వాటి కోసం పర్యావరణ విధ్వంసం వద్దు. అడ్డ గోలుగా చెట్ల నరికి వేత వద్దు! గత 50 ఏండ్ల రికార్డు ను బ్రేక్ చేస్తూ జులై లో అత్యధిక వర్షం హిమాచల్ లో నమోదు అయ్యింది.గత ఏడాది

జులై 7 నుంచి 10 వరకు 223 మిల్లి మీటర్ ల వర్షం పడింది.19 ఏండ్లలో ఇది సామాన్యం కన్నా ఎక్కువ అంటున్నారు.400 మంది మనుషులు,21000 పశువులు మృత్యువు వాత పడిన పరిస్థితి ఉంది.10 వేల ఇండ్లు దెబ్బ తినగా,2 వేల ఇండ్లు కూలి పోయాయి.మొత్తం హిమాచల్ లో ఈ సారి 742 మిల్లి మీటర్ ల వర్షం నమోదు అయ్యింది.40 కి పైగా బ్రిడ్జెస్ కూలి పోయి రోడ్లు అన్నీ జామ్ అయిపోయాయి.300 కు పైగా దేవుదార్ చెట్లు నేల మట్టం అయ్యాయి.ఇంత విధ్వంసం కు కారణం అయిన పరిస్థితులను చక్క దిద్దకుంటే, ప్రతీ ఏడాది ఇలాంటి వి తప్పవు! పర్యావరణ పరిరక్షణ మాటలకూ, కాగితాలకు పరిమితం చేయవద్దు! బీ ప్రాక్టికల్ పాలకులారా! లేని పక్షంలో రేపు హిమాచల్ మిగులదు, అక్కడి చల్లదనం మిగులదు. పర్యాటకులు రారు,రెవెన్యూ మిగులదు!అందుకే కక్కుర్తి వదిలేసి, ప్రకృతి దారికి అడ్డు తగులొద్దు!ఛలో ఛలో హిమాచల్ కో, ఉత్తరాఖండ్ కో బచా లేంగే!అని సర్కార్ కు వినపడేటట్లు నినదిద్దాం!పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడకుంటే, అడవులను నరుకడం, నదులను అడ్డుకోవడం, నిర్మాణాలు చేపట్టడం,గుట్టలను విచ్చలవిడిగా కూల్చడం, ఆపకుంటే భవిష్యత్తు తరాలు క్షమించవు. హిమాలయాలకు రక్షణ కరువు అవుతుంది!దీని మీద ప్రత్యేక శ్రద్ధ ను కనబర్చాలి! గత అనుభవాలను గుణపాఠాలుగా తీసుకొని పని చేయాలి!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

అహం కంటకం

అతిగా చేయడం
అహంకారాన్ని
ప్రదర్శించడం
గొప్పతనం కాదు
ఎవ్వరికీ!
నేనే గొప్ప అనే
అహం
వ్యాపించి ఉంటుంది
చుట్టూ లిఆరాలి లా
కొందరికి!

గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చింతపల్లి జనవరి 21(జనంసాక్షి):
గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు... చింతపల్లి మండలంలో ఆదివారం చింతపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను గ్యారెంటీగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.గ్రామల అభివృద్ధికి నా సాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గ్రామ ప్రజలను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్, సర్పంచు దూదిమెట్ల కళమ్మ విజయ్ కుమార్ , ,డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్,దోతిరెడ్డి వెంకట్నర్సిరెడ్డి పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను

పర్మినెంట్ చేయాలి

స్వచ భారత్ కు అసలు రూపం పారిశుద్ధ్య కార్మికులే ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
దేశంలో అత్యధిక జనాభా కలిగిన బడుగు,బలహీన వర్గాలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసే వారిని పర్మినెంట్ చేయాలని, లేదంటే ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ హెూటల్ లో జరిగిన ఎమ్మార్పిఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.వేల సంవత్సరాలుగా దళితులు ఊరి మలమూత్రాలను ఎత్తివేస్తూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నేడు కంప్యూటర్ల ద్వారా యాంత్రికీకరణ పెరిగడంతో ఆధునికత మనిషి జీవితంలోనికి ప్రవేశించిందన్నారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు ఊడ్చేది మలమూత్రాలని ఎత్తుపోసే పనులను పారిశుద్ధ్య కార్మికులే చేస్తుండటం విస్మయాన్ని కలిగిస్తోందన్నారు. చాలీచాలని జీతాలతో రోజంతా గ్రామాలను శుభ్రంగా ఉంచడం వారి గొప్పతనం అన్నారు.అందుకు స్వచ్ఛభారత్ కు అసలు రూపమైన పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు.వచ్చే నెల 29న జరిగే చలో హైదరాబాద్, ఇందిరా పార్కు వద్ద పోరుగర్జన సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. సంఘ నియోజకవర్గ ఇంచార్జి పాలడుగు పరశురాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు ఆదినారాయణ, పాల్వయి సూరయ్య, బచ్చలకూరి నాగరాజు, దుబ్బ రమేష్,మిద్దె వెంకన్న, వెంకట నారాయణ,శ్రీనివాస్,దైద ఉపేందర్, శ్రీరాములు, కుర్రి నాగయ్య, తలారి సతీష్, కోతి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ భూములు

ధారాదత్తం సరికాదు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ప్రభుత్వం జిఓ నంబర్ 55 ద్వారా 100 ఎకరాల వ్యవసాయ,ఉద్యానవన యూనివర్సిటీ భూములను హైకోర్ట్ భవన నిర్మాణానికి కేటాయించడం సబబు కాదని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థల భూముల జోలికి ప్రభుత్వాలు రాకూడదన్నారు.ఎండ్ల నాటి వృక్షాలు యూనివర్సిటీ భూముల్లో ఉన్నాయని,ఈ జిఓతో వాటికి హాని జరిగి జీవవైవిధ్యం దెబ్బతింటుందని అన్నారు.విద్యార్థులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం స్పందించక పోవడం సరికాదన్నారు.పాఠశాలలో సర్వీస్ పర్సన్ ల నియమాకానికి జిఓ వస్తుందని ఆశించామని, అది రాలేదు కానీ ఎస్ఎంసి ఎన్నిక కొరకు జిఓ మాత్రం వెంటనే వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల అనంతరమైనా ప్రతి పాఠశాలలో ఒక సర్వీస్ పర్సన్ ను నియమించాలని కోరారు.నిరుపేద విద్యార్థులకు ఎంతో మేలు చేకూర్చే ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగించాలన్నారు. డిఈడి, బిఈడి పాస్ అయినప్పుడే ఉపాధ్యాయ వృత్తికి ఎలిజబిలిటీ వచ్చిందని, ఆర్టిఈ ని సాకుగా చూపి టెట్ పేరుతో కేంద్రం రాష్ట్రాలపై పెత్తనం చేయడం సరికాదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం టెట్ మినహాయింపుకు ప్రయత్నం చేయాలన్నారు.ఉపాధ్యాయ సంఘాలతో సీఎం సమీక్షా సమావేశం వెంటనే నిర్వహించాలని కోరారు.విద్యా శాఖకు ఒక ప్రత్యేక మంత్రిని నియమించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బివి రావు, రాష్ట్ర కౌన్సిలర్ పబ్బతి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సిహెచ్.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలను బలోపేతం చేస్తాం

సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత

పేదలకు అండగా అభయహస్తం

స్థానిక సంస్థలకు నిధుల పరంపర

మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

మేళ్లచెరువు మండలం (జనంసాక్షి):
పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా ప్రభుత్వం సమపాలన అందిస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ నియోజక వర్గంలోని మట్టంపల్లి, మేళ్లచెరువు, చింతల పాలెం మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు గ్రామ పంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో సమపాలన అందిస్తుందని అన్నారు. గత పాలకుల వివక్షత వలన స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యం చెందాయని పలుచోట్ల జి.పి, అంగన్వాడీలు చేపట్టాక పోవడంతో హుజూర్ నగర్ నియోజక వర్గ పరిధిలోని 20 గ్రామాలలో జాతీయ సంస్థ అయిన పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ. 5 కోట్ల నిధులు మంజూరు అనంతరం తదుపరి నిర్మాణాలు చేపట్టి ప్రారభించుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలో సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని అలాగే స్థానిక సంస్థలకు నిధుల పరంపర కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో లిఫ్ట్ లు, బ్రిడ్జ్లు, సబ్ స్టేషన్లు, ఇండ్లు అందించామని అన్నారు. అంతకుముందు మట్టంపల్లి మండలంలోని కాల్వ పల్లి, దోనబండ కొత్త తండాలో రూ.13 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ, రూ.25 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతి భవనాలు ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రానికి మరుగు దొడ్లు, మంచినీటి సౌకర్యార్థం కొరకు రూ. లక్ష యాభై వేలు అలాగే సి.సి. రోడ్లు నిమిత్తము జి.పి కి రూ. 3 లక్షల 50 వేలు మంజూరు చేశారు. అమరారం లిఫ్ట్ ను 15 రోజుల్లో మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తెస్తామని ప్రజలు హామీ ఇచ్చారు. లాలి తండాలో జి.పిని ప్రారంభించి కాంపౌండ్ వాల్ కి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. ఈ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులకు రూ.8 లక్షల రూపాయలను ఆ శాఖ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి నిధులు మంజూరు చేయాలని సూచించారు. గత పాలకుల పాలనలో గ్రామాలలో చేసిన పనులకు బిల్లులు చెల్లించక సర్పంచులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పసిపిల్లలకు మెరుగైన సౌలతులు కల్పించనున్నట్లు తెలిపారు. తదుపరి మేళ్లచెరువు మండలం వేపల మాధవరం లో జి.పి.ని అలాగే చింతల పాలెం మండలం రేపల్లె , ఎర్రకుంటతండాలలో జి.పి భవన్ లను ప్రారంభించారు. తదుపరి పులిచింతల ప్రాజెక్టు కాలనిలో రూ. 80 లక్షల వ్యయం తో చేపట్టే సి.సి. రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, డిడబ్ల్యూఏ జ్యోతి పద్మ, డి.ఎస్.ఓ మోహన్ బాబు,కోదాడ డీఎస్పీ ప్రకాశ్ యాదవ్ ,వివిధ మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, సర్పంచులు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే కలిసి కూర్చొని మాట్లాడుకుందాం

కౌన్సిలర్లు పావులుగా మారవద్దు

సూర్యాపేట అభివృద్ధికి అందరూ కలసి రావాలి

మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
దళిత మహిళను అయినందునే ప్రతిపక్షాలు తనపై అవిశ్వాస దాడి చేస్తున్నాయని, అందులో కౌన్సిలర్లు పావులు కావద్దని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళఅన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రజలకు సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కెటీఆర్, జగదీష్ రెడ్డిల ఆశీస్సులతో తనకు పదవి వచ్చిందని గుర్తు చేశారు. తనను చైర్ పర్సన్ గా బలపరచిన సభ్యులకు ధన్యావాదాలు తెలిపారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో సూర్యాపేట సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేశానన్నారు. కరోనాలో కూడా ప్రాణాలకు నెరవక సేవలు అందించానని, అందరిని కలుపుకుని సమస్యల పరిష్కారం దిశగా పని చేశానన్నారు.ఎన్నడూ ఎవ్వరిని నిర్లక్ష్యం చేయలేదని, నాలుగేళ్లలో ఎన్నడూ అవిశ్వాసం మాట తేలేదన్నారు.దళిత మహిళ అయినందునే తన మీద అక్కసుతో ప్రతిపక్షాలు అవిశ్వాస దాడి చేస్తున్నాయని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాయకులతో మమేకమవుతూ అభివృద్ధి చేశానన్నారు.దళిత మహిళపై అవిశ్వాసంతో చరిత్రహీనులుగా మారనున్నారని అన్నారు.అక్కా అంటే అర్ధరాత్రి కూడా పలికి పనిచేశానని, ప్రతిపక్ష నేతల రాజకీయ కుట్రలో కౌన్సిలర్లు పావులుగా మారొద్దని తప్పుడు మాటలు , దుష్ప్రచారం నమ్మి ఆగం కావద్దన్నారు. ఆర్డిఆర్,పటేల్ రమేష్ రెడ్డి, సంకినేని వెంకటేశ్వర రావు దళితుల ఆగ్రహంకు గురి కాక తప్పదన్నారు.చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడి పరిష్కరించుకుందామని, సూర్యాపేట అభివృద్ధికి అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,నాయకులు బంటు చోక్కయ్య,గుండగాని నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నీటిపారుదల మంత్రి కలిసిన ఎమ్మెల్యే సామేలు

తిరుమలగిరి జనవరి 21 జనంసాక్షి : నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని హుజూర్ నగర్ క్యాంప్ కార్యాలయంలో తుంగతుర్తి ఎంఎల్ఎ మందుల సామెలు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం,శాలిగౌరారం మండలం లోని అక్కినపల్లి గ్రామం నుండి పెరక కొండారం గ్రామం వరకు ఐదు గ్రామాలకు సాగు నీరు అందిస్తున్న ఆసిఫ్ నగర్ కాలవ మరమ్మతుల కోసం అదనపు నిధులు కేటాయించాలని,భూసేకరణ నిధులు విడుదల చేయగలరని కోరారు. ఆయన వెంట నీటి పారుదల శాఖ ఈ ఈ విజయ్ కుమార్ అధికారులు ఉన్నారు.

నల్లగొండ లో ఘనంగా పుడమి సాహితి వేదిక ఐదవ వార్షికోత్సవం

నల్గొండటౌన్, జనవరి 21 (జనంసాక్షి):
నల్లగొండ పట్టణం లో పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిలుమలు బాల రెడ్డి సభ అధ్యక్షతన పుడమి సాహితి ఐదవ వేదిక ఐదవ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్మన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పుడమిసాయితీ సేవలు అభినందనీయమని గత ఐదు సంవత్సరాలుగా 200 మందికి పునస్కారాలు అవార్డులు అందించడం ఎంత గొప్ప విషయమని ఉద్యమాల ఖిల్లా నల్గొండ జిల్లా తోటి ఎన్నో అనుభవాలు తమకున్నాయని, ఈ తెలుగు సాహిత్యాన్ని మనం ఎప్పుడు మర్చిపోలేము సంగీతం పాడాలంటే తెలుగు భాష అణువుగా ఉంటుందని తెలుగు భాషని భారతదేశంలోనే రెండో జాతీయ భాషాగా పేర్కొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుత్తా మోహన్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులు, తెలంగాణ గాలెడ్డి హర్షవర్ధన్ రెడ్డి,పి ఆర్ టీ యూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు,కాసాల నర్సిరెడ్డి, కుమారి కర్నె శిరీష,(అలియాస్ బర్రెలక్క) రాజకీయ నాయకురాలు,యం.డి. మునీర్ అహమ్మద్ షరీఫ్, జనయేత్రి ఫౌండేషన్ చైర్మన్,ఇటిక్యాల జగన్ మోహన్ రెడ్డి,గార్లపాటి ఉమాకర్ రెడ్డి,పర్వతి సత్యనారాయణ,అప్పినపల్లి భాస్కరాచారి,గాయం నారాయణ రెడ్డి,వాకిటి రాంరెడ్డి, పెరుక రాజు ,ఎజ్జు మల్లయ్య,మాగంటి ప్రసాద్, చలమల హైమావతి, తదితరులు ప్రముఖులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

చింతపల్లి జనవరి 21(జనంసాక్షి):
చింతపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులను దేవరకొండ శాసన సభ్యులు. నేనవాత్ బాలు నాయక్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలలో రెండు పథకాలను అమలు చేశాము మిగతా నాలుగు పథకాలు కూడా త్వరలో అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ని ఐదు లక్షల నుండి పది లక్షల వరకు. రాష్ట్ర ప్రభుత్వం పెంచింది ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ లో ప్రతి ఒక్కరు పది లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చు అని అన్నారు,తక్కళ్ళపల్లి లో అంగన్వాడీ భవనం, సీసీ రోడ్లు , గొల్లపల్లి లో గ్రామపంచాయతీ కార్యాలయం భవనం రాయినిగూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయం భవనం దేన్యాతండ లో గ్రామపంచాయతీ కార్యాలయం భవనం తీదేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్- సెంటర్ భవనం మరియు సీసీ రోడ్లు ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, సర్పంచ్ ముద్దం సత్తమ్మ మారయ్య గౌడ్ , సర్పంచ్ , దుదిమెట్ల కళమ్మ విజయ్ కుమార్, తీదేడు సర్పంచ్, కాయితి జితేందర్ రెడ్డి, శ్రీనివాస్, ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం,పోతగోని రామస్వామి గౌడ్, దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, మేతరి శోభారాణి, ఏసు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తా

జిల్లా నూతన అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి

నల్గొండటౌన్, జనవరి 21(జనంసాక్షి):
ఆదివారం నల్గొండ జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ప్రమాణ స్వీకారోత్సవం వేదమంత్రాల సాక్షిగా పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్యులు మరియు రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా మండల కార్యదర్శులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నాకు జిల్లా అధ్యక్షుడు బాధ్యత ఇచ్చినందుకుగాను, ఎటువంటి రాజకీయ అనుభవం లేకపోయినా కూడా కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ కూడా బీజేపీ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని అందరూ సలహాలు సూచనలతో ముందుకు వెళ్తానని, అలాగే మండలాల్లో కూడా బిజెపి పార్టీ చాలా బలంగా ఉంది మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తానని, రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేస్తానని కార్యకర్తలు అందరికి అందుబాటులో ఉంటానని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తన వంతుగా పోరాడుతానని చెప్పారు.అనంతరం పలువురు నాయకులు భూకేలతో, శాలువాలతో శుభాకాంక్షలు తెలియచేశారు.

పట్టభద్రుల ఓటును అర్హతలున్న ప్రతిఒక్కరు నమోదు చేసుకోవాలి

మోత్కూరు జనవరి 21 జనంసాక్షి :
వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలోని అర్హులైన పట్టభద్రులు పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ యుగంధర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ ఉమ్మడి మూడుజిల్లాలలోని పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోవాలని నమోదుకు చివరి తేదీ ఫిబ్రవరి 6 వరకే ఉందని చివరి రెండు మూడు రోజులు సర్వర్ బిజీ అవుతుంది తద్వారా అప్పటి సమయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఇప్పటికే చివరి తేదీ దగ్గర పడింది ఓటు నమోదు చేసుకోవడంలో అలసత్వం వహించకుండా పట్టభద్రులు ఓటు నమోదు చేసుకొని తెలియనివారికి ఓటు నమోదు ప్రక్రియ గురించి చెప్పాలని కోరారు. మూడు జిల్లాల యువకులు యూత్ కాంగ్రెస్ శ్రేణులు దగ్గర ఉండి ఓటు నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా పూర్తిచేసేలా ఎక్కువమందిని ఓటర్లుగా చేర్చాలని పిలుపునిచ్చారు.

పేద మధ్యతరగతి విధ్యార్థులకు గురుకుల విద్య ఎంతో మేలు..!

తెనుగోళ్ళ విద్యావంతుల వేదిక అధ్యక్షులు డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్

జిల్లా కేంద్రంలో ఉచిత గురుకుల కోచింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన పెబ్బేటి మల్లికార్జున్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 21(జనం సాక్షి):

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెనుగోళ్ల విద్యావంతుల వేదిక అధ్యక్షులు డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గురుకుల కోచింగ్ కేంద్రం ప్రారంభమైంది. జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు ఈ కోచింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెబ్బేటి మల్లికార్జున్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విధ్యార్థులకు చదువులు పెను భార మవుతున్న సమయంలో గురుకుల విద్య ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. జిల్లాలోని నా లుగు తాలుకాల్లో ఉచిత కోచింగ్ ను ప్రారం భిస్తున్నామని తెలిపారు. కోచింగ్‌తో పాటు ఉచి తంగా మెటీరియల్‌ను అందజేస్తామని తెలిపారు. కావున విద్యార్థులు మేము ఇచ్చే మెటీరియల్‌తో పాటు కోచింగ్‌ను ఉపయోగించుకొని గురుకుల విద్యాలయాల్లో సీటు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి.సి.టి.ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, మండల కార్యదర్శి రాము లు, గువ్వలి రాములు, సుధాకర్, లక్ష్మణ్, పసుపుల లక్ష్మయ్య, గూళ్ళ చెన్నకేశవులు, పంచాయతీ సెక్రెటరీ యార బాలరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాలమూరు సరస్వతి పుత్రుల నిలయం

- **ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు వడ్డీ లేని రుణాలు అందించడం అభినందనీయం**
- **ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పాలమూరు సరస్వతి పుత్రుల నిలయమని మనకు ఉన్న ఏకైక ఆస్తి చదువుల తల్లి సరస్వతి మాత్రమేనని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహబూబ్ నగర్‌కు ఉన్న వనరులు చాలా తక్కువ అని మన జిల్లా కు పేరు ప్రఖ్యాతులు తెచ్చింది కూడా ఉన్నత చదువులు చదివిన వారేనని ఆయన చెప్పారు. అలాంటి మహనీయులను స్ఫూర్తి గా తీసుకుని ఆర్య వైశ్యులు పేద విద్యార్థులకు అండగా నిలిచి వారి చదువుకు తోడ్పాటు అందించేందుకు వడ్డీలేని రుణాలను అందించడం ఎంతో అభినందనీయమన్నారు. సమాజం ఏమి చేసిందని అడగకుండా సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ ఆదర్శవంతంగా వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిలవడం ఎంతో ఆనందదాయకమన్నరు. మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చడమే నా ఆశయమని, అందుకొరకు ఇలాంటి వారి సహకారం ఎంతో అవసరమన్నారు. మంచి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు, ఇంకా అవసరమైన రెండు డిగ్రీ కళాశాల లను వీలైనంత త్వరగా ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. మానవ సేవే మాధవ సేవ అని, విద్యా దానాన్ని మించిన పుణ్య కార్యం ఏది లేదని, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందుబాటులో తెస్తే వారు వారి కాళ్లపై నిలబడీ సమాజ నిర్మాణం లో తమ వంతు పాత్రను పోషిస్తారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. వడ్డీ లేని రుణాలు పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించి వారికి ఆర్థిక సాయం చేసిన ట్రస్టుకు వాళ్ళ తల్లిదండ్రులకు, వారు చదువుకున్న ప్రాంతానికి అందరికీ మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే కోరారు. అంతే కాకుండా చేసిన మేలు మరువకుండ భవిష్యత్తులో ట్రస్టుకు కూడా తమ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. అనంతరం 30 మంది పేద విద్యార్థులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యేకు శ్రీ వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధుల మురళి, పుల్లా కృష్ణయ్య, కలకొండ సూర్యనారాయణ, కొండ చక్రధర్ గుప్తా, బాలాజీ రాంమోహన్, గుండా వెంకటేష్, జున్ను రమేష్, కండె కుమారస్వామి, మిర్యాల వేణుగోపాల్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మనిషికి ఆధ్యాత్మిక సంపద అవసరం

ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మనిషికి ఆద్యాత్మిక సంపద ఎంతో అవసరమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ లోని బండ్ల గేరి లో గల శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయం లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు దేవాలయ అర్చకులు సతీష్ కుమార్ ఎమ్మెల్యే కు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ దర్శనాలు మానసిక ప్రశాంతతతో పాటు మానవశక్తిని పెంపొందిస్తాయన్నారు. అందుకే దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సుభాష్, చిన్నా, రఘు, శ్రీను, బాను, పటేల్ చందర్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

మృతిని భార్యకు భీమా చెక్కు అందజేత

ప్రారంభోత్సవాలు,పలువురికి పరమార్శలతో మాజీ నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో జనవరి 21 (జనం సాక్షి)

మాజీమంత్రి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో నాయకులను, కార్యకర్తలను కలసి సమస్యలను ఆలకించారు. అనంతరం ఇటివల కడుకుంట్ల గ్రామానికి చెందిన చిలుక సాయికృష్ణ ప్రమాదానికి గురై మరణించాడు.పార్టీ తరుపున మంజూరైన 2,లక్షల రూపాయల చెక్ ఆయన సతీమణి చిలుక.గీతకు అందజేశారు.రాజీవ్ చౌరస్తా నందు మధు కొత్తగా ఏర్పాటు చేసిన మొబైల్ షాప్ ను ప్రారబించారు. మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ కుమారుడు రేవంత్ గౌడ్ ప్రమాదానికి గురై చేయి విరిగి చికిత్స పొందుతున్న విషయము తెలుసుకొని ఇంటికి వెళ్ళి పరామర్శించారు. పట్టణానికి చెందిన మొల్గారి బాలచంద్రుడు అనారోగ్యంతో మరణించారు. అతని పార్తీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి వెంట చైర్మెన్, వైస్ చైర్మన్ గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు మాణిక్యం, కోళ్ల వెంకటేశ్, జత్రు నాయక్,జేపీసీ మాజీ చైర్మెన్ వేణు గోపాల్ సర్పంచ్ హరిత బాలకృష్ణ, ఉంగ్లమ్మ. తిరుమల్ల,బండారు.కృష్ణ, జి.శివన్న,వెంకట్ సాగర్, చిట్యాల రాము, జోహెబ్బ్, విక్రమ్ గౌడ్, అక్కల జ్యోతి, గంగపురి విక్రమ్, నరేష్, మంద రాము, అనాపటి రాము ఉన్నారు

22న (నేడు) ప్రజలు దీపావళి పండుగ జరుపుకోవాలి

బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఈ నెల 22న (నేడు) అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీ రామ మందిరంలో శ్రీ బాల రామచంద్రుని విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న శు భ సందర్భంగా సోమవారం ప్రజలందరు దీపావళి పండుగ జరుపుకోవాలని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మహబూబ్ నగర్‌లో 'జనం సాక్షి'తో మాట్లాడారు. ఈ నెల 22 న ప్రతి ఒక్కరూ అయోధ్యకు వెళ్లడం కుదరదు కాబట్టి అందరూ తమ ఇళ్లను శుద్ధిచేసి , ఇళ్ళ ముందు ముగ్గులు వేసి పండగ జరుపుకుంటు, ఐదు రామజ్యోతులను వెలిగించాలని ఆయన కోరారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం , శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్ట చేసుకోవడం ప్రపంచంలో భారత్ దేశానికి ఒక ప్రత్యేక గుర్తింపు అన్నారు . 500 సంవత్సరాల అయోధ్య రామ మందిరం సమస్యను పరిష్కరించుకొని దేవాలయ నిర్మాణం జరుపుకోవడం ఇదో చరిత్రత్మక ఘట్టమన్నారు. ప్రపంచ దేశాల నుండి అయోధ్య శ్రీరామచంద్రుని పూజా కార్యక్రమానికి పలువురు ప్రముఖులు రావడం దేశానికి ఎంతో గర్వకారణం అన్నారు.

స్వచ్ఛ మందిర్ కార్యక్రమంలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతం..

స్వచ్ఛ మందిర్ కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం లోని

వివిధ దేవాలయాలు శుభ్రం చేసే కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం నా పూర్వజన్మ సుకృతమని శాంతి కుమార్ అన్నారు . ఇలాంటి పుణ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . అలాగే మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని దేవాలయాలను శుభ్రం చేసుకుని ఈనెల 22వ తేదీన అయోధ్యలో జరిగే బాల శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి దేవాలయాలను సిద్ధం చేసుకొని దేవాలయాల్లో శ్రీరామ నామస్మరణ చేసుకుంటు ప్రత్యేక పూజలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

నాకు టికెట్ కేటాయిస్తే తప్పక గెలుస్తా..

బిజెపి అధిష్టానం మహబూబ్ నగర్ పార్లమెంట్ టికెట్ నాకు కేటాయిస్తే నేను తప్పక గెలుస్తానని శాంతి కుమార్ అన్నారు. పార్టీలో 12 సంవత్సరాలు నిస్వార్థంగా పనిచేస్తున్నారని బిజెపి అధిష్టానం తమకు న్యాయం చేస్తుందని భావిస్తున్నానన్నారు. నేను బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఈ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో 65% బీసీ జనాభా ఉందని, అన్ని బీసీ సంఘాలు, బీసీ వర్గాల ప్రజలు తమకు మద్దతు తెలుపుతున్నారని ఆయన చెప్పారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ప్రస్తుత బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి గతంలో రెండు పర్యాయాలు ఎంపీగా చేశారని, ప్రస్తుత బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ మంత్రి డీకే అరుణ గతంలో ఈ జిల్లా నుండి మంత్రిగా చేశారని, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ కూడా కేటాయించిందన్నారు . నేను ఇప్పటివరకు ఎలాంటి పదవి పొందలేదని , పోటీ చేసే అవకాశం కూడా రాలేదు. కాబట్టి బిజెపి అధిష్టానం ఈసారి మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ నాకు కేటాయిస్తుందని ఆశిస్తున్నానన్నారు . ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పార్టీలో కీలక వ్యక్తులైన మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, మాజీ మంత్రి డీకే అరుణలతో పాటు పార్టీ శ్రేణుల సంపూర్ణ మద్దతు కూడా తనకు ఉందని శాంతి కుమార్ తెలిపారు. కాబట్టి మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ తనకు గిటాయిస్తే తమ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవికి ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

షాద్ నగర్ పట్టణ శివారులోని చౌదమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డిలు కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన పురోహితులు ఆశీస్సులు అందించారు. నాయకులు దేవస్థానం ప్రాంగణంలోని గోశాల వెళ్లి గోవులకు ఆహారం అందించారు.

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

స్నేహంగా ఉందాం..!

- **క్రీడలపట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి కలిగి ఉండాలి**
- **జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్**
- **పోలీసులు, జర్నలిస్టులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఎస్పీ**
- **53 పరుగుల తేడాతో విజయం సాధించిన పోలీసు జుట్టు**
- **రన్నరప్‌గా నిలిచిన మీడియా జట్టు**

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 21(జనం సాక్షి):

స్నేహంగా ఉందామని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అన్నారు. ఫ్రెండ్లీ మ్యాచ్ ను పురస్కరించుకుని ఆదివారం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అదనపు అధికారి కోట్ల తిరుపతయ్యల ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో పోలీసులు, జర్నలిస్టులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ మాట్లాడుతూ. క్రీడలపట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి కలిగి ఉండాలన్నారు.ఇలాంటి స్నేహపూర్వక పోటీలు మరిన్ని జరిగితే ఐకమత్యంగా ఉండవచ్చునని తెలిపారు. క్రీడల వలన ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు. ఈ పోటీలో జిల్లా పోలీస్ జట్టుకు కెప్టెన్ గా జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ వహించగా మీడియా జట్టుకు సీనియర్ జర్నలిస్ట్ ముచ్చర్ల దినకర్ కెప్టెన్ గా వ్యవహరించారు. 12 ఓవర్ల మ్యాచ్ ను ఇరు జట్లు నిర్ధారణ చేసుకున్నారు. తొలుత టాస్ గెలిచిన పోలీస్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 12 ఓవర్లలో బ్యాటింగ్ కు దిగిన పోలీసు జట్టు 12 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 152 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ కు దిగిన మీడియా జట్టు ఐదు వికెట్ల నష్టానికి నిర్ణిత ఓవర్లలో 99 పరుగులు పూర్తి చేయడంతో మ్యాచ్ ముగిసే సరికి జిల్లా పోలీసు జట్టు 53 పరుగుల తేడాతో విజయం సాధించింది. మీడియా జట్టులో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అచ్చంపేటకు చెందిన భరత్ రెడ్డి కి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం రన్నరప్ జట్టుగా నిలిచిన మీడియా జట్టు బృందానికి రన్నరప్ కప్పును ఎస్పీ అందజేశారు. అనంతరం మీడియా జట్టు కెప్టెన్ దినకర్ మాట్లాడుతూ ఈ యాంత్రిక ప్రపంచంలో క్రీడలకు ప్రత్యేక స్థానం కల్పిస్తూ సత్సంబంధాలను ఏర్పరిచే విధంగా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం చాలా సంతోష దాయకమని దీని పట్ల మీడియా తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు డి.ఎస్.పి మోహన్ కుమార్, అమ్రాబాద్ సిఐ ఆదిరెడ్డి, ఎస్సై మహేందర్, ఆర్ఎస్ఐ గౌస్, శివ తదితర పోలీసు ఉన్నతాదికారులతో పాటు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కందికొండ మోహన్, లక్ష్మణ్, వెంకటస్వామి, సత్యం, చందునాయక్, భరత్, శేఖర్,శివ, పరమేష్, ప్రసాద్, శ్రీను బాబు తదితర మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో తప్పులుండొద్దు

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ఓటరు జాబితాలో ఇకపై తప్పులకు ఆస్కారం ఉండరాదనీ నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు సహాయ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సహాయ కేంద్రంలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు.కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అక్కడి బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు.ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లను మరణ ధ్రువపత్రం ఆధారంగా తొలగించాలని అక్కడి సిబ్బందికి సూచించారు. జాబితాలో ఓటర్ల ఫోటోలు సరిగ్గా లేకపోతే వాళ్ళ కొత్త ఫోటోలు తెప్పించుకుని సరి చేయాలన్నారు. వంద సంవత్సరాలు దాటిన ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.తొలగించిన డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి జాబితా ను తయారు చేసి ఉంచుకోవాలని చెప్పారు.ఇకపై ఓటరు జాబితాలో డబుల్ ఓట్లు గానీ, చనిపోయిన వారి ఓట్లు గానీ, ఏ చిన్న పొరపాటు ఉండటానికి వీలు లేదని స్పష్టం చేశారు.అనంతరం ఆయన పట్టణంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఆవరణలో గల ఓటరు సహాయ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి ఓటరు జాబితాలో ఫోటోలు సరిగ్గా లేని ఓటర్ల ను గుర్తించిన ఆయన వెంటనే కొత్త ఫోటోలు తెప్పించుకుని సరి చేయాలని బిఎల్ఓలను ఆదేశించారు. సమయం తక్కువగా ఉందని, తొందరగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచందర్, స్థానిక తహసిల్దారు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సివికే ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట ఆర్సీ,21 జనవరి 24,జనంసాక్షి :

సివికె ఆలిండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్‌లో అచ్చంపేట ఎన్‌టీఆర్ మినీ స్టేడియం జట్టు, హైదరాబాద్ డెక్కన్ క్రికెట్ అకాడమీ జట్టుల మధ్య ప్రారంభ మ్యాచ్‌ను, స్థానిక పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆదివారం నాడు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ టాస్ వేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ చిక్కుడు యశ్వంత్ బ్యాటింగ్ చేసి అలరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక పునరుత్తేజానికి మరియు గెలుపు ఓటముల పట్ల క్రీడా స్ఫూర్తి వస్తుందని అన్నారు. సివికే ఆల్ ఇండియా లేవల్ క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్ మెంట్ బాధ్యులు ఎండి సాధిక్ టోర్నీ నిర్వహణ కి సంబంధించిన వివరాలు తెలియాయజేస్తూ.. సివికె ఆలిండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారం ,ప్రోత్సాహం అంధిస్తున్నారని, మొదటి బహుమతి గెలుపొందిన జట్టుకు 3లక్షల రూపాయల ను ఎమ్మెల్యే స్పాన్సర్ చేసారని తెలిపారు. రెండవ బహుమతి రనరప్ జట్టుకు రెండు లక్షల రూపాయల ను ఉప్పునుంతల జడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి స్పాన్సర్ చేస్తున్నారని తెలిపారు. సివికే ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీకాకుళం, ఢిల్లీ హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి రాష్ట్ర అంతర్రాష్ట్రల వ్యాప్తంగా క్రికెట్ టీమ్‌లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. ఉప్పునూతల జడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, కట్ట గోపాల్ రెడ్డి, హరిశ్చంద్ర మేరె శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ టౌన్ అధ్యక్షుడు వంగ తిరుపతి గౌడ్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి గౌస్, బాలకృష్ణ, ఐఎన్టీయుసి నాయకులు అమీర్, టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు ముత్యాలు, జగదీశ్వర్, సీనియర్ నేతలు వెంకటేష్, బాలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డా.ప్రసాద్ శెట్టిని అభినందించిన డీకే అరుణ

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

పేట పట్టణంలోని పియస్ సునంద మల్టిస్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధన్వాడకు చెందిన ఎంపీటీసీ ఉమేష్ గుప్తని పరామర్శించడానికి వచ్చిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, అక్కడ ఉన్న పేషంట్‌లతో ఆమె మాట్లాడారు. డా.ప్రసాద్ శెట్టి వైద్యసేవలు ఎనలేని సేవలని ఆమె కొనియాడారు. ఆమె మాట్లాడుతూ నారాయణపేట లాంటి మారుమూల ప్రాంతంలో తక్కువ ఖర్చులతో ఎన్నో క్లిష్టమైన చికిత్సలు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యరఘుపాల్, సింగిల్ విండో డైరెక్టర్ సంకలపూర్ మల్లేష్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ సలహాదారుకు అభినందనలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో జనవరి 21 (జనం సాక్షి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సలహాదారుగా నియమితులైన ,వేంనరేందర్ రెడ్డి ,ఎస్సీ,ఎస్టీ,బిసీ,మైనార్టీ శాఖలకు సలహాదారుగా నియమితులైన షబ్బీర్ అలీ, రాష్ట్ర ప్రభుత్వ డిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన డా. మల్లురవి, ప్రోటోకాల్, ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన హర్కార వేణుగోపాల్ రావుకి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హార్థిక శుభాభినందనలు తెలియజేశారు.

మత్తులో యువత..

గంజాయి మత్తుకు బానిసలుగా మారుతున్న వారిలో మైనర్లు ఉండటం సర్వత్రా ఆందోళనకు గురి చేస్తున్నది. జిల్లాలో కొందరు యువకులు, విద్యార్థులు మద్యంతోపాటు గంజాయి, కొకైన్ వంటి డ్రగ్స్ మత్తులో జోగుతున్నట్లు గత సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో డ్రగ్స్ మాఫియాతో కొందరు ఎమ్మెల్యేలు చేతులు కలిపారని వస్తున్న వార్తలు అటు ప్రభుత్వంతో పాటు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి..

భానాపురం జనవరి 21 (జనంసాక్షి):
ఎంజాయ్ కోసం యువత గంజాయికి అలవాటు పడుతోంది. గతంలో సిగరెట్, మద్యం సేవించడం ఫ్యాషన్‌గా ఫీల్ అయ్యేవాళ్లు. ఇప్పుడు ఆ రెండింటిని దాటి గంజాయికి అడిక్ట్ అవుతున్నారు. ఎక్కువగా విద్యార్థులు గంజాయి మత్తులో మునిగి తేలుతున్నారు. గుట్టుగా గంజాయి దందా సాగుతోంది.

గంజాయికి అలవాటైన యువకులకు నిత్యం సరఫరా చేసేందుకు కొందరు ముఠాగా ఏర్పడ్డట్లు సమాచారం. నిషేధిత గంజాయిని అరికట్టాల్సిన పోలీసులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో చాపకింద నీరులా దందా సాగుతోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గంజాయి వాడుతున్న వారిలో అత్యధికంగా మైనర్లు ఉన్నట్లు తెలుస్తోంది. తొలుత హీరోయిజంగా ప్రారంభమై చివరకు గంజాయి లేకుంటే పిచ్చెక్కిపోయే స్థాయికి యువకులు చేరుకుంటున్నారు అని సమాచారం.

అందుబాటులోనే..
ప్రతి ఒక్కరికీ గంజాయి అందుబాటులో ఉండడంతో దీని వినియోగం రోజు రోజుకూ పెరుగుతోంది. సిగరెట్‌తో మొదలై.. గంజాయికి అలవాటు పడుతున్నారు. గ్రామాల్లోని శివారుల్లో నిర్మానుష్య ప్రదేశాలను డెన్‌లుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రతిరోజు సాయంత్రం, రాత్రి వేళల్లో గంజాయి సేవించడానికి ప్రత్యేక సమయాన్ని కేటాయించి మత్తులో మునిగి తేలుతున్నట్లు సమాచారం.

ఓసీబీ స్లిప్‌లకు డిమాండ్..
సాధారణ సిగరెట్లలో నింపుకుని ఓసీబీ స్లిప్‌లో గంజాయి పెట్టి కాల్చుతున్నారు. గంజాయిని చేతిలో వేసుకుని నలిపిన తర్వాత దాన్ని ఓసీబీ స్లిప్‌లో చుట్టి సిగరెట్ తరహాలో కాలుస్తారు. మామూలు కాగితం మంట అంటుకుంటే వేగంగా కాలిపోతుంది. ఈ ఓసీబీ స్లిప్ ప్రత్యేకమైన కాగితం కావడంతో గంజాయి నింపినప్పుడు సిగరెట్ తరహాలో ఆరిపోకుండా వెలుగుతాయి.

మత్తులో మైనర్లు..
పాఠశాలకు వెళ్లి చదువుకోవాల్సిన విద్యార్థులను గంజాయి నిషా కమ్మేస్తుంది. గంజాయి ఘాటు వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తోంది. పదో తరగతి లోపు విద్యార్థులు గంజాయితో పాటు సిగరెట్, మద్యం, గుట్కా వంటి మత్తు పదార్థాలకు ఆకర్షితులై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మత్తుకు అలవాటు పడిన వారు అడ్డదారిలో డబ్బులు సంపాదనకు దిగుతున్నారు. తల్లిదండ్రులు కొనిచ్చిన ద్విచక్రవాహనాలు, ల్యాప్‌టాప్‌లు, బంగారు ఆభరణాలను సైతం అమ్మి.. గంజాయి కొనుగోలుకు వెచ్చిస్తున్నారు అని సమాచారం.

పట్టించుకోని పోలీసులు..!
నిషేధిత గంజాయి విక్రయాలపై పోలీసులు దృష్టి సారించట్లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గంజాయి విక్రయదారులు పట్టుబడిన ఘటనలు అనేకం. కానీ ఎక్కడి నుంచి గంజాయి సరఫరా అవుతుంది..? ఏ విధంగా సరఫరా అవుతుంది..? అనే విషయాలపై పోలీసులు దృష్టి సారించలేదని తెలుస్తోంది. అసలు సూత్రధారులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమౌతున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గంజాయి రవాణా యథేచ్ఛగా సాగుతున్నా అడ్డుకట్ట వేయడంలో విఫలం చెందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసులు గంజాయి విక్రయాలను అరికట్టి యువత జీవితాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

ఓటరు సవరణ జాబితాను
పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్ బ్యూరో, జనవరి21,జనంసాక్షి: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024 ను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు బి. భారతి లక్పతి నాయక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, ప్రతి నియోజకవర్గానికి చెందిన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని, ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలంటే ఓటరు జాబితా ను సమర్థవంతంగా రూపొందించాలని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం- 2024లో. భాగంగా 6, 7, 8 ఫారముల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేని వంద శాతం స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. 18, 19 సం?లు వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు తమ వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వయస్సు అర్హత గల దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు చేసేందుకు వయస్సు నిర్ధారణ కొరకు జనవరి 1, 2024ను ప్రమాణికంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రీ-రివిజన్ యాక్టివిటీ, రివిజన్ యాక్టివిటీలుగా విభజించడం జరిగిందని, ప్రీ-రివిజన్ యాక్టివిటీస్‌లో పోలింగ్ కేంద్రాల పున: వ్యవస్థీకరణ, ఎలక్టోరల్ రోల్ వ్యత్యాసాల తొలగింపు, ఫొటో ఓటరు జాబితాలో ఓటర్ల ఫొటోలు స్పష్టంగా కనబడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఒకటీ నుండి 8 ఫారములు, ముసాయిదా జాబితా తయారుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రివిజన్ యాక్టివిటీస్‌లో భాగంగా ముసాయిదా జాబితా ప్రచురణ, ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరించడం, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాల నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 2న అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించి, 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది ప్రచురణ కొరకు పూర్తి వివరాలతో జాబితా రూపొందించడం జరుతుందని, 8వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందనని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నిర్మల్ జిల్లా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో జాబితా రూపకల్పనకు దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు ఓటు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రం లో 1500 మంది ఓటర్లకు మించకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని కళాశాలలలో వయసు అర్హత కలిగిన యువతను ఓటరు జాబితాలో చేర్చేందుకు అవగాహన కార్యక్రమాలు కల్పించడంతో పాటు స్వయం సహాయక సంఘాల సభ్యుల సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, రిటర్నింగ్ అధికారులు. రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ ఓంకార్ బస్తి అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..
శేరిలింగంపల్లి కాంగ్రెస్ నేత వాలిదాసు జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, జనవరి 21 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధి ఓంకార్ నగర్ లో గత ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని స్థానిక బస్తీ ప్రజలు తన దృష్టికి తీసుకొని వచ్చారని తప్పకుండా ఓంకార్బస్తీ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం భక్తి నాయకుల పిలుపు మేరకు ఆయన ఓంకార్ నగర్ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత పది పదిహేనేళు గా ఓంకార్ నగర్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, నేటికీ మౌలిక వసతుల కొరత ఉందని వాలిదాసు దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓంకార్ నగర్ ప్రజలకు తప్పకుండా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఎవరికి ఏ ఇబ్బంది కలిగినా స్వచ్ఛందంగా తన దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననిఈ సందర్భంగా ఆయన హామీని ఇచ్చారు. శేరిలింగంపల్లి ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని వాలిదాసు పునరుద్గాటించారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ నగర్ బస్తివాసులు, బస్తీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కొమురం భీం ఆశయ సాధనకు కృషి చెయ్యాలి : ఎమ్మెల్యే కోవ లక్ష్మి

కాసిపేట, జనవరి 21, (జనంసాక్షి) :
ఆదివాసీల హక్కుల సాధన కోసం పోరాడిన కొమురం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పోరాటంతోనే హక్కులను సాధించుకుంటామని ఆసిఫాబాద్ కొమురం భీము, ఖానాపూర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ వెడ్మా బొజ్జు కొమురం భీమ్ మనవడు కొమురం సోనేరావు అన్నారు. కాసిపేట మండలంలోని దేవాపుర్ గ్రామంలో ఎంప్లాయ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దాసరి వెంకట రమణా విగ్రహ దాతా ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, దుర్గం చిన్నయ్య, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. గ్రామంలోని సిమెంట్ కంపెనీ ఏర్పాటై 40 ఏళ్లు దాటిన కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అనేక మార్లు పోరాటాలు చేసిన కంపెనీ అధికారులు అడ్డుకుంటూ వచ్చారని, ఎన్నో ఏళ్ల కల సహకారం అయినందుకు ఆనందంగా ఉందని స్థానిక నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి తిరుమల, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ కుమార్, సత్య పాల్ రావు(చిట్టి బాబు) ఎంపీపీ లక్ష్మి, గోంది వెంకట రమణా, జంగు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల కృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లు రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పోన్నం కు ఈవో కిషన్ రావు స్వామి వారి ఫోటో తీర్థ ప్రసాదాలు అందజేత

భీమదేవరపల్లి జనవరి 21 (జనంసాక్షి) : ఉత్తర తెలంగాణలోని ప్రసిద్ధి చెందిన కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో జాతర బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో వీరభద్ర స్వామి జాతర విజయవంతంగా పూర్తయినందున బ్రహ్మోత్సవ కార్యక్రమాలను , భక్తుల సౌకర్యాలను ప్రత్యేక దృష్టితో సమీక్షించి తన సహాయ సహకారా లను అందించిన రవాణా బీసీ, సంక్షేమ శాఖా మత్యులు హుస్నాబాద్ శాసన సభ్యులు పొన్నం ప్రభాకర్ కు ఆలయ ఈఓ పి. కిషన్ రావు దేవాలయం తరపున శ్రీ స్వామివారి ఫోటో,తీర్థ ప్రసాదాలు అందజేశారు.కొత్తకొండ దేవస్థాన అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఈవో కిషన్ రావు ముఖ్య ప్రధాన అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లంతా నా వైపే ఉన్నారు..

- బలవంతంగా కార్పొరేటర్లను బస్సులో ఎక్కించుకొని పోయారు
- క్యాంపులో ఉన్న కార్పొరేటర్లు నాతో ఫోన్లో సంభాషిస్తునే ఉన్నారు
- అవిశ్వాసం నెగ్గుతమంటూ మేయర్ మేకల కావ్య ధీమా

జవహర్ నగర్, జనవరి 21 (జనంసాక్షి) : కార్పొరేటర్లంతా నా వైపే ఉన్నారు.. బలవంతంగా కార్పొరేటర్లను బస్సులో ఎక్కించుకొని పోయినంత మాత్రనా అవిశ్వాసం నెగ్గలేరని, క్యాంపులో ఉన్న కార్పొరేటర్లంతా నాతో టచ్లో ఉన్నారని అవిశ్వాసం నెగ్గుతానంటూ మేయర్ మేకల కావ్య ధీమా వ్యక్తం చేశారు. జవహర్ నగర్ కార్పొరేషన్లో ఆదివారం మేయర్ మేకల కావ్య అవిశ్వాసంపైస్పందిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ.. జవహరనగర్ కార్పొరేషన్లో అద్భుతమైన ప్రగతి పనులు చేశామని, ప్రతి డివిజన్లో డ్రైనేజీ, సీసీ రోడ్లు, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్లు ఉచితంగా అందజేశామని గుర్తు చేశారు. కార్పొరేటర్లంతా స్నేహభావంతో ఉంటారని, కావాలని కొందరు కక్షకట్టుకుని నాపై విషప్రయోగం చేద్దామని చూస్తున్నారని అలాంటి వారికి కాలమే బుద్ధి చెబుతుందని అన్నారు. అవిశ్వాసంపై పూర్తి విశ్వాసం ఉంది. నాపై జరుగుతున్న కుట్రలను తిప్పికొడతాం. చదువుకున్న మహిళ.. పాలనలో ప్రగతి సాధిస్తుందని ఓర్వలేకపోతున్నారు. జవహర్ నగర్ ప్రజలకు మెరుగైనసేవలు అందించాను. చదువు, సమాజంపై అవగహన లేని వారిని కుర్చిలో కూర్చొబెడితే వారు ఆడిందే ఆటా... పాడిందే పాటగా మారుతుందని భ్రమలో ఉన్నారు. వారి ఆటలు ఇకపై సాగినివ్వం.. అవిశ్వాసంపై నాకు పూర్తి విశ్వాసం ఉంది. పూర్తి మెజార్టీ ఇప్పటికే ఉంది.. అవిశ్వాసానికి కావాల్సిన 2/3 మెజార్టీ కార్పొరేటర్లు ఇప్పటికే నాతో ఉన్నారు. క్యాంపుకు వెళ్ళిన వారు నాతో ఫోన్లో సంభాషిస్తున్నారు. మేము ఇక్కడ ఉన్నా ఓటు వేసేది నీకేనంటూ శాపథాలు చేస్తున్నారు.

మేడారం ట్రస్ట్ బోర్డు లో ఆదివాసీలనే నియమించాలి..
ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి

నూగూర్ వెంకటాపురం జనవరి 21 (జనంసాక్షి): ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడుతూ ఆసియా ఖండంలో అతి పెద్ద జాతరైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో ఆదివాసీల ఆరాధ్య దైవాలు అయినటువంటి శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సమీక్షిస్తున్న తరుణంలో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు విషయాలలో గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన దాన్ని అమలు చేయాలని చూస్తున్నరని దాని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి తీవ్రంగా విమర్శిస్తున్నారు. దాన్ని రద్దు చేయాలని కోరుతూ గత బిఆర్ ఎస్ రాష్ట్ర ప్రభుత్వాలు రెండు సార్లు ఏర్పడిన సందర్భంలో మేడారం ట్రస్ట్‌బోర్డులో ఆదివాసీలను కాకుండా గిరిజనేతర డైరెక్టర్లు నియమించడం జరిగింది, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలను మోసం చేయడం జరిగింది. గిరిజనేతర డైరెక్టర్లకు ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు వాళ్లకు తెలియదు ఆదివాసీ డైరెక్టర్లను ఏర్పాటు చేపిస్తే వాళ్ళ సంస్కృతి సంప్రదాయాలు, ఏ చెట్టుకు మొక్కాలి ఏ పుట్టకు మొక్కాలి అనేది ఆదివాసీలకు తెలుసు నూతన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరుణంలో మేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్, డైరెక్టర్ పూర్తి స్థాయి కమిటీ ఆదివాసీల తోటే ఏర్పాటు కావాలనేదే ఆదివాసీ ప్రజల కోరిక,, నియమించనియెడల ప్రజా పోరాటాలు మొదలు పెడతాం దానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

విధి నిర్వహణలో ఉత్తమ సేవాపతకాలు
అందజేసిన సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి

శేరిలింగంపల్లి, జనవరి 21 (జనంసాక్షి) : పోలీస్ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఉత్తమ సేవా పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ కమీషనరేట్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి పోలీసులకు సేవా పథకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా సేవా పథకాలను అందుకున్నవారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా రక్షణ, విధి నిర్వహణలో అసమాన్యమైన ప్రతిభను కనబరిచిన పోలీస్ సిబ్బందికి సామాజికంగా తగిన గుర్తింపునిచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవా పథకాలనుఅందజేయడం జరుగుతుం దన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున నూతన సంవత్సరంలో ఈ పతకాలను అందజేస్తుందన్నారు. 2023 సంవత్సరానికి గాను సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలో 138 మంది పోలీసు సిబ్బందికి ఉత్తమ సేవాపథకాలు అందచేశామన్నారు. ఇందులో 58 మందికి ఉత్కృష్ట, 80 మంది పోలీసులకు సేవా పతకాలు అందజేయడం జరిగిందన్నారు. వీరిలో కానిస్టేబుల్ స్థాయి నుండి అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ర్యాంక్ వరకూ అధికారులు ఉన్నారన్నారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించడమంటేనే కత్తి మీద సాముతో కూడుకున్నదని, అందులో ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎటువంటి రిమార్కులు లేకుండా పతకాలు స్వీకరించడంహర్షించదగ్గ విషయమని... ఇదే స్ఫూర్తితో విధుల పట్ల అంకితభావం, మంచి ప్రతిభను కనబరిచి ప్రజలకు పోలీసులు మరింత మెరుగైన సేవలను అందించాలని సిపి ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీసు శాఖకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని సిపి సూచించారు. రానున్న రోజుల్లో మరింత నిజాయితీగా, పకడ్బందీగా తమ విద్యుక్త ధర్మాన్ని, విధి నిర్వహణను కొనసాగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వము నుండి మరిన్ని పథకాలు పోలీస్ అధికారులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పథకాలను అందుకొని ఇతర సిబ్బంది కూడా వీరిని స్ఫూర్తిగా తీసుకొని తాముకూడా భవిష్యత్తులో పథకాలను అందుకోవడానికి ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తామని భావించి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపి నారాయణ్ నాయక్ మాట్లాడుతూ... సేవా పథకాలను అందుకున్నవారిని అభినందిస్తూనే పోలీసు విధి నిర్వహణలో కుటుంబసభ్యుల సహకారం లేనిది విధుల్లో ఉత్తమ పనితీరును కనబర్చడం సాధ్యం కాదన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ విభాగం డిసిపి రవిచందన్ రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడిసిపి షమీర్, ఏసిపిలు, సిఎఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకుఅందేలా చూడాలి
శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, జనవరి 21 (జనంసాక్షి) :
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అర్హులైన నిరుపేదలకు అందేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి పాపారాయుడు నగర్, ఆస్ బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్, హనుమాన్ నగర్, ప్రగతి నగర్, దీనబంధు కాలనీ, కూకట్పల్లి డివిజన్ పరిధిలో నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తోకలిసి పాదయాత్ర నిర్వహించి స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని నిరుపేద వర్గాలకు బాసటగా నిలవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, సదరు పథకాలు అర్హులైన ప్రతినిరుపేదకు అందేలా నియోజకవర్గం పరిధి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త నిజాయితీగా కృషి చేయాలని జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండల్ రావు, గాల్ రెడ్డి, వంశీ, నవీన్ రెడ్డి, తిరుపతి రావు, బాలరాజు, శ్రీనివాస్ రావు, హరనాథ్, ఉదయ్ రావు, నర్సయ్య, తిరుపతి రావు, మెహ్రోజ్, షరీఫ్, యూనిస్, రఫిక్, శ్రీనివాస్, రమేష్, మల్లేష్, విజయ్, ఇసాక్ అహ్మద్, అజఫర్, రహీం, బస్తి నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారులు జవాబు దారితనంతో

పనిచేయాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష..

ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి21(జనంసాక్షి) : అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు, పనుల పురోగతిని పర్యవేక్షించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థ లపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24%ఇ%7 అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని, వారిని పునఃప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమ్మర్ లోనే పిల్లల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు తగ్గట్టు టాయిలెట్ల సౌకర్యం వుండాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం పై నివేదిక సమర్పించాలన్నారు. మండల విద్యాధికారుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఎంఎస్ఏ ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవనం నాణ్యత ప్రమాణాలతో, అగ్రిమెంట్ సమయం లోగా పూర్తి చేయాలన్నారు. తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల నుండి, 100 పడకలకు అప్ గ్రేడ్ అయిందని, అందుకు అనుగుణంగా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆపరేషన్ థియేటర్, కాంపౌండ్ వాల్ తదితర పనుల త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కూసుమంచిలో ఆయుష్ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న చెక్ డ్యామ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. పాలేరు కెనాల్ మెయిన్ అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్ లో ఉన్న భూములన్నీ డిమార్కు చేసి, ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. నాయకన్ గూడెం లో ఐబీ విశ్రాంతి గృహ నిర్మాణానికి టెండర్ రీకాల్ చేయాలన్నారు. ఎన్ఎస్పీ, ఎస్ఆర్ఎస్పి మంజూరు పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలన్నారు. పెద్దతాండ, ఏదులాపురం, గుడిమల్ల, చిన్నవెంకటగిరి గ్రామాల్లో పురోగతిలో ఉన్న, ఇంకనూ ప్రారంభం కాని పనుల వివరాలు సమర్పించాలన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళల ప్రయాణికులు పెరిగినట్లు, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణమై చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించాల్సిన భూమిలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు సమర్పించాలన్నారు. వరదకు అనుగుణంగా వెడల్పు ఉండాలన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్లన్ని పనిచేయు స్థితిలోకి తేవాలన్నారు. గ్రామాల్లో వ్రేలాడే విద్యుత్ వైర్లు లేకుండా చేయాలన్నారు. గ్రామాలు అవసరానికి ఉన్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలన్నారు. హైటెన్షన్ తీగలు ఇండ్లపై నుండి ఉంటే షిఫ్టింగ్ కి చర్యలు తీసుకోవాలని అన్నారు. పశు వైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. పశువులకు టీకాలు, మందుల సరఫరా చేయాలన్నారు. గట్టు సింగారం, ముజ్జుగూడెం లలో శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గొర్రెల అభివృద్ధి పథకం విషయమై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వంత భవనాలు మంజూరుకాని అంగన్వాడీ భవనాలు ఇజిఎస్ లో చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్, టాయిలెట్ల నిర్మాణం కావాల్సిన చోట ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరయిన మినీ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు జులై కల్లా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంచే చేపట్టే పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల పురోగతిలో సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని మంత్రి అన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేరుకే "దక్షిణ అయోధ్య"..

ప్రభుత్వాల నిర్లక్ష్యపు నీడ.!

- అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పట్టించుకోని దైన్యం
- మూలనపడ్డ మాస్టర్ ప్లాన్
- రాముడు పుట్టిన అయోధ్యనే కాదు.. వెలసిన భద్రాద్రినీ పట్టించుకోండి

ఖమ్మంజిల్లా బ్యూరో / భవాని సింగ్ (జనంసాక్షి) : భక్తులు దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానం అనాదిగా నిర్లక్ష్యానికి గురవుతోంది. అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు మొన్నటి వరకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రామయ్య గుడి అభివృద్ధి గురించి అస్సలు పట్టించుకోలేదు. ఫలితంగా నాడు రామదాసు నిర్మించిన ఆలయం నేటికీ ఎలాంటి ఉన్నతికి నోచుకోకుండా అలాగే ఉంది. బీఆర్ఎస్ హయాంలో ఆలయ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలుకు ఫండ్స్ ఇస్తామని ప్రకటించారే తప్ప పైసా రిలీజ్ చేయలేదు. కేంద్ర ప్రభుత్వం ఆలయాన్ని ప్రసాద్ (పిలిగ్రిమేజ్ రెజువెనేషన్ అండ్ స్పిర్చువల్ అగ్మెంటేషన్ డ్రైవ్) పథకం కింద చేర్చింది. ఈ స్కీమ్ కింద చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం వేగంగా జరుగుతున్న నేపథ్యంలో భద్రాచలంలోని సీతారామ చంద్రస్వామి దేవాలయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలని రామ భక్తులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ సర్కారు దగా...

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం భద్రాచలం దేవ స్థానాన్ని యాదాద్రి తరహాలో డెవలప్ చేస్తామని ప్రకటించింది. 2016లో ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ప్రకటించి, బడ్జెట్లో రూ. 50 కోట్లు కేటాయించింది. ఏటా బడ్జెట్ లో నిధులు ఇస్తామని మాటిచ్చింది. ఆలయ అభివృద్ధి, వసతుల కల్పన కోసం ప్రముఖ ఆర్కిటెక్ట్ ఆనందసాయి ఆధ్వర్యంలో మాస్టర్ ప్లాన్ తయారు చేయించింది. ఆలయం చుట్టూ రెండు ప్రాకారాలు, వేయికాళ్ల మండపం, గోదావరి పుష్కరిణి, 105 అడుగుల రామస్తూపం తదితర నిర్మాణాలకు 65 ఎకరాలు అవసరమని అంచనా వేశారు. రూ.400 కోట్లు ఖర్చయినా భద్రాచలం దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించిన అప్పటి సీఎం కేసీఆర్ సీతారాముల కల్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు తీసుకొచ్చే సంప్రదాయాన్ని కూడా నీరుగార్చారు. బీఆర్ఎస్ హయాంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ ను ఏర్పాటు చేయలేదు. ప్రకటనలు తప్ప ఫండ్స్ ఇవ్వకపోవడంతో మాస్టర్ ప్లాన్ మూలన పడింది.

"ప్రసాద్" పనులు నత్తనడకన..

నిత్యం రామ జపం చేసే కేంద్ర సర్కారు కూడా భద్రాచలం డెవలప్మెంట్ పై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రసాద్" పనులకు 2022 డిసెంబరులో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శంకుస్థాపన చేశారు. తొలిదశలో రూ.41.38 కోట్లు మంజూరు చేయగా.. భద్రాచలంలోని మిథిలా స్టేడియం పక్కన భవన నిర్మాణాలు చేపట్టారు. టెండర్లు పూర్తి చేసి కాంట్రాక్టర్ కు అప్పగించిన పనులు నత్త నడకన సాగుతున్నాయి. పర్ణశాల, ఇతర చోట్ల పనులు ఇంకా ప్రారంభం కాలేదు. రామాలయంలో, స్టేడియంలో రూఫ్ వర్క్ కూడా మొదలు పెట్టలేదు. టెండర్లో పేర్కొన్న మేరకు పనులు 2024 మే నాటికి పూర్తికావాలి. కానీ పనులు జరుగుతున్న తీరు చూస్తే ఇప్పట్లో పూర్తయ్యేలా కనిపించడంలేదు. ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భద్రాద్రి రామాలయం అభివృద్ధిపై అనాదిగా చిన్న చూపే చూస్తున్నాయి.

బిఎల్ఓ లు ఓటరు జాబితాను

జాగ్రత్తగా పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, జనవరి 21(జనంసాక్షి) : ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో బిఎల్ఓ లు ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్, స్థానిక జిల్లా అటవీ అధికారి కార్యాలయంలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమ ప్రక్రియను పరిశీలించారు. ఓటరు జాబితాలో చనిపోయిన ఓటర్లు, 100కు పైగా వయసున్న ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, చిరునామా మారిన ఓటర్ల పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఉన్న అన్ని పేర్లను పరిశీలించాలన్నారు. ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలపై దృష్టి కేంద్రీకరించాలని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులపై సైతం దృష్టి సారించాలని అన్నారు. బిఎల్ఓ లకు ఎన్ని దరఖాస్తులు వచ్చినది, ఎన్ని పరిష్కరించినది అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓలు తమ పరిధిలోని అర్హత గల ప్రతిఒక్కరు ఓటు హక్కును పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, బిఎల్ఓ, తదితరులు ఉన్నారు.

రామాలయంలో భక్తుల కోసం

తగు ఏర్పాట్లు..

ఎల్.ఈ.డి స్క్రీన్ పై లైవ్ లో చూసే విధంగా ఏర్పాటు..

మధిర ఆర్.సి, జనవరి 21(జనంసాక్షి) : అయోధ్యలో నేడు బాల రాముడి ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా ఎన్నో శతాబ్దాల చరిత్ర, అత్యంత మహిమాన్వితమైన మధిర శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నందు అనేక భక్తి కార్యక్రమాలను ఏర్పాటు చేయడమైన దని రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ వారు తెలియజేశారు. భక్తుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఉదయం 9:30 గంటలకు దీపారాధన కార్యక్రమం ఉంటుందని,ఉదయం 9:50 గంటలకు హరే రామ నామ జపంతో మూడు మార్లు దేవాలయ ప్రదక్షిణ ఉంటుందన్నారు.ఉదయం 10:00 గంటలకు 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందని,ఉదయం 11:30 గంటలకు శ్రీ రామ రక్షా స్తోత్ర పారాయణం ఉంటుందన్నారు.ఉదయం 12:00 గంటలకు శ్రీరామ జయరామ జయజయరామ అనే తారక మంత్ర జపం,శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నందు అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తులు ఎల్ఈడి స్క్రీన్ లైవ్లో వీక్షించడం కోసం ప్రత్యేకంగా తెరలు ఏర్పాట్లు చేశామన్నారు.భక్తులు పూజల కోసం దీపారాధన సామాగ్రిని తమ వెంట తెచ్చుకోవాలన్నారు. భక్తులందరూ సాంప్రదాయ వస్త్ర ధారణలో అనగా మహిళలు కాషాయ చీరలో, పురుషులు తెల్లటి ధోతి లేదా పంచె, షర్ట్, ఉత్తరీయంతో రావాలని కోరారు. భక్తులకు పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందిస్తామని తెలిపారు. దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చైర్మన్ చెరుపల్లి శ్రీధర్ తెలిపారు. లడక బజారులో భక్తుల కోసం తగు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు కోలాటాలు, భక్తి రస పాటలు ఉంటాయని తెలిపారు. అయోధ్యలోని శ్రీరాములు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షిందటాని కి ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించనున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలి

టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు

యుటిఎఫ్ మధిర మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఏ.వినోద రావు ఇ.వీరయ్య లు ఎన్నిక

మధిర ఆర్.సి, జనవరి 21 (జనంసాక్షి): మధిరలో ఆదివారం తేళ్ల వసంతయ్య స్కూల్లో జరిగిన యుటిఎఫ్ సమావేశంలో యుటిఎఫ్ మధిర మండల అధ్యక్ష కార్యదర్శులుగా వినోద రావు వీరయ్యలను ఎన్నుకొన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులలో ఉన్న ఆటంకాలను పరిష్కరించి వెంటనే పదోన్నతులు,బదిలీలు నిర్వహించాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టి.వి.యం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శ్రీమతి దండేల రాణి సభావేదిక నందు ఏ. వినోద్ రావు అధ్యక్షతన మధిర మండల మహాసభ జరిగింది.. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కోర్టులో ఉన్న సమస్యను పరిష్కారం చేసి నిలిచిపోయిన పదోన్నతులను వెంటనే చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, పాత పెన్షన్ విధానం అమలు కోసం ఉత్తర్వులు ఇవ్వాలని, పిఎఫ్ఆర్డిఏ బిల్లు రద్దు చేసి దేశవ్యాప్తంగా పాత పెన్షన్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సర్వశిక్ష ,జేజీబీవీ, గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు వేతనాలను వెంటనే చెల్లించాలని, వీరందరికీ మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించుటకు తగు చర్యలు తీసుకోవాలని, భోజన రేట్లు పెంచి, బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. 317 జీవో అమలు వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, స్పౌజ్ బదిలీలు చేపట్టాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పాఠశాలలో ఖాళీల భర్తీకి మెగా డిఎస్సీ నిర్వహించాలని కోరారు.అనంతరం మధిర మండల ప్రధాన కార్యదర్శి షేక్ నాగూర్ వలి మహాసభకు సంబంధించిన కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. కోశాధికారి లాల్ అహ్మద్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు.మహాసభల ప్రారంభానికి ముందుగ ఎస్టి ఎఫ్ఐ పథకాన్ని ఎం కస్తూరి భాయి, టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు ఆర్.లక్ష్మణరావు లు ఆవిష్కరించారు. ఈ మహాసభలో పదోన్నతి పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఏ. రాంబాబు ను సత్కరించనైనది. అనంతరం 2024-25 సంవత్సరానికి గాను నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఎన్నికల అధికారిగా జి. రామకృష్ణ వ్యవహరించారు.ఈ మహాసభలో జిల్లా కోశాధికారి వి.రాంబాబు, జిల్లా కార్యదర్శులు షేక్ రంజాన్, షేక్ నాగూర్ వలి, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు బి. నాగరాజు, జి.రామకృష్ణ, టి ఎస్ యు టి ఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి తాళ్ళూరి ఆంజనేయులు, ఆల్ పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి మీరాఖాన్, మధిర మండల పూర్వ అధ్యక్షులు బి.వి.రాజేశ్వరరావు, పెన్షనర్స్, మధిర గురుకుల పాఠశాలల రాష్ట్ర,జిల్లా బాధ్యులు స్వర్ణలత, రఫీ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, గురుకుల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కు

మంత్రి పొంగులేటి హితవు

ఖమ్మంటౌన్,జనవరి 21 (జనంసాక్షి): ఖమ్మం ఐ డి ఓ సి కలెక్టరేట్ లో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కు మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలవడానికి వచ్చిన వారిని "పే బ్యాక్ టు సొసైటీ" తరపున సన్మానించి డా బి ఆర్ అంబేద్కర్ మేమేంటోని అందజేస్తున్న సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు, డా.ఎస్ వెంకటేశ్వర్లు, కే యు వరంగల్ , చింతమాల నాగేశ్వరావు డిఈ, రాధాకృష్ణ రవీందర్లు అంబేద్కర్ ఆశయాలను విజ్ఞాన కేంద్రాలను నియోజకవర్గంలో నిర్మించి నిరుద్యోగ పేద యువతకు అవకాశాలు కల్పించి ఆదర్శ ఎమ్ ఎల్ ఏ గా నిలవాలని కోరినారు. వారు దానికి సానుకూలంగాఅదే మా మొదటి లక్ష్యం తో పాటు వైద్యం లోను పేదలకు అందరికి అందేలా చేస్తామని తెలియజేశారు.

అంకుర వికాసం..ఉపాధికి ఊతం!

భారత ఆర్థిక వ్యవస్థకు అంకుర సంస్థలు కొత్త ఊపు తెస్తున్నాయి. అంకురాల రూపంలో నవీకరణను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం 2016 జనవరి 16న 'స్టార్టప్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఒడుదొడుకులను తట్టుకొని ముందుకు సాగేలా వాటి వ్యవస్థాపకులను ప్రోత్సహించడం అవసరం. యువ జనాభా అధికంగా ఉన్న భారతదేశ ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో అంకుర సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. వాటికి రూ.10 లక్షల నుంచి కోటి రూపాయల వరకు బ్యాంకు రుణాలను అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్టాండప్ ఇండియా కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. దీని ద్వారా పరిశ్రమలు- అంతర్గత వాణిజ్య అభివృద్ధి విభాగం (డీపీఐఐటీ) గుర్తింపు పొందిన అంకుర సంస్థలకు పన్ను రాయితీలు, ఆర్థిక సహాయంతో పాటు మేధాహక్కులూ వేగంగా మంజూరు అవుతున్నాయి.

యూనికార్న్‌లుగా తీర్చిదిద్దాలని...

ఏటా జనవరి 16వ తేదీని జాతీయ అంకుర సంస్థల దినోత్సవంగా జరపాలని ప్రధాని నరేంద్ర మోదీ 2021లో నిర్ణయించారు. స్టార్టప్‌ల వ్యవస్థాపక సామర్థ్యాన్ని గుర్తించి, గౌరవించి, ప్రోత్సహించాలన్నదే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశం. దేశంలో అంకుర సంస్థలు అభివృద్ధి చెందే వాతావరణాన్ని సృష్టించడానికి ఈ దినోత్సవం అంకితమవుతోంది. అంకురాల వ్యవస్థాపకులు పరస్పరం అనుభవాలను, అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు తమకు ఎదురవుతున్న సమస్యలపై చర్చించి, పరిష్కారం కోసం ఉమ్మడిగా కృషి చేయడానికి ఈ సందర్భంగా వేదిక కల్పిస్తున్నారు. 'ఆత్మనిర్భర్ భారత్' పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం దేశంలోని అంకుర సంస్థలను ప్రోత్సహిస్తోంది. నేడు ప్రపంచంలో అంకురాల సంఖ్యలో భారత్ మూడో స్థానాన్ని ఆక్రమిస్తోంది. 2023 అక్టోబరు నాటికి దేశంలోని 763 జిల్లాల్లో డీపీఐఐటీ గుర్తింపు పొందిన 1,12,718 అంకురాలు వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ప్రపంచంలో నవీకరణ, నాణ్యత పరంగా చూస్తే మన స్టార్టప్‌లు రెండో స్థానంలో నిలుస్తున్నాయి. 100 కోట్ల డాలర్ల విలువ సాధించిన అంకురాలను యూనికార్న్‌లుగా వ్యవహరిస్తారు. అలాంటివి భారత్‌లో 110 వరకు ఉన్నాయి. అమెరికా, చైనాల తరవాత ఇంత పెద్ద సంఖ్యలో యూనికార్న్‌లు ఉన్నది భారత్‌లోనే. ఒక్క 2022లోనే భారత్‌లో 42 టెక్నాలజీ అంకురాలు ఉద్భవించాయి. ప్రభుత్వ వెన్నుదన్నుతో ఇవి సాధిస్తున్న విజయాలు ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. దేశంలో 2016 నాటికి కేవలం 452 అంకుర సంస్థలే ఉండేవి. 2022కల్లా వాటి సంఖ్య 84,012కు, 2023లో 1,12,718కి పెరిగింది. 2022-23లో డీపీఐఐటీ గుర్తింపు పొందిన 84,012 అంకుర సంస్థలు ప్రత్యక్షంగా తొమ్మిది లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించాయని ఆర్థిక సర్వే వెల్లడించింది. 2022లో మహారాష్ట్రలో అత్యధికంగా 4,801 అంకుర సంస్థలు నమోదయ్యాయి. తదుపరి రెండు, మూడు స్థానాలను ఉత్తర్‌ప్రదేశ్ (2,572), దిల్లీ (2,567) ఆక్రమించాయి. ఆ తరవాత ఎక్కువ అంకుర సంస్థలు ఉన్నది కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లోనే. ప్రధాన ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల్లో 91.5శాతాన్ని కృత్రిమ మేధ (ఏఐ), మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్) సాంకేతికతలతో నడిచే సంస్థల్లోనే కేంద్రీకరిస్తున్నారు. 2023 నుంచి 2028 వరకు ప్రపంచ ఏఐ మార్కెట్ ఏటా 23శాతం చక్రీయ వార్షిక వృద్ధిరేటు సాధిస్తుందని అంచనా. భవిష్యత్తు ఏఐ, ఎంఎల్ రంగాల్లోని అంకుర సంస్థలదేనని నిపుణులు చెబుతున్నారు. కొవిడ్, అనంతర కాలంలో చాలా అంకుర సంస్థలు మూతపడ్డాయి. ఇది కొత్త అంకురాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసింది. డిజిటలీకరణ వేగం పుంజుకోవడం, సరఫరా గొలుసుల విచ్ఛిన్నం, పెట్టుబడుల కొరత, నగదు లభ్యత తగ్గడం, కొత్త నైపుణ్యాలు కలిగిన సిబ్బందిని నియమించుకోవాల్సిరావడం, ఉన్న సిబ్బందిని నిలబెట్టుకోవడం, ఆధునిక మార్కెటింగ్ వ్యూహాలను అందిపుచ్చుకోవడం, నియమ నిబంధనల బరువు... వంటివి అంకుర సంస్థలకు సవాళ్లుగా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో కొత్త అంకురాల్లో 90శాతం విఫలమవుతున్నాయి. ఉత్పత్తులు, సేవలను సరిగ్గా మార్కెట్ చేసుకోలేకపోవడం, లాభాలు తగ్గిపోవడం, చేతిలో నగదు నిల్వలు లేకపోవడం వంటివి ఇందుకు ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. అంకుర సంస్థలకు 2022లో 1,560 కోట్ల డాలర్ల మలిదశ నిధులు అందాయి. నిరుడు మాత్రం అవి 420 కోట్ల డాలర్లకే పరిమితమయ్యాయి. అయితే కృత్రిమమేధ, డీప్‌టెక్, అంతరిక్ష, వాతావరణ మార్పుల నిరోధక పరిజ్ఞానాలకు సంబంధించిన స్టార్టప్‌లకు మాత్రం నిధులు పెద్దయెత్తున ప్రవహిస్తున్నాయని ట్రాక్ ఎక్స్‌ఎన్ సంస్థ తెలిపింది. 2022లో ప్రపంచవ్యాప్తంగా వెంచర్ పెట్టుబడిదారులు 44,500 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టారు. 2021లో భారతీయ అంకుర సంస్థలు 4,200 కోట్ల డాలర్ల వెంచర్ పెట్టుబడులను సంపాదించగలిగాయి. అంతకుముందు ఏడాదిలో అవి కేవలం 1,150 కోట్ల డాలర్ల నిధులనే సాధించాయి. భారతీయ అంకుర సంస్థలు 2030కల్లా స్థూలదేశీయోత్పత్తికి అదనంగా పది శాతం వరకు వాటా సమకూరుస్తాయని అంచనా. అయితే, ప్రస్తుతం అంకుర సంస్థలు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నాయి. 2022లో 2,500 కోట్ల డాలర్ల పెట్టుబడులు సాధించిన మన అంకుర సంస్థలు- 2023లో మాత్రం సుమారు 700కోట్ల డాలర్ల నిధులనే రాబట్టుకోగలిగాయి. ఇది 72శాతం తగ్గుదల. గత అయిదేళ్లలో ఇదే అతి తక్కువ పెట్టుబడుల ప్రవాహం.

వెన్నుతట్టి ప్రోత్సహిస్తే...

అంకుర సంస్థల వ్యవస్థాపకులు తమ నిర్వహణ సామర్థ్యాన్ని, లాభాలను పెంపొందించుకోవడం ద్వారా కొత్త పెట్టుబడులను ఆకర్షించాలి. ప్రభుత్వం పన్ను విరామాలను ప్రకటించి, ఆర్థిక సహాయం చేయడం ద్వారా అంకురాలకు ఊతమివ్వాలి. అధునాతన సాంకేతికతలతో విజయవంతంగా స్టార్టప్‌లను, యూనికార్న్‌లను నడుపుతున్న వ్యవస్థాపకులకు జాతీయ అంకుర సంస్థల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం అదనపు ప్రోత్సాహకాలను ప్రకటించాలి. యువతరాన్ని ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చే వాతావరణాన్ని ప్రభుత్వం సృష్టించాలి.

ఈ-కామర్స్‌లో అవకాశాలు

స్కైక్వెస్ట్ సంస్థ నివేదిక ప్రకారం, 2028 నాటికి అంతర్జాతీయ ఈ-కామర్స్ విక్రయాలు 58 లక్షల కోట్ల డాలర్లను మించనున్నాయి. కొవిడ్-19 ఉద్ధృతి తరవాత ప్రపంచవ్యాప్తంగా ఈ-కామర్స్ విజృంభిస్తోంది. ఈ రంగంలో నవకల్పనలను చేయగల అంకుర సంస్థల భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉంటుందన్న విశ్వాసం మార్కెట్ వర్గాలలో వ్యక్తమవుతోంది. అయితే, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నందువల్ల 2024లో అంకురాలకు పెట్టుబడులు అంత తేలిగ్గా లభ్యంకాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఫిబ్రవరి నుంచి టాటా వాహన ధరలు పెంపు

దిల్లీ జనం సాక్షి:

ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ వాహన ధరల పెంపునకు సిద్ధమైంది. ప్యాసింజర్, విద్యుత్ వాహన ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. ఎక్స్‌షోరూం ధరలపై 0.7శాతం వరకు పెంపు ఉంటుందని పేర్కొంది. కొత్త ధరలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. నిర్వహణ వ్యయాలు, ముడి సరకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాటా మోటార్స్ ఆ ప్రకటనలో వివరించింది. ప్రస్తుతం పంచ్, నెక్సాన్, హారియర్ సహా పలు రకాల కార్లను విక్రయిస్తోంది. నూతన సంవత్సరంలో వాహన ధరల్ని పెంచనున్నట్లు ఇప్పటికే అనేక సంస్థలు ప్రకటించిన విషయం తెలిసిందే.

ఐటీలో హైదరాబాద్‌దే అగ్రస్థానం

రాయదుర్గం జనం సాక్షి:

దేశంలోనే ఐటీ రంగంలో హైదరాబాద్ అగ్రగామి అని.. ఐటీతో పాటు వివిధ రంగాల పరిశ్రమలకు కార్యాలయ స్థలాలను సమకూర్చే ఐస్ప్రైట్ సంస్థ వ్యవస్థాపకులు సుందరి పాటిబండ్ల, శ్రీని తీర్థాల పేర్కొన్నారు. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలోని ఆరో ఆర్బిట్ ఐటీ భవనంలో అయిదంతస్తుల్లో ఆ సంస్థ సరికొత్తగా తీర్చిదిద్దిన కార్యాలయాల కేంద్రాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరిరువురు మాట్లాడుతూ 'అమెరికా, ఇంగ్లండ్‌లలోని ఆర్థిక మాంద్యం భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపదు. ఆ దేశాల బహుళ జాతి సంస్థలు మానవ వనరులతోపాటు అన్ని సౌకర్యాలు అందుబాటు ధరలతో లభించే భారత్ వైపు చూస్తాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఐటీ మరింత వృద్ధి సాధిస్తుందనడంలో సందేహం లేదు. కొవిడ్ నేపథ్యంలో ఐటీ సంస్థలు ఇంటి నుంచి పనులు చేయించినా పరిస్థితులు చక్కబడడంతో తిరిగి కార్యాలయాల్లో ఉద్యోగులు కార్యకలాపాలు ప్రారంభించేలా చూస్తున్నాయి. ఈ క్రమంలో ఐటీ కార్యాలయాల స్థలాలకు గిరాకీ పెరిగింది. నగరంలో ఏటా ఐటీ సంస్థల కార్యాలయాల విస్తరణ రెట్టింపు అవుతోంది. కార్యాలయాల సాంద్రతలో బెంగళూరు ముందంజలో ఉన్నా.. కార్యాలయాల వినియోగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానమ'ని అన్నారు. '2017లో నగరంలో 11వేల చదరపు అడుగులతో ఐస్ప్రైట్ సంస్థ ప్రారంభించాం. నేడు పదిలక్షల చదరపు అడుగులు అధిగమించింది. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, విజయవాడ, చెన్నై, పుణెల్లో కేంద్రాలున్నాయి. దిల్లీ, నోయిడా, ముంబయి, కోల్‌కతా, అహ్మదాబాద్‌లకూ విస్తరించనున్నాం. రాయదుర్గంలో కొత్తగా 2.5 లక్షల చదరపు అడుగుల్లో అయిదంతస్తుల్లో, 4 వేల సీట్లతో కేంద్రాన్ని ప్రారంభించాం. అందులో ఇప్పటికే 60 శాతం స్థలంలో కార్యాలయాలు వచ్చాయి. ఈ ఏడాది చివరినాటికి 50 కేంద్రాలు, 20 లక్షల చదరపు అడుగులకు చేరుకోవడమే మా లక్ష్యం. ఇప్పటి వరకు రూ.100 కోట్లు పెట్టుబడిగా పెట్టాం. మరో రూ.200 కోట్ల పెట్టుబడులతో వ్యాపారాన్ని విస్తరిస్తున్నాం. కనీసం 50 మంది ఉద్యోగులున్న సంస్థలకు కార్యాలయాలు అందజేస్తాం. 5 శాతం అంకుర సంస్థలకు అందజేస్తాం. వివిధ దేశాలకు చెందిన బహుళ జాతి సంస్థలూ తమ కేంద్రాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేశాయ'ని తెలిపారు.

'ఎక్స్'లో ఆడియో, వీడియో కాల్స్

ప్రీమియం వినియోగదార్లకే

ఎలాన్ మస్క్ నేతృత్వంలోని సోషల్ మీడియా సంస్థ 'ఎక్స్' కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఆండ్రాయిడ్ యూజర్లకు యాప్ ద్వారా నేరుగా ఆడియో, వీడియో కాల్స్ చేసుకొనే సదుపాయం కల్పించింది. యాప్‌ను అప్‌డేట్ చేసుకుంటే చాలాఉ ఈ ఫీచరు అందుబాటులోకి వస్తుంది. 'ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం 'ఎక్స్'లో ఆడియో, వీడియో కాల్స్ ఫీచర్ అందుబాటులోకి వస్తోంది. యాప్‌ను అప్‌డేట్ చేసి ఫీచర్‌ను వినియోగించుకోండి' అంటూ ఎక్స్ ఇంజినీర్ ఎన్రిక్ 'ఎక్స్' ద్వారా తెలిపారు. ఆడియో, వీడియో కాల్స్ సదుపాయం ప్రీమియం యూజర్లకు మాత్రమే అందుబాటులోకి వచ్చింది. దీన్ని వినియోగించాలంటే 'ఎక్స్' యాప్‌లో 'సెట్టింగ్స్'లోకి వెళ్లి 'ప్రైవసీ అండ్ సేఫ్టీ' ఆప్షన్‌పై క్లిక్ చేసి 'డైరెక్ట్ మెసేజెస్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అందులో మూడు రకాల ఆప్షన్లు కనిపిస్తాయి. మిమ్మల్ని అనుసరిస్తున్నవారు, మీరు అనుసరిస్తున్న, వెరిఫైడ్ యూజర్లు.. వీటిలో మీకు నచ్చిన ఆప్షన్లు ఎంచుకోవచ్చు. ఇప్పటికే కొందరు యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి వచ్చిందని 'ఎక్స్' వేదికగా పోస్టులు పెడుతున్నారు.

2024 జేఈఈ మెయిన్ పేపర్ 2 అడ్మిట్ కార్డులు విడుదల..

జేఈఈ మెయిన్ సెషన్ -1 పరీక్షలకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే అడ్వాన్స్ సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను విడుదల చేసిన అధికారులు.. తాజాగా పేపర్-2 పరీక్షకు అడ్మిట్ కార్డుల్ని విడుదల చేశారు. బీఆర్క్, బీ ప్లానింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ అడ్మిట్ కార్డుల్ని ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ఎంటర్ చేసి సబ్‌మిట్ చేయడం ద్వారా అడ్మిట్‌కార్డుల్ని పొందొచ్చు. పేపర్ -1కు సంబంధించిన అడ్మిట్ కార్డులు ఇంకా విడుదల కావాల్సి ఉంది. దేశవ్యాప్తంగా జనవరి 24, 27, 29, 30, 31, ఫిబ్రవరి 1 తేదీల్లో జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. గతేడాది కన్నా ఈసారి రికార్డు స్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. దేశంలో దాదాపు 12.30లక్షల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 2.5లక్షల మందికి పైగా ఉన్నారు. దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు జేఈఈ మెయిన్ ర్యాంకులనే ప్రామాణికంగా తీసుకుంటారు.

ఈ షేర్లు దూసుకెళ్లాయ్..!

దిల్లీ జనం సాక్షి:

దేశం మొత్తం ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్న అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో, కొన్ని షేర్లు ఈ నెలలో దూసుకెళ్లాయి. రామ మందిరంతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధమున్న షేర్లు కావడంతో వీటికి రెక్కలొచ్చాయి. పర్యాటకం, ప్రయాణ సంబంధిత కంపెనీలైన ఇండిగో, స్పైస్‌జెట్, ఇండియన్ హోటల్స్ వంటి షేర్లకు కూడా ఈ పరిణామం మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరో విశేషం ఏమిటంటే.. నిఫ్టీ జీవన కాల గరిష్ఠ స్థాయి 22124 పాయింట్లు కావడం. అంటే రామ మందిరం ప్రారంభోత్సవం జరగబోతున్న 22.1.24. ఇది కాకతాళీయమైనా మార్కెట్లో దీని గురించి చర్చ జరుగుతోంది.

తరాలు మారిపోయాయి..

క్యూట్ వీడియోను షేర్ చేసిన మహీంద్రా



సెల్‌ఫోన్ మన జీవితంలో విడదీయలేని భాగమైంది. అది లేకుండా పూట గడవదు. ఇక చిన్నారులకు ఫోనే లోకంగా మారిందనడంలో ఆశ్చర్యం లేదు. దీన్ని ప్రతిబింబించేలా ఉన్న ఓ వీడియోను ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా 'ఎక్స్'లో షేర్ చేశారు. ఓ తల్లి తన బిడ్డ తినేందుకు ప్లేట్లో బజ్జీ వంటి తినుబండారాన్ని పెట్టింది. కానీ, ఆ చిన్నారి దాన్ని ఫోన్‌గా భ్రమించింది. తీసుకొని చెవి దగ్గర పెట్టుకుంది. ఈ క్యూట్ వీడియోపై స్పందించిన మహీంద్రా.. "మానవ జాతి బాగా మారిపోయింది. ఇది నిజం. ప్రస్తుతం ఆ చిన్నారికి ఫోన్ కావాలి. ఆ తర్వాతే రోటీ, దుస్తులు, ఇల్లు" అంటూ పోస్టు చేశారు. దీనిపై స్పందించిన నెటిజన్లు కామెంట్ల రూపంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

'యే దిల్ మాంగే మోర్'.. 'ట్వెల్త్ ఫెయిల్'పై ఆనంద్ మహీంద్రా రివ్యూ

వైరల్‌గా మారిన ఈ వీడియో చాలా మందిని ఆలోచింపజేస్తోంది. పసిప్రాయం నుంచే పిల్లలకు సెల్‌ఫోన్ అలవాటవుతోంది. ఇది వారికి ఎంతో హానికరమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. 2020లో 'ప్యూ రీసెర్చ్' సర్వే ప్రకారం.. 60 శాతం మంది చిన్నారులు ఐదేళ్ల వయసు కంటే ముందే స్మార్ట్‌ఫోన్ల బారిన పడుతున్నారు. నిత్యం వీటిని వినియోగించడంతో వారి ప్రవర్తనలో అసాధారణ మార్పులు వస్తున్నట్లు వెల్లడించారు.

జాతీయం అంతర్జాతీయం

ప్రాణప్రతిష్ఠ రోజున సెలవుపై వెనక్కి తగ్గిన ఎయిమ్స్!

రామమందిరం ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం ఒకపూట సెలవు ఇచ్చే అంశంపై దిల్లీలోని ఎయిమ్స్ వెనక్కి తగ్గింది. అపాయింట్‌మెంట్‌లకు అనుగుణంగా ఓపీ విభాగం తెరిచే ఉంచుతామని ప్రకటించింది. రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. అన్ని కీలక విభాగాల సేవలు కూడా యథావిధిగా పనిచేస్తాయని వెల్లడించింది. అయోధ్య రామమందిరంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నేపథ్యంలో దేశవ్యాప్తంగా రామభక్తులు సంబరాలు చేసుకుంటున్నారు. పలు రాష్ట్రాలతోపాటు అనేక సంస్థలు సెలవు ప్రకటించాయి. ఈ క్రమంలోనే దిల్లీలోని ఎయిమ్స్ ఒకపూట (మధ్యాహ్నం 2.30 వరకు) సెలవు ప్రకటించింది. దీనిపై విపక్షాల నుంచి వ్యతిరేకత వచ్చింది. ఎయిమ్స్ నిర్ణయంతో ఆరోగ్య సేవలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ శివసేన, తృణమూల్ కాంగ్రెస్ సహా పలువురు నేతలు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేశారు. ఈ నేపథ్యంలోనే నిర్ణయాన్ని పునఃసమీక్షించుకున్న ఎయిమ్స్.. సోమవారం అన్ని సేవలను యథావిధిగా కొనసాగిస్తామని ప్రకటించింది.

మాల్దీవుల నిర్వాకం.. ఓ నిండు ప్రాణం బలి!

మాలె జనం సాక్షి:

అధ్యక్షుడు మహమ్మద్ మయిజ్జు నేతృత్వంలోని మాల్దీవుల ప్రభుత్వం చేసిన నిర్వాకం ఓ బాలుడి ప్రాణాల్ని బలిగొంది. అక్కడి మీడియా కథనాల ప్రకారం.. తీవ్ర అస్వస్థతకు గురైన 14 ఏళ్ల బాలుణ్ని భారత్‌కు చెందిన డోర్నియర్ విమానంలో తరలించేందుకు అక్కడి ప్రభుత్వ వర్గాల నుంచి సమయానికి అనుమతులు రాలేదు. ఫలితంగా సకాలంలో చికిత్స అందక బాలుడు మృతిచెందాడు. విల్మింగ్టన్ అనే దీవిలో బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న ఓ బాలుడికి జనవరి 17వ తేదీ సాయంత్రం స్ట్రోక్ వచ్చింది. స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా.. తక్షణమే రాజధాని మాలెకు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో ఎయిర్ అంబులెన్స్ కోసం అతని తల్లిదండ్రులు ప్రభుత్వ వర్గాలకు విజ్ఞప్తి చేశారు. మర్నాడు ఉదయం వరకు తమ ఆవేదన పట్టించుకున్నవారే లేరని బాలుడి తండ్రి వాపోయాడు. ఎట్టకేలకు ఆ దేశ వైమానిక దళం స్పందించి బాలుణ్ని మాలెకు తీసుకెళ్లింది. అప్పటికే 16 గంటల జాప్యం కారణంగా చికిత్సకు అవసరమైన కీలక సమయం ఆవిరైపోయింది. ఐసీయూలో చేర్చి చికిత్స అందించినప్పటికీ.. ప్రయోజనం లేకుండా పోయింది. అత్యవసర సమయాల్లో తరలింపు ప్రక్రియను మాల్దీవుల ప్రభుత్వం 'ఆసంధ కంపెనీ లిమిటెడ్'కు అప్పగించింది. తాజా ఘటనపై వారి వాదన మాత్రం భిన్నంగా ఉంది. సమాచారం అందిన వెంటనే బాధితుణ్ని తీసుకెళ్లేందుకు ప్రయత్నించామని తెలిపింది. విమానంలో తలెత్తిన సాంకేతిక లోపం వల్ల ఆలస్యమైందని వివరణ ఇచ్చింది. ఐసీయూలో అత్యవసర చికిత్స అందించినప్పటికీ.. ప్రయోజనం లేకుండా పోయిందని పేర్కొంది. ఈ సున్నితమైన విషయాన్ని అర్థం చేసుకోవాలని.. ఎలాంటి అవాస్తవాలను నమ్మొద్దని ప్రకటన విడుదల చేసింది. మాల్దీవుల్లో అత్యవసర సమయాల్లో బాధితులను తరలించేందుకు భారత విమానాన్ని ఉపయోగిస్తుంటారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య

తీవ్ర విభేదాలు నెలకొన్న వేళ దాన్ని ఉపయోగించడానికి ప్రభుత్వం నిరాకరించడం వల్లే జాప్యం జరిగిందనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. దీనిపై మాల్దీవుల ఎంపీ మీకైల్ నసీమ్ స్పందిస్తూ.. "భారతదేశంపై అధ్యక్షుడికి ఉన్న శత్రుత్వం కోసం ప్రజల జీవితాలను పణంగా పెట్టాల్సిన అవసరం లేదు" అని వ్యాఖ్యానించారు.

ఉత్తర భారత్‌లో తొలిసారి
చేతులను అమర్చిన 'అమృత' వైద్యులు

చండీగఢ్ జనం సాక్షి:

హరియాణాలోని 'అమృత ఆసుపత్రి' వైద్య బృందం అరుదైన ఘనత సాధించింది. చేతులు కోల్పోయిన ఇద్దరు వ్యక్తుల జీవితాల్లో ఆశలు నింపింది. వారికి చేతులను అమర్చింది. ఉత్తర భారత్‌లో తొలిసారి శస్త్రచికిత్స చేసి చేతులను అమర్చిన ఆసుపత్రిగా నిలిచింది. దిల్లీకి చెందిన గౌతమ్ తయల్ (64) కొన్నేళ్ల క్రితం జరిగిన ప్రమాదంలో ఎడమ చేతిని కోల్పోయారు. పదేళ్ల కిందట ఆయనకు కిడ్నీ మార్పిడి జరిగింది. ఇటీవల బ్రెయిన్ డెడ్‌తో మరణించిన 40 ఏళ్ల వ్యక్తి చేతిని వైద్యులు గౌతమ్‌కు విజయవంతంగా అమర్చారు. ప్రస్తుతం అతడు వేళ్లను కదిలించగలుగుతున్నాడని వైద్యులు పేర్కొన్నారు. త్వరలో డిశ్చార్జ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. దీంతో దేశంలో కిడ్నీ, చేతిని మార్పించుకొన్న తొలి వ్యక్తిగా రికార్డు సృష్టించాడు. ఇక ప్రపంచంలో ఈ తరహా శస్త్రచికిత్సలు చేయించుకొన్న రెండో వ్యక్తీ ఆయనే. మరోవైపు.. మూడేళ్ల క్రితం రైలు ప్రమాదంలో రెండు చేతులను కోల్పోయిన దేవాన్ష్ గుప్తా (19)కి ఈ ఆసుపత్రి వైద్య బృందం చేతులను అమర్చింది. బ్రెయిన్ డెడ్‌తో మరణించిన 33 ఏళ్ల వ్యక్తికి చెందిన చేతులను సేకరించారు. గతేడాది డిసెంబరులో నిర్వహించిన ఈ రెండు శస్త్రచికిత్సలను 17 గంటల్లో పూర్తి చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
22.01.2024

ఏడాది బాబుకి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బర్పతి సంపత్ కుమారుడు శివ కుమార్ (1) సంవత్సర బాబు కి కంటికి సంబందించిన సమస్య ఉండగా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కి తెలియజేయగా హైద రాబాద్ బంజారాహిల్స్ లోని ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి బాలుడికి ఉచిత కంటి ఆపరేషన్ అందించారు. ఉచిత వైద్యం అందించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బీఎల్ఓల పనితీరు పరిశీలన..

గోదావరిఖని, జనవరి 21, (జనంసాక్షి):స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాలకుర్తి మండలంలోని లక్ష్మంపూర్, కుక్కల గూడూర్ తో పాటుగా అంతర్గాం మండలంలోని మూర్మోర్, పెద్దంపేట్ గ్రామాలలో ఆదివారం పర్యటించి ప్రత్యేక ఓటర్ ల నమోదు కార్యక్రమం, బిఎల్ఓల పనితీరు పరిశీలన.

ఎండపల్లి శోభయాత్రలో ఎస్. కుమార్

గోదావరిఖని, జనవరి 21, (జనంసాక్షి):
ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలంలో నిర్వహించిన శోభయంత్రలో పాల్గొన్న బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్. కుమార్ పాల్గొన్నారు.ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ సత్యం, రాష్ట్ర యువమోర్చ నాయకులు మంచే రాజేష్,కొత్తపేట గ్రామ సర్పంచ్ రాంబాబు , ఎండపల్లి మండల అధ్యక్షులు హన్మంతరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఆరా..

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్..

గోదావరిఖని, జనవరి 21, (జనంసాక్షి):
రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అమృత్ 2.ా స్కీమ్ లో 250 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల పురోగతిపై ఏడీఎంఏ జాన్ శాంసన్ తో చర్చించిన రామగుండం ఎమ్మేల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్.అనంతరం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి 50 కోట్ల రూపాయల నిధులను వెంటనే మంజూరు చేయాలని ఎమ్మేల్యే రాజ్ ఠాకూర్ కోరారు.

బీఆర్ఎస్‌ది ముగిసిన అధ్యాయం

కేంద్రంలో కూడా ప్రజాపాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
అభివృద్ధి చేయకుండా బిజెపి నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారు
కరెంట్ బిల్లులపై కేటిఆర్ వ్యాఖ్యలు సరికాదు : నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, జనవరి 21 (జనంసాక్షి) కాంగ్రెస్ సర్కార్ ఏర్పడక ముందే ప్రజలకు స్పష్టంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వంద రోజులలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఓట్లు అడిగిందని ప్రభుత్వం ఏర్పడి నలభై అయిదు రోజులు కూడా కాలేదు కేటిఆర్ కరెంట్ బిల్లులు కట్టకండి బిల్లులు సోనియా గాంధీకి పంపండి అని మాట్లాడిన మాటలను నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా కేటిఆర్ కు పొగరు తగ్గలేదని, గంగుల కమలాకర్ ఇంకా పగటి కలలు కంటున్నట్టున్నాడని బిఆర్ఎస్ పార్టీ ది ఇక ముగిసిన అధ్యాయమే అని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలువ బోతుందని కేంద్రంలో కూడా ప్రజా పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. సర్క్యూట్ గెస్ట్ హౌజ్ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతోందని గత పది సంవత్సరాలుగా గంగుల ఇష్టారాజ్యంగా వ్యవహరించాడని నిబం ధనలకు విరుద్ధంగా పని చేసిన అధికారులు, కాంట్రాక్టర్లు బలికాక తప్పదని నరేందర్ రెడ్డి అన్నారు. ఇక్కడి ప్రజల అవసరాలు అభివృద్ధి పై అవగాహన ఉన్న నాయకులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబులు మంత్రులుగా ఉన్నారని సీనియర్ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మంత్రి గా ఉన్నారని వీరి నాయకత్వంలో అభివృద్ధితో పాటు గతంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలను అమలు పరచడం ఖాయమని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలిచి తీరుతుందని నరేందర్ రెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ నాయకుల అండదండలతో కరీంనగర్ చుట్టూ భూములు కబ్జాలకు గురి అయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టి కబ్జాలకు పాల్పడ్డ వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టంగా కబ్జాలకు ఎవరు పాల్పడ్డా కేసులు ఎదుర్కోక తప్పదని చెప్పారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, అబ్దుల్ రెహమాన్, ముదిగంటి అనిల్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ముక్క భాస్కర్, జీడి రమేష్, ఆమెర్, మహమ్మద్ భారీ, బషీర్, కీర్తి కుమార్, సిరాజొద్దిన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై బురదజల్లేందుకు ఎమ్మెల్యే సంజయ్ ప్రయత్నం

హబ్సీపూర్ సర్పంచ్ జైలుకు వెళ్ళితే కాంగ్రెస్ ఏం సంబంధం..? ● ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం

జగిత్యాలప్రతినిధి(జనంసాక్షి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, జగిత్యాల రూరల్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జున్ను రాజేందర్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. హత్యానేరంపై జైలుకెళ్లిన హబ్సీపూర్ సర్పంచ్ ను స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించిన అనంతరం అధికార పార్టీ ప్రతినిధి నాయకుల ప్రోద్బలంతోనే హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డిని జైలుకు పంపించారనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాజకీయ కుట్రతో కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టించింది మీరు.. చల్ గల్ లొ కక్షగట్టి అక్రమంగా జున్ను రాజేందర్ పై కేసు పెట్టించారని, జాబితాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డిపై కక్షపూరితంగా అట్రాసిటీ కేసు పెట్టించింది. మీరేనంటూ జగిత్యాల బి ఆర్ఎ ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై విరుచుకుపడ్డారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఒకరిపై నిందలు వేసేముందు ఆలోచించి మాట్లాడాలి.. నాలుగు నెలల క్రితం జరిగిన కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయడం సరికాదన్నారు. హబ్సీపూర్ గ్రామంలో ఉన్నప్పటికి మారు రాజేశ్వర్‌రెడ్డి పారిపోయినట్లు చూపించారని, నాలుగు నెలల క్రితం జరిగిన సంఘటనలో హత్యానేరంపై రాజేశ్వర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి, జైలుకు పంపితే కాంగ్రెస్కు ఏం సంబంధమని నిలదీశారు. కేవలం కాంగ్రెస్ పార్టీపై బుర దజల్లేందుకే నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే సంజయ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే సంజయ్ నీ మంచి వైద్యుడికి చూపించాలని జున్ను రాజేందర్ బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు .గతంలో రాజకీయ కుట్రతో కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసులు పెట్టించింది ఎవరో జగిత్యాల ప్రజలకు తెలుసన్నారు. ఇకనైనా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్పై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నాలుగు దశాబ్దాలుగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఏ పార్టీ కార్యకర్తపై కూడా కక్ష కట్టలేదు. అదే నిజమైతే అన్ని పార్టీల కార్యకర్తలు జీవన్ రెడ్డి వెంటే ఉండేవారని అన్నారు. సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి వేధింపులతోనే తన కుమారుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంటే, కనీసం ఎలా జరిగింది అని ఎమ్మెల్యే పరామర్శించలేదని, నాకు కార్యకర్తలే ముఖ్యమన్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారని బాధితుడు మ్యాడం రవి వాపోయారు. నా కొడుకు ప్రాణం పోవడానికి కారణమే సర్పంచ్ అని స్పష్టం చేశారు. ఇప్పటికి రాత్రివేళ మా ఇంటి వద్ద బైక్ పై తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాధాకిషన్, నారాయణ రెడ్డి, ముస్కు దామోదర్‌రెడ్డి, గంగాధర్, ఎంపీటీసీ గంగన్న ,భూమారెడ్డి, శంకర్, శేఖర్ పాల్గొన్నారు.

అంతా నాఇష్టం!

- నేను చెప్పింది చేయాల్సిందే.. ఎంఈవో ఇష్టారాజ్యం
- వివాదాస్పదమవుతున్న బన్నాజీ వ్యవహారశైలి
- నిబంధనలకు విరుద్ధంగా తాత్కాలిక ఉద్యోగులకు ఆదేశాలు
- సీఆర్పీ వాహనాలపైనే పాఠశాలల పర్యటనలు
- స్టేషనరీ ఖర్చులు సైతం విడుదల చేయకపోవడంపై విమర్శలు
- ప్రశ్నిస్తే నోటీసులతో వేధింపులు
- ఇప్పటికే సక్రమంగా అందని వేతనాలు
- బాధ్యతలను నిర్వర్తించలేక సతమతమవుతున్న సీఆర్పీలు

ఎంఈవో బన్నాజీ

వేములవాడ(జనంసాక్షి): ఆయన మండలానికి పెద్దసారు.. వ్యవహార తీరులో మాత్రం విమర్శల పాలవుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టారీతిగా ఆదేశాలి స్తుండడంతో తమ విధులు నిర్వర్తించలేక తాత్కాలిక ఉద్యోగులు సతమతమవుతున్నారు. ఇదేమని ప్రశ్నించిన వారిని నోటీసుల పేరుతో వేధింపులకు గురిచేస్తారనే ఆరోపణలు వినిపిస్తుండగా. మిగతా వారు మిన్నకుండి పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ప్రజా పాలనకు సంబంధించి వేములవాడ గ్రామీణ మండలంలో దరఖాస్తుల స్వీకరణ బాధ్యతను మండల విద్యాధికారి బన్నాజికి అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ ఆదేశాలిచ్చారు. అయితే అందుకు విరుద్ధంగా ఎంఈవో తనకు కేటాయించిన విధులను సీఆర్పీలకే బదలాయించారనే విమర్శలు ఉన్నాయి. ఇలా తమ విధుల తోపాటు అదనపు బాధ్యతలు నిర్వర్తించాల్సి రావడంతో సతమతమవుతున్నారు. సీఆర్పీల విధులు తెలిపినప్పటికీ ఎంఈవో తన ప్రయోజనం కోసం అదనపు పని భారం మోపుతున్నారనే ఆరోపణలను ఎదు ర్కొంటున్నారు. పైగా కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ తాను అధికారి నంటూ, తనకు కేటాయించిన విధులు కూడా సీఆర్పీలే నిర్వహించాలంటూ ఒత్తిడి తెస్తుండడంతో వారు తమ బాధ్యతలకు న్యాయం చేయలేకపోతున్నారు. కాదని ఎవరైనా అడిగితే నోటీసులు ఇస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నా రని సీఆర్పీలు కుమిలిపోతున్నారు. అంతేకాకుండా తాను ఎక్కడికి వెళ్లాలన్నా సిఆర్పిలు బైక్ పై తీసుకెళ్లాల్సిందేనని హుకూం జారీ చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. బైక్ అందుబాటులో లేని సిఆర్పి లకు 'విధుల్లో నిర్లక్ష్యం' పేరిట నోటీసులు అందించిన దాఖలాలు అనేకం ఉన్నాయంటూ బాధితులు ఉదహరిస్తున్నారు. సదరు అధికారికి పాఠశాలల సందర్శనకోసం పాఠశాల గ్రాంట్, కాంప్లెక్స్ గ్రాంట్ తో పాటు ఎంఆర్సి నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ.. సిఆర్పిలే తనను తీసుకెళ్లాలంటూ హుకూం జారీ చేస్తుండడం విమర్శలకు తావిస్తున్నది. ఎంఆర్సి నిర్వహణకు నిధులు ప్రభుత్వం కేటాయిస్తున్నప్పటికీ కార్యాలయంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేని పరిస్థితి నెలకొంది. కార్యాలయంలో పాఠశాలలకు చేరాల్సిన సమాచారం కోసం ఇంటర్నెట్ కు తమ మొబైల్ వైఫై వాడుకోకతప్పడం లేదని, అవసరమైన జిరాక్సులకు సైతం తమ సొంత డబ్బులను ఖర్చు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందంటూ సీఆర్పీలు వాపోతున్నారు.అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వహణలో భాగంగా స్టేషనరీ ఖర్చుల కోసం ప్రతి పాఠశాలకు 500 రూపాయలను చెల్లించాలంటూ ప్రభుత్వం కేటాయించింది. వీటిని మండల విద్యాధికారి ఖాతాలో జమ చేయగా, డబ్బులను సదరు పాఠశాలలకు చెల్లించకుండా దుర్వినియోగపరచినట్లు పలువురు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. తన గురించి పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లినా తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ కిందిస్థాయి ఉద్యోగులను బెదిరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. సదరు సారు వ్యవహార తీరుపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలంటూ పలువురు కోరుతున్నారు.

రాములోరి విజయ యాత్ర

వేములవాడ(జనంసాక్షి):అఖండ భారతావని ఎదురు చూస్తున్న అద్భుత ఘట్టం 500 ఏళ్ల నాటి నిరీక్షణకు జరపబడుతున్న అయోధ్యలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో శ్రీ రామ జన్మభూమి తీర్థాక్షత్ర ట్రస్ట్ వేములవాడ , హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో అంగరంగ వైభవంగా శ్రీరాముని విజయ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య వక్త ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ సందీప్ మాట్లాడుతూ రాముడి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని 500 ఏండ్ల నిరీక్షణకు తెరపడుతున్న నేపథ్యంలో నేడు ప్రతి ఒక్క హిందువు తన ఇంట్లో రామజ్యోతి వెలిగించి ఆ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అలాగే ఎందరో ఆత్మబలిదానాలను గావించి తెచ్చుకున్న ఈ విజయంలో వారిని కూడా స్మరిస్తూ రేపటి కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు. అలాగే మొదటి , రెండోసారి కరసేవకులుగా వెళ్లిన ఘర్షకుర్తి వెంకన్న, కొండం పుల్లారెడ్డి ని సంఘ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, పలువురు వార్డ్ కౌన్సిలర్లు, ప్రజాప్రతితులు శ్రీ రామ జన్మభూమి తీర్థయాత్ర ట్రస్ట్ సభ్యులు, హిందూ ఉత్సవ సమితి , విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ప్రతి ఇంటా 5 జ్యోతులు వెలిగించండి

- ప్రతి ఒక్కరూ దీపావళి జరుపుకోవాలి
- ఆలయాలకు వచ్చే భక్తులను నిబంధనల పేరుతో ఇబ్బంది పెట్టొద్దు
- కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి బండి సంజయ్ విజ్ఞప్తి

కరీంనగర్ బ్యూరో, జనవరి 21 (జనంసాక్షి): భవ్యమైన దివ్యమైన అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నేడు సోమవారం సాయంత్రం తెలంగాణ ప్రజలంతా తమ తమ ఇండ్లలో ఐదు జ్యోతులు వెలిగించాలని జాతీయ ప్రధాన కార్యదర్శి , ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. శతాబ్దాల కల నెరవేరబోతున్న శుభ ఘడియలు ఆసన్నమైనందున హిందూ బంధువులంతా సోమవారం రోజు శ్రీరామచంద్రుడి విగ్రహ ప్రాణ ప్రతిష్టను వీక్షిస్తూ దీపావళి సంబురాలు జరుపుకోవాలని ఈ మహా పర్వదినం వేళ పెద్ద ఎత్తున ప్రజలు ఆలయాలను సందర్శించుకునేందుకు సిద్ధమైనందున దేవాలయాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఆలయాలను దర్శించుకునే ప్రజల కోసం ప్రభుత్వం కరెంట్, తాగునీటితోపాటు కనీస సౌకర్యాలు కల్పించాలని నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని ప్రభుత్వానికి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ విజ&ఖప్తి చేశారు.

అయోధ్య రామమందిర కార్యక్రమం ఎల్ ఈ డి స్క్రీన్పై ప్రత్యక్ష ప్రసారం

బిజేపి సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు.

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):ఈ నెల 22 వ తేదీన అయోధ్యలో అంగరంగా వైభవంగా శ్రీ బాల రాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమము జరుగుతున్న శుభ తరుణములో భక్తుల సౌకర్యార్థం ఎల్ ఈడి పెద్ద స్క్రీన్పై ప్రత్యక్షప్రసారాన్ని వీక్షించేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు పొల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ... కరీనగర్ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరలో గల ప్రసన్నాంజ నేయ ఆలయం వద్ద ఏర్పాట్లు చేస్తున్నామని అయోధ్యలో జరిగే శ్రీబాల రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అందరికి కనుల విందుగా ఉండేలా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వీక్షించేలా ఏర్పాట్లుచేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయంలో ఆధ్మాత్మిక పూజలు, భజనలు, హనుమాన్ చాలీసా పారాయణాలు చేస్తున్నామని తెలిపారు. ఇట్టి భగవత్ కార్యాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని వారు కోరారు.

మేమూ సాంప్రదాయాలను పాటిస్తున్నాం

మతాన్ని మేం పబ్లిసిటీ కోసం వాడుకోం. ప్రార్థనలు ఫలితాన్ని ఇస్తాయని మేం విశ్వసిస్తాం. అందువల్లే ఎవరూ అడగకముందే దేవాదాయశాఖ పరిధిలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఆదేశాలు జారీచేశాం. మతం, భక్తి విషయంలో ఎవరి ఉపన్యాసాలూ మాకు అవసరం లేదు. సిద్ధరామయ్య పేరులో రామ, నా పేరులో శివ ఉన్నాయి. మన సంప్రదాయాలు, ఆచారవ్యవహారాలేంతో మాకు తెలుసు. రాజకీయాల్లో ధర్మం ఉండాలి గానీ.. ధర్మంలో రాజకీయాలు ఉండొద్దు" అని శివకుమార్ వ్యాఖ్యానించారు. మరోవైపు, తుమకూరులో సీఎం సిద్ధరామయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. సోమవారం సెలవు లేదని తేల్చి చెప్పారు.

శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

అధికారులు తెలిపారు. ఆ తర్వాత నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ మార్కెట్‌లో రూ.41కోట్ల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

మూడు ఈశాన్య రాష్ట్రాల అవతరణదినోత్సం

రాష్ట్రం సరికొత్త అభివృద్ధి శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నా" అని ట్వీట్‌లో పేర్కొన్నారు. "ఈ ప్రత్యేకమైన రోజున త్రిపుర ప్రజల శ్రేయస్సు, సామరస్యాన్ని కోరుకుంటున్నా. ఘన చరిత్ర, వారసత్వాన్ని గుర్తు చేసుకునే ప్రత్యేకమైన రోజు ఇది" అని ప్రధాని తెలిపారు.జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపుర్‌లో ఘర్షణలను కట్టడి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే కొన్ని తిరుగుబాటు గ్రూపులతో శాంతి ఒప్పందాన్ని చేసుకున్నాయి. కానీ, మయన్మార్ సరిహద్దుల్లోని ప్రాంతాల్లో మాత్రం భద్రతా బలగాలు, పౌరులు లక్ష్యంగా దాడులు జరుగుతూనే ఉన్నాయి. మరోవైపు మణిపుర్ అంశంపై ప్రధాని మోదీ స్పందించకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఆయన మణిపుర్‌లో పర్యటించాలని డిమాండ్ చేస్తున్నాయి.

లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటేస్తే మూసీలో వేసినట్లే: కిషన్‌రెడ్డి

దేశంలో 4 కోట్ల ఇళ్లు నిర్మించామని, 1500కు పైగా పనికిరాని చట్టాలను రద్దు చేశామన్నారు. గత భారాస ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని ఆరోపించారు.

నలుగురు కాంగ్రెస్ నేతలకు కీలకపదవులు

ద్వారా నలుగురు కీలక నేతలకు అవకాశం కల్పించినట్లయింది. ఆర్టీసీ ఛైర్మన్ సహా మరికొన్ని కీలక పదవులకు ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చినట్లు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్ వచ్చాక వాటిపై స్పష్టత రానుంది.

రాజన్నను దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

వేములవాడ (జనంసాక్షి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత కుటుంబ సమేతంగా వేములాడ రాజన్న సన్నిధిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ ,ఆలయ అధికా రులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.తిరుపతిరావు ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, పట్టణ సిఐ కరుణాకర్, కోర్టు, ఆలయ సిబ్బంది ఉన్నారు

లెనిన్ ఆశయాల వెలుగులో ముందుకు సాగాలి

ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం: సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చలపతి రావు

గోదావరిఖని, జనవరి 21, (జనం సాక్షి):
సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐ.ఎఫ్.టి.యు కార్యాలయంలో మార్క్సిస్టు మావో ఉపాధ్యాయుడు కమ్యూనిస్టు సిద్ధాంతకర్త వి ఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సభ ఆదివారం నిర్వహించారు.సభలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు జె.వి చలపతిరావు ముఖ్యవక్తంగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కష్టజీవుల విముక్తి కోసం మార్క్స్, ఎంగిల్స్ లు సిద్ధాంతాన్ని రూపొందిస్తే ఆ సిద్ధాంతం వెలుగులో లెనిన్ 1917లో విప్లవాన్ని తీసుకొచ్చారు. అదే అక్టోబర్ విప్లవం అని అంటారు. జార్ చక్రవర్తుల నిరంకుశ పాలనలో ఆ దేశ ప్రజలను అణచివేత, హింసకు గురిచేస్తూ ప్రజలను బానిసలుగా మార్చి తినడానికి లేని పరిస్థితుల్లో ప్రజలందరినీ విప్లవానికి సన్నద్ధం చేసి ఆ ప్రజల్ని పోరాటాల వైపు నడిపించి విప్లవాన్ని తీసుకొచీన వ్యక్తి లెనిన్ అని 1917 అక్టోబర్ (నవంబర్ 7) విప్లవం అంటారు. ఆ విప్లవం విజయం సాధించి ఆ దేశంలో మొట్ట మొదటి సారిగా ప్రపంచంలో కమ్యూనిస్టు సిద్ధాంతం వెలుగులో సోషలిస్టు విజయాన్ని సాధించిన చరిత్ర లేనిన్ దని అన్నారు. 1917లో విప్లవ విజయాన్ని సాధించి 1924 జనవరి 21న మరణించాడు కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి ప్రజలకు విముక్తి కలిగించిన వ్యక్తి కామ్రేడ్ లేనినని ఆయన ఆశయ సాధన కోసం ఈ దేశంలో ఉన్నటువంటి ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ ఈ దేశంలో సోషలిస్టు విజయాన్ని సాధించే లక్ష్యంతో పోరాట కర్తవ్యాలను రూపొందించుకొని ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి ప్రజలకు విముక్తి కలిగించిన వ్యక్తి కామ్రేడ్ లేనినని ఆయన ఆశయ సాధన కోసం ఈ దేశంలో ఉన్నటువంటి ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ ఈ దేశంలో సోషలిస్టు విజయాన్ని సాధించే లక్ష్యంతో పోరాట కర్తవ్యాలను రూపొందించుకొని ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సభ కు పార్టీ జిల్లా నాయకులు ఈ నరేష్ అధ్యక్షత వహించగా సీపీఐ (ఎం ఎల్) న్యూడె మోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న, పార్టీ జిల్లా నాయకులు ఐ కృష్ణ, ఏ వెంకన్న, బి అశోక్, చిలుక శంకర్, కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య, కాదాసి లింగమూర్తి, డివిజన్ నాయకులు కే జ్యోతి,బి బుచన్న,ఎం దుర్గయ్య,ఎస్ రాజన్న,డి బుచ్చమ్మ,పీ రమేష్,ఎం కొమరయ్య,ఎడ్ల రవికుమార్, అరుముల్ల తిరుపతి,కే దర్మెందర్,ఎస్ తిరుపతి,కే ఎల్లయ్య, బాలకృష్ణ,వి సాంబయ్య,జే రాజన్న, ఆర్ రాయ మల్లు, బి కొమరయ్య,రాయ మల్లమ్మ,వి రాజనర్సు,వినోద్ పాల్గొన్నారు.

మానవాళి మనగడకు కమ్యూనిజమే దిక్సూచి..

- 'ఖని'లో వీఐ లెనిన్ శత వర్ధంతి..
- లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయాలి..
- సిపిఐ నగర కార్యదర్శి కే. కనకరాజ్ ..

**గోద

ఆట

పంత్ ఐపీఎల్‌లో రాణిస్తే చాలు..

టీ20 ప్రపంచ కప్‌లో రిషభ్ పంత్ ఆడటంపై జహీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు.. అఫ్గాన్‌తో సిరీస్ అనంతరం రోహిత్ చేసిన పోస్టుపై సురేశ్ రైనా కామెంట్లు..పాక్ సరికొత్త ఓపెనింగ్ జోడీపై మాజీ పేసర్ విశ్లేషణ.. ఇలాంటి క్రికెట్ వార్తలు మీ కోసం..”ప్రమాదం జరగటానికి ముందు వరకు రిషభ్ పంత్ క్రికెట్ ప్రయాణం అద్భుతంగా ఉంది. ఎప్పటికప్పుడు ఆటను మెరుగుపర్చుకున్నాడు. ఇప్పుడు గాయాల నుంచి కోలుకుని వచ్చాక అతడిని మైదానంలో చూడాలని అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అతడి పునరాగమనం చాలా కష్టంగానే ఉంటుంది. బ్యాటింగ్‌లో లయను అందుకొనేందుకు సమయం పట్టవచ్చు. మైదానంలో ఎలా కదులుతాడనేదే ముఖ్యం. ఐపీఎల్ నాటికి సిద్ధమై.. ఆ టోర్నీలో రాణించగలిగితే సెలక్టర్లు అతడిపై దృష్టిసారిస్తారని భావిస్తున్నా” అని జహీర్ ఖాన్ వెల్లడించాడు.అఫ్గాన్‌తో చివరి టీ20లో రోహిత్ శర్మ సెంచరీ సాధించాడు. రింకు సింగ్‌తో కలిసి ఐదో వికెట్‌కు 190 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. ఆ సిరీస్ అనంతరం రోహిత్ తన సోషల్ మీడియా ఖాతాలో ఫొటోలను షేర్ చేస్తూ.. “దీన్ని ప్రేమిస్తున్నా” అని క్యాప్షన్ ఇచ్చాడు. ఈ పోస్టుకు భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా స్పందించాడు. “ఈ కారణం చాలు నువ్వు ఉ.ూ.ం.ు కావడానికి కెప్టెన్” అని కామెంట్ చేశాడు.”బ్రదర్ రిజ్వాన్.. నువ్వు దాదాపు నాలుగేళ్లపాటు బాబర్‌తో కలిసి ఇదే స్థానంలో మమ్మల్ని అలరించావు. ఒకవేళ నాలుగైదు మ్యాచుల్లో కుర్రాళ్లు విఫలమైనంత మాత్రాన ఎవరూ బాధపడరు. కొత్తగా ప్రయత్నిస్తున్నప్పుడు కాస్త సమయం ఇవ్వాలి. అప్పుడే వారు మెరుగయ్యేందుకు అవకాశం ఉంటుంది” అని పాక్ మాజీ పేసర్ మహమ్మద్ ఆమిర్ వ్యాఖ్యానించాడు. చాలా టీ20ల్లో బాబర్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన రిజ్వాన్.. తాజాగా కివీస్‌తో సిరీస్‌లో యువ క్రికెటర్ సైయామ్ ఆయుబ్‌తో ఈ బాధ్యతలు పంచుకొన్నాడు. బాబర్ వన్‌డౌన్‌లో వస్తున్నాడు.టెస్టుల నుంచి తనను తప్పించడంతో యూకేకు వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నట్లు వచ్చిన వార్తలను పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ కొట్టిపారేశాడు. చాలా రోజుల తర్వాత ఆసీస్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపికైనప్పటికీ పరుగులు చేయడానికి కొంత ఇబ్బంది పడ్డాడు. దీంతో అతడిని పాక్ బోర్డు పక్కన పెట్టింది.

బౌలర్ల విషయంలో రోహిత్ తెలివి ప్రదర్శించాలి

స్వదేశంలో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్‌ను ఢీకొట్టేందుకు టీమ్‌ఇండియా సిద్ధమవుతోంది. జనవరి 25 నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా తొలి టెస్టు మొదలుకానుంది.మూడో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకొనేందుకు ఇది అత్యంత కీలకమైన సిరీస్. ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న భారత్ అగ్రస్థానంపై గురి పెట్టింది. స్వదేశంలో అయినప్పటికీ ఇంగ్లాండ్‌ను తక్కువగా అంచనా వేయొద్దని టీమ్‌ఇండియాకు మాజీ క్రికెటర్లు కీలక సూచనలు చేశారు. బౌలర్లను చాలా తెలివిగా వినియోగించుకోవాలని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ పేర్కొన్నాడు.”కెప్టెన్‌గా జట్టును విజయపథంలో నడిపించాలి. అందుకోసం బ్యాటింగ్ ఆర్డర్ కూర్పు ఎంత కీలకమో.. బౌలర్లను సరైన సమయంలో తెలివిగా వినియోగించుకోవడమూ ముఖ్యమే. హైదరాబాద్ పిచ్ ఆరంభంలో ఎక్కువగా టర్న్ కాదు. ఒకవేళ ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంటే లంచ్ సమయం వరకు శుభారంభం చేసేందుకు ప్రయత్నిస్తుంది. ఇలాంటప్పుడే రోహిత్ తన బౌలర్లను వాడుకుంటాడనేది చూడాలి. బ్యాటర్‌గా రోహిత్‌కు పెద్ద ఇబ్బందేమీ లేదు. ఇంగ్లాండ్‌పై మంచి రికార్డే ఉంది. గత స్వదేశీ సిరీస్‌లో చెన్నైలో అద్భుత శతకం సాధించాడు. స్పిన్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌పై బాగా ఆడతాడు. ఇప్పుడు అతడు ఆడుతున్నతీరుతో భారత్‌కు శుభారంభం దక్కడం ఖాయం. ఆ తర్వాత వచ్చే బ్యాటర్లు స్వేచ్ఛగా ఆడేస్తారు” అని గావస్కర్ తెలిపాడు.

తొలి రెండు టెస్టులకు భారత జట్టు ఇదే:
రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, కేఎస్ భరత్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ముకేశ్ కుమార్, జస్‌ప్రీత్ బుమ్రా, అవేశ్ ఖాన్

షోయబ్ మాలిక్ అరుదైన ఘనత

పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ సృష్టించిన ఓ రికార్డు నెట్టింట వైరల్‌గా మారింది. మళ్లీ పెళ్లి చేసుకున్నట్లు శనివారం సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే.ఇప్పుడు ఇదే చర్చనీయాంశమైన క్రమంలో షోయబ్ మాలిక్ అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో 13 వేలకుపైగా పరుగులు చేసిన తొలి ఆసియా క్రికెటర్‌గా అవతరించాడు. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (ఃఖఒ)లో ఫార్చూన్ బరిషల్ తరఫున బరిలోకి దిగాడు. రాంగ్‌పుర్ రైడర్స్ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్య ఛేదనలో షోయబ్ 18 బంతుల్లో 17 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. తన జట్టును గెలిపించాడు.టీ20 కెరీర్‌లో 13,010 పరుగులు చేసిన బ్యాటర్‌గా షోయబ్ నిలిచాడు. అతడి కంటే క్రిస్ గేల్ (14,562) మాత్రమే ముందున్నాడు. మాలిక్ మొత్తం 526 మ్యాచ్‌లు ఆడాడు. 124 అంతర్జాతీయ టీ20ల్లో 2,435 పరుగులు చేశాడు. మిగతావన్నీ ఫ్రాంచైజీ క్రికెట్‌లోనే ఆడాడు. ఐపీఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన మాలిక్.. ఇతర టోర్నీల్లో పాల్గొన్నాడు.

సూపర్ ఓవర్‌లో రోహిత్ రెండుసార్లు బ్యాటింగ్..

సరికాదు

స్పందించిన అఫ్గాన్ క్రికెటర్

భారత్, అఫ్గానిస్థాన్ మధ్య ఉత్కంఠగా సాగిన మూడో టీ20లో భారత్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో రెండు సూపర్ ఓవర్లు జరిగాయి.కెప్టెన్ రోహిత్ శర్మ రెండింటిలోనూ బ్యాటింగ్ చేశాడు. దీంతో ప్రస్తుతం క్రికెట్ నియమాలపై చర్చ జరుగుతోంది. తాజాగా అఫ్గాన్ క్రికెటర్ కరీం జనత్ స్పందించాడు. మొదటి సూపర్ ఓవర్లో రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ రెండో ఓవర్లో సైతం బ్యాటింగ్‌కు రావడం సరైంది కాదని అతడు అభిప్రాయపడ్డాడు. “మా జట్టు యాజమాన్యం అంపైర్లను సంప్రదించింది. దాని గురించి మాకు అవగాహన లేదు. రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగితే మళ్లీ ఆడలేము కదా? కానీ రోహిత్ వచ్చాడు. ఎలాగు అది జరిగిపోయింది ప్రస్తుతం దాని గురించి అంతగా చర్చ అవసరం లేదు. మా కెప్టెన్, కోచ్ దీనిపై చర్చించుకున్నారు” అన్నాడు.”క్రికెట్ నియమాల ప్రకారం రిటైర్డ్ ఔట్‌గా వెళ్తే మళ్లీ బ్యాటింగ్‌కు రాకూడదు. రిటైర్డ్ హర్ట్‌గా వెళ్తే మాత్రం అవకాశముంటుంది. కానీ రోహిత్ పరిస్థితి నాకు అర్థం కాలేదు. ఇంతకు ముందెన్నడు రెండు సూపర్ ఓవర్లు జరగలేదు. రూల్స్‌ను అధ్యయనం చేస్తున్నాం” అని అఫ్గాన్ కోచ్ జొనాథన్ ట్రాట్ పేర్కొన్నాడు.

షోయబ్ మాలిక్ మరో పెళ్లిపై సానియా కుటుంబం స్పందన!

పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ మూడో పెళ్లి చేసుకోవడం సంచలనంగా మారింది. దీంతో భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా నుంచి అతడు విడిపోయిన విషయం వెలుగులోకి వచ్చింది.తాజాగా షోయబ్ పెళ్లిపై సానియా టీమ్, కుటుంబ సభ్యులు ఓ ప్రకటన విడుదల చేశారు. “సానియా వ్యక్తిగత వివరాలను ఎప్పుడూ గోప్యంగానే ఉంచుకుంది. పబ్లిక్ లైఫ్‌కు దూరంగానే వ్యవహరించింది. ఇప్పుడు షోయబ్ మాలిక్ మరో పెళ్లి చేసుకోవడంతో స్పందించాల్సిన అవసరం ఏర్పడింది. వీరిద్దరూ కొద్ది నెలల కిందటే విడాకులు తీసుకున్నారు. మరో వివాహం చేసుకున్న షోయబ్ కొత్త ప్రయాణం బాగుండాలని సానియా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపింది” అని ఆమె తరఫున ప్రకటన వెలువడింది.షోయబ్ మాలిక్, సానియా మీర్జా విడిపోవడానికిగల స్పష్టమైన కారణాలు తెలియరాలేదు. మాలిక్ వివాహేతర సంబంధాలే దీనికి కారణమని పాక్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయితే, వీరిద్దరి విడాకులు ఇరు కుటుంబాలకు ఇష్టం లేనట్లు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా మాలిక్ మూడో పెళ్లి చేసుకోవడం అతడి కుటుంబ సభ్యులకే నచ్చనట్లు సమాచారం. దీంతో ఆ పెళ్లికి వారంతా దూరంగా ఉన్నట్లు తెలిసింది. “షోయబ్ మాలిక్ కుటుంబం నుంచి ఎవరూ ఈ పెళ్లికి హాజరు కాలేదు. ఇప్పటికే విడాకులు తీసుకున్న సనా జావెద్‌ను మాలిక్ వివాహం చేసుకోవడం వారికి ఇష్టం లేదు. సానియాతో విడాకులు తీసుకోవడం కూడా మాలిక్ సోదరికి నచ్చలేదు. ఇదంతా మాలిక్ వివాహేతర సంబంధాల వల్లేనని వారంతా భావిస్తున్నారు” అని పాక్ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

‘మైదాన్’ ఈసారైనా!

కొత్త రిలీజ్ డేట్‌పై ప్రచారం

ముంబయి: విభిన్న కథా చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తుంటారు బాలివుడ్ నటుడు అజయ్‌దేవగణ్ ఫుట్‌బాల్ కోచ్‌గా ఆయన నటించిన చిత్రం ‘మైదాన్’ అమిత్ శర్మ దర్శకుడు. ఇప్పటికే పలు సందర్భాల్లో రిలీజ్ డేట్‌ను ప్రకటించినప్పటికీ అనివార్య కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. రిలీజ్ డేట్‌కు సంబంధించి తాజాగా నెట్టింట కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. ఈద్ కానుకగా ఏప్రిల్ నెలలో ఇది విడుదల కానుందంటూ ప్రముఖ సినీ విశ్లేషకుడు తరణ్ ఆదర్శ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.భారత ప్రముఖ ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని ‘మైదాన్’ను తీర్చిదిద్దారు. అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్ర పోషిస్తుండగా.. అబ్దుల్ రహీమ్ సతీమణిగా ప్రియమణి కనిపించనున్నారు. జీ స్టూడియోస్, బోనీకపూర్ సంయుక్తంగా నిర్మించారు. అబ్దుల్ రహీమ్ పాత్రలో నటించడం గర్వంగా ఉందని అజయ్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. మనసుని హత్తుకునేలా అమిత్ శర్మ దీనిని తీర్చిదిద్దారన్నారు.

ఆద్యంతం ఆసక్తిగా ఆర్టికల్ 370

’ఓఎమ్‌జీ 2’ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది అందాల తార యామీ గౌతమ్. ఇప్పుడు ఆమె మరో సరికొత్త కథతో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది.ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ‘ఆర్టికల్ 370’. ఆదిత్య సుహాస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆర్టికల్ 370 నేపథ్యంలో కశ్మీర్‌లో జరిగిన పరిస్థితుల ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. తాజాగా ఈ సినిమాలోని యామీ ఫస్ట్‌లుక్‌ను పంచుకుంటూ.. టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. టీజర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ఇందులో ఓ పవర్‌ఫుల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్‌గా యాక్షన్ అవతారంలో కనిపిస్తూ ఆకట్టుకుంటోంది యామీ. జియో స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియమణి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సినిమా వచ్చే నెల 23న విడుదల కానుంది.

జనంసాక్షి సినిమా

సాయిపల్లవి సోదరి నిశ్చితార్థం

నటి సాయిపల్లవి ఇంట పెళ్లి వేడుకలు మొదలయ్యాయి. ఆమె సోదరి, నటి పూజ కన్నన్ వివాహం త్వరలో జరగనుంది.తన స్నేహితుడు వినీత్‌తో పూజ ఎంతోకాలం నుంచి ప్రేమలో ఉన్నారు. ఇరు కుటుంబాల పెద్దలు అంగీకారం తెలపడంతో మరికొన్ని రోజుల్లో వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలోనే ఎంగేజ్‌మెంట్ సెలబ్రేషన్స్ మొదలయ్యాయంటూ పూజ ఇన్‌స్టాలో ఫొటో షేర్ చేశారు. మెహందీ పెట్టుకుని చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.సాయిపల్లవి సోదరిగా పూజ దక్షిణాది ప్రేక్షకులకు సుపరిచితురాలే. కోలీవుడ్ చిత్రం ‘చితిరై సెవ్వానం’తో నటిగా ఎంట్రీ ఇచ్చారు. 2021లో ఇది విడుదలైంది. పూజ నటనకు అంతటా ప్రశంసలు దక్కాయి. జీవిత భాగస్వామిని పరిచయం చేస్తూ ఇటీవల ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. “వినీత్.. నా సన్‌షైన్. ఇప్పటివరకూ నా పార్ట్‌నర్ ఇన్ క్రైమ్.. ఇకపై నా జీవిత భాగస్వామి” అని పేర్కొన్నారు.

తారా, సకీనాల ప్రేమకథ మరోసారి?

’గదర్ 2’.. ఇటీవల విడుదలైన ఈ సినిమా బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించింది. ఇందులో తారా సింగ్, సకీనాల ప్రేమకథకు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు.సన్నీ దేవోల్, అమీషా పటేల్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని అనిల్ శర్మ తెరకెక్కించారు. ఈ సినిమా విజయంతో దీనికి కొనసాగింపుగా ‘గదర్ 3’ని రూపొందించడానికి చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ‘తారా సింగ్, సకీనా మళ్లీ రాబోతున్నారు. ‘గదర్ 2’ సినిమా విడుదలైనప్పటి నుంచి మూడో భాగం కోసం చిత్రబృందం చర్చలు జరుపుతూనే ఉంది.

‘కంగువా’ ఎప్పుడంటే..

మేమింకా రిలీజ్ డేట్ ఫిక్స్ చేయలేదు: నిర్మాత

సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ‘కంగువా’ శివ దర్శకుడు. పీరియాడికల్ డ్రామాగా ఇది తెరకెక్కుతోంది.ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. దీనిని ఉద్దేశించి నిర్మాత ధనంజయన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది తమ డ్రీమ్ ప్రాజెక్ట్ అన్నారు. “సినిమా పూర్తి కాకముందే రిలీజ్ డేట్ ప్రకటించి ఒత్తిడికి గురి కావడం మాకు ఇష్టం లేదు. ఇది ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్. 3డీ, సీజీ వర్క్‌కు చాలా సమయం పట్టొచ్చు. అందుకే మేమింకా రిలీజ్ డేట్ నిర్ణయించలేదు. సూర్య పార్ట్ షూట్ పూర్తైంది. బాబీ దేవోల్‌పై చిత్రీకరించాల్సినవి, కొంత ప్యాచ్ వర్క్ మిగిలి ఉంది. 10 భాషల్లో థియేటర్ రిలీజ్ చేయనున్నాం. ఓటీటీ వెర్షన్ విదేశీ భాషల్లోనూ విడుదల చేస్తాం. ప్రస్తుతం మా దృష్టి పోస్ట్ ప్రొడెక్షన్‌పై ఉంది” అని అన్నారు. కంగ అనే పరాక్రముడి కథతో ‘కంగువా’ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇందులో సూర్య ఆరు భిన్నమైన అవతారాల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దిశా పటానీ కథానాయిక.తమ బ్యానర్‌లో సిద్ధమవుతోన్న మరో ప్రాజెక్ట్ ‘తంగలాన్’ను ఉద్దేశించి ధనంజయన్ మాట్లాడుతూ..”ఇదొక యూనివర్సల్ స్టోరీ. ప్రేక్షకులను అలరించే విధంగా దీనిని తీర్చిదిద్దడం ఓ సవాల్. భారీ స్థాయిలో విడుదల చేయాలనుకుంటున్నాం. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ప్రమోషన్స్ చేస్తాం. ఉత్తరాదితోపాటు విదేశాల్లో ప్రచారం చేయడానికి విక్రమ్ సిద్ధంగా ఉన్నారు. ఫిబ్రవరి నాటికి సినిమా పూర్తైతే దానికి అనుగుణంగా విడుదల చేస్తాం.” అని చెప్పారు. విక్రమ్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రానికి పా.రంజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాళవికా మోహనన్ కథానాయిక.



అనాథ చిన్నారుల కోసం ‘గుంటూరుకారం’ స్పెషల్ షో

సితార మంచి మనసు..

హైదరాబాద్: మహేశ్‌బాబు కుమార్తె సితార మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. అనాథ చిన్నారుల కోసం ‘గుంటూరుకారం’ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు.మహేశ్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏఎంబీ సినిమాస్‌లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు సితార హాజరయ్యారు. చిన్నారులతో కాసేపు సరదాగా ముచ్చటించారు. వారితో ఫొటోలు దిగారు. సంబంధిత ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. సితార మంచి తనాన్ని నెటిజన్లు మెచ్చుకుంటున్నారు.’అతడు’, ‘ఖలేజా’ తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ – మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రమిది. శ్రీలీల కథానాయిక.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
22 జనవరి 2024

అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయండి

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు వినతి పత్రం అందించిన ఎమ్మెల్సీ కవిత
- ఈ నెల 26న రౌండ్‌టేబుల్ సమావేశం
- బీసీ సంఘాలు, ప్రొఫెసర్లు, మేధావులు, రాజకీయ పార్టీలకు ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 21 (జనంసాక్షి) : అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు భారత జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం హైదర్ గూడలోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో స్పీకర్ ను కలిసి ఎమ్మెల్సీ కవిత వినతి పత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ బీసీల కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన సంఘ సంస్కర్త అయిన జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని స్పీకర్‌ను కోరామని వెల్లడించారు. గతంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోరాటం చేసి అసెంబ్లీ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకున్నామని, ఇప్పుడు అదే స్ఫూర్తితో పూలే విగ్రహం కోసం కూడా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 11న పూలే జయంతి లోపు స్పీకర్, ప్రభుత్వం స్పందించి సానుకూల నిర్ణయాన్ని తీసుకుంటారని భావిస్తున్నామని తెలిపారు. అంటువంటి సమతామూర్తులను, సమానతత్వాన్ని ప్రబోధించిన టువంటి మహనీయులను అసెంబ్లీకి వెళ్లే వాళ్లు చూస్తే చట్టాలు చేయడంలో, ప్రజలకు న్యాయం కల్పించడంలో స్ఫూర్తి ప్రదాతగా ఉంటారని చెప్పారు. ఏప్రిల్ 11 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారత్ జాగృతి ఆధ్వర్యంలో ఇతర బీసీ సంఘాల మద్దతును తీసుకొని వివిధ కార్యక్రమాలు చేపడుతామని ప్రకటించారు. ప్రతి గ్రామం నుంచి ఈ డిమాండ్ వచ్చేలా చేస్తామని స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన బలహీన వర్గాల సమూహానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఉండాలన్న చర్చ దేశమంతా జరుగుతోందని చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, బీసీ జన గణన చేపడుతామని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు హామీలు ఇచ్చాయన్నారు. భారత్ జాగృతి చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని గుర్తు చేశారు. బతుకమ్మ పండగకు రాష్ట్ర పండగ హోదా ఇవ్వాలని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోనే డిమాండ్ చేసి సాధించుకున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు అసెంబ్లీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తాము అలుపెరగని పోరాటం చేసి సాధించామని వివరించారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీపై యుద్ధం చేసి ఢిల్లీ స్థాయిలో ఉద్యమించి మహిళా బిల్లుపై దేశవ్యాప్తంగా చర్చకు తీసుకొచ్చామని, తద్వారా మహిళా రిజర్వేషన్లను సాధించుకోవడంలో భారత్ జాగృతి కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

వినతి పత్రంలోని అంశాలు

"ఆధునిక భారతదేశంలో పునరుజ్జీవన ఉద్యమ పితామహుడిగా మహాత్మా జ్యోతీరావు పూలే కృషి చిరస్మరణీయం. అణగారిన వర్గాల పట్ల, మహిళల పట్ల వివక్షకు చరమగీతం పాడుతూ ఈ దేశంలో సామాజిక సమానత్వానికి బాటలు వేసిన ఆద్యులు వారు. సంఘాన్ని సంస్కరిస్తూనే వివక్షకు గురైన వర్గాల గుడిసెలో అక్షర దీపం వెలిగించిన కాంతిరేఖ పూలే. మహోన్నతమైన ఈ వ్యక్తిత్వం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, పూలేను తన గురువుగా ప్రకటించుకున్నారు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్. ఉన్నతమైన, ఉదాత్తమైన ప్రజాస్వామిక భావనలు చట్టసభలలో నిరంతరం ప్రతిఫలించాలనే ఉద్దేశ్యంతో మహనీయుల విగ్రహాలను ఆ ప్రాంగణంలో నెలకొల్పడం గొప్ప ఆదర్శం. గతంలో భారత జాగృతి నేతృత్వంలో జరిగిన ఉద్యమంతో ఉమ్మడి రాష్ట్రంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో డా. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు జరిగింది. ఇది మనందరికీ గర్వ కారణం. అదే కోవలోనే సమానత్వ స్ఫూర్తిని అనునిత్యం చట్టసభల స్మృతిపథంలో నిలిపే సదుద్దేశంతో మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహ ఏర్పాటు కూడా తెలంగాణ అసెంబ్లీలో జరగడం అవసరం. ఇది భారత జాగృతి సహా వివిధ సామాజిక సంస్థల, బీసీ సంఘాల చిరకాల కోరిక. తెలంగాణ స్వరాష్ట్రమై సుందర భవిశ్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్న సమయంలో సమానత్వ స్ఫూర్తి పతాక 'మహాత్మా జ్యోతీరావు పూలే' విగ్రహ ఏర్పాటు ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత ఇనుమడింప జేయగలదు. కావున వెనుకబడిన వర్గాల నుండి ఎదిగిన బిడ్డగా తమరి ఆధ్వర్యంలోనే ఈ మహత్కార్యం జరగాలని అకాంక్షిస్తున్నాను. అందుకై అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా తమరిని సవినయంగా కోరుతున్నాను." అని వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఈ నెల 26న రౌండ్ టేబుల్ సమావేశం

అసెంబ్లీ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు అంశంపై ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఈ సమావేశంలో పాల్గొనాల్సిందిగా పలువురు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మేధావులు, బీసీ సంఘాల నేతలను ఎమ్మెల్సీ కవిత స్వయంగా ఆహ్వానించారు. అన్ని రాజకీయ పార్టీలను కూడా ఆహ్వానించనున్నారు.

జైరాం రమేష్‌పై దాడిని ఖండించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, జనవరి 21 (జనంసాక్షి) : ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అస్సాం రాష్ట్రంలో చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, రాజ్యసభ ఎంపీ శ్రీ జైరాం రమేష్‌పై జరిగిన దాడిని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. బుద్ధిలేని గూండాయిజానికి ప్రజాస్వామ్యంలో స్థానం లేదన్నారు. ఇలాంటి ఘటనల వల్ల తమ పార్టీ నాయకత్వం, నాయకులు అధైర్యపడబోం అని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు అస్సాం ప్రభుత్వం బాధ్యత వహించాలని, భారత్ జోడో న్యాయ్ యాత్ర ఎటువంటి సంఘటనలు జరగకుండా సాగేలా తగు చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 40 ఏండ్ల తర్వాత కలిసిన బాల్య మిత్రులు

మహదేవపూర్ జనవరి 21 (జనం సాక్షి) : మహదేవపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 1984-85 సంవత్సరంలో పదో తరగతి చదివిన వందలాది మంది విద్యార్థులు 40 ఏండ్ల తర్వాత బాల్యమిత్రులు కలుసుకోవడం చెప్పుకోలేని మధురమైన అనుభవం అని ఆదివారం మహదేవపూర్ మండల కేంద్రంలో జెడ్పీ పాఠశాల ప్రాంగణంలో 1984 .85 విద్యా సంవత్సరములు పదవ తరగతి చదివిన వందల విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకుని ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు కలిసి ఉపాధ్యాయులకు స్వాగతం సుస్వాగతం పలికినారు. ఉపాధ్యాయులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులు శాలువాతో సన్మానించారు. పూర్వ విద్యార్థుల సమ్మెల కార్యక్రమానికి 1984 .85 సంవత్సరంలో విద్యాభ్యాసం నేర్పిన ఉపాధ్యాయులు దాగం సాంబమూర్తి . రెడ్డీస్ టీచర్ డైట్ కాలేజీ. తన్నీరు అంకమ్మ పిడిటి . రాజేశ్వరరావు హెచ్ఎం రెడ్డి ఏం దామోదర్ రెడ్డి రిటైర్డ్ ఎంఈఓ . హమీద్ రిటైర్డ్ హెచ్ఎం. సత్తయ్య శంకరయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు అంకన్న ఉపాధ్యాయులు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడం చాలా ఆనందకరమని 1984 85 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషమని మమ్మల్ని ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. మేము విద్యాభ్యాసం నేర్పిన విద్యార్థులు ఈరోజు అంచెలంచెలుగా ఎదిగి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు డాక్టర్లు ఇంజనీర్లు వ్యాపారవేత్తలుగా కావడం మాకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి. పోత వెంకటస్వామి. వేన్నపరెడ్డి రమేష్ రెడ్డి.ఆన్గోత్ సమ్మయ్య. గుజ్జేటి శ్రీనివాస్. డాక్టర్ హబీబ్ ఖాన్. వెంకటేశ్వరరావు. చల్ల వెంకటరెడ్డి. బాలాజీ రావు. గుడాల శ్రీనివాస్. కన్నె చంద్రయ్య. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత

శంషాబాద్, జనవరి 21 (జనంసాక్షి) : విదేశాల నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అక్రమంగా తరలిస్తున్న హేరాయిన్‌ను హైదరాబాద్ కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సౌత్ ఆఫ్రికా జాతీయరాలైన ఒక మహిళ ప్రయాణికురాలు లుసాక, జాంబియా నుంచి బయలుదేరి శంషాబాద్ విమానాశ్రయం సింగపూర్ వెళ్లడానికి ఎయిర్పోర్టుకు వచ్చింది. ఆమె కదలికలు ఆధారంగా అధికారులు అనుమానంతో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. తనిఖీలు చేయగా ఆమె హ్యాండ్ బ్యాగ్ లో నుంచి 5.92 కిలోల హెరాయిన్ ఉన్నట్లు గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ 41. 4 కోట్లు ఉంటుందని అంచనా. స్మగ్లింగ్‌కు పాల్పడిన మహిళను అదుపులోకి తీసుకొని ఆమెపై ఎన్‌డిపిఎస్ చట్టం 1985 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'డైరెక్ట్ ఇంగ్లీష్' శిక్షణా కేంద్రం ప్రారంభం

- ఇది 120 ఏళ్ల చరిత్ర గల లింగువాఫోన్ గ్రూప్
- హైదరాబాద్‌లో కార్యకలాపాలు షురూ

హైదరాబాద్, జనవరి 2024: ఆంగ్ల భాషా శిక్షణలో ప్రసిద్ధి చెందిన 'డైరెక్ట్ ఇంగ్లీష్' శిక్షణా కేంద్రాన్ని కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో ముఖ్య అతిథిగా విచ్చేసిన అకడమిక్ కౌన్సిల్ చైర్మన్, సెయింట్ జోసెఫ్ కళాశాల ప్రిన్సిపాల్ రెవ ఆంథోని సగయరాజా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్ట్ ఇంగ్లీష్ శిక్షణా సంస్థ ఎంతో ప్రసిద్ధ చెందినదన్నారు. ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డైరెక్ట్ ఇంగ్లీష్ మేనేజింగ్ డైరెక్టర్ (ఇండియా) సోన్యా చౌదరి మాట్లాడుతూ ఇది యూకే ఆధారిత ప్రపంచ నెంబర్ వన్ ఇంగ్లీష్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ అన్నారు. ఇది 120 సంవత్సరాలుగా 20 పైగా దేశాలలో లక్షా డెబ్బై ఐదు వేల మంది విద్యార్థులకు (ఆఫ్‌లైన్, ఆన్‌లైన్) శిక్షణ ఇచ్చిందన్నారు. ఇది దక్షిణ భారతదేశంలో మొదటి కేంద్రం, భారతదేశంలో రెండో కేంద్రం అన్నారు. ఇంగ్లీషు భాష నేర్చుకోవడంలో పెద్దలు, పిల్లలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. చాలా మంది జీవితాలను సుసంపన్నం చేసిన ఈ డైరెక్ట్ ఇంగ్లీష్ ను లూయిస్ అలెగ్జాండర్ స్థాపించారన్నారు. టైలర్ మేడ్ కోర్సులు అకడమిక్ ఎక్సలెన్స్ లక్ష్యంగా ఉన్న విద్యార్థులతో పాటు వృత్తిపరమైన ఎదుగుదల, కమ్యూనికేషన్ పట్ల మక్కువ ఉన్న వారికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి డైరెక్ట్ ఇంగ్లీషు తన నిబద్ధతను చాటుతుందన్నారు. తెలివైన నిపుణులు, ఆంగ్ల భాషపై ఆసక్తి కలిగి ప్రపంచ యవనికపై రాణించాలని అనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. డైరెక్ట్ ఇంగ్లీషు 75 ప్రఖ్యాత ప్రపంచ సంస్థలతో సహా ప్రపంచవ్యాప్తంగా పాఠశాలల్లోని అనేక మంది అభ్యాసకులపై సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి ఏడాది వెయ్యికి పైగా ఆన్‌లైన్ తరగతుల ద్వారా విద్యార్థులకు, నిపుణులకు భాషా నైపుణ్యాలలో శిక్షణ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ, సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర మాధవి, గ్లోబల్ ఎడ్జ్, ఐఐహెచ్ఎం ప్రిన్సిపాల్ పార్ ఎక్సలెన్స్ అవార్డు విజేత, ఆథరింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు ఎం షెర్విన్ తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను ప్రోత్సహిస్తా

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి, జనవరి 21 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి ఆధ్వర్యంలో గీసుగొండ మండలం కొనాయమాకుల రైతు వేదికలో పరకాల నియోజకవర్గ కుమ్మరుల నూతన సంవత్సర క్యాలెండర్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం వరంగల్ జిల్లా గీసుగొండలో ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కులవృత్తుల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని అన్నారు. పరకాల నియోజకవర్గంలో కులవృత్తులను తాను ప్రోత్సహిస్తానని కుమ్మరులు ఆత్మ గౌరవంగా బ్రతికెలా వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేయడంతో పాటు వారికి నిరంతరం అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ ఎంపీపీ బీమగానే సౌజన్య, గీసుగోండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,16వ డివిజన్ అధ్యక్షులు తుపాకి సంతోష్,తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దామెరుపుల నరేష్ ప్రజాపతి, జిల్లా ఉపాధ్యక్షులు పాలడుగుల నాగరాజు ప్రజాపతి, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ పోతుగంటి చక్రపాణి ప్రజాపతి, గీసుగొండ మండల కుమ్మరి సంఘం అధ్యక్షులు కందికొండ రాజు ప్రజాపతి, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు సమ్మయ్య ప్రజాపతి, సంగెం మండల అధ్యక్షులు రాజేష్ ప్రజాపతి, కుమ్మరి సంఘం కుల పెద్దలు పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా పెద్దోళ్ల గంగారెడ్డి

- శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్, జనవరి 21 (జనంసాక్షి) : కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన పెద్దోళ్ల గంగారెడ్డిని వారి నివాసంలో ఆదివారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ కాలంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, బిజెపి జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నో పదవులు అనుభవించిన పెద్దోళ్ల గంగారెడ్డి నిరంతరం పార్టీ కోసం కృషి చేసిన వారికి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా రాష్ట్ర నాయకత్వం గుర్తించడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కి, పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి, నియామకానికి కృషి చేసిన రాష్ట్ర నాయకత్వనికి కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్వ వైభవాన్ని తెస్తాం

- పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 21 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మట్టంపల్లి మండలంలోని కాల్వపల్లి, దొనబండ, లాలి తండాల్లో పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశాల సందర్భంగా మంత్రి మాట్లాడారు. మేళ్లచెరువు మండలం వేపలమాధవరం గ్రామంబీ మరియు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం మండలంలోని రేపల్లె, ఎర్రగుంట గ్రామాల్లో ఆదివారం చింతలపాలెం మండలం పులిచింతల ప్రాజెక్ట్ కాలనీలో రూ.80 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన 73, 74వ రాజ్యాంగ సవరణలకు అనుగుణంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల మూడంచెల వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శంకుస్థాపన మరియు నిర్వహణ, పారిశుద్ధ్య కార్యకలాపాలు తదితరాలు, ప్రైవేటు రుణదాతల ద్వారా నిధులు సేకరించి, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తమ ఆస్తులను తాకట్టు పెట్టడంతో దాదాపు అన్ని సర్పంచ్‌లు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీల సాధికారతతో పాటు కోల్పోయిన వైభవాన్ని పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీల్లో ఆస్తిపన్ను, ఇంటి పన్ను బకాయిలపై పెనాల్టీలను మాఫీ చేస్తుందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి పథకం (ఎస్‌జీజీపీ) కింద ఒక్కో తండా, గూడెం గ్రామ పంచాయతీలకు ఏటా రూ.25 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాలకు మేలు జరిగేలా పెసా చట్టాన్ని సవరించి అమలు చేస్తామన్నారు. గ్రామపంచాయతీల సాధికారత కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న మిగతా వాగ్దానాలన్నింటినీ నిలబెట్టుకుంటామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసే దిశగా అడుగులు వేస్తోందని ప్రజలు సంపూర్ణంగా సహకరించాలన్నారు.

ఎంపీ రవిచంద్రతో కేపీపాల్ భేటీ

హైదరాబాద్, జనవరి 21 (జనంసాక్షి) : రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో.. ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేపీ పాల్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసిన కేపీ పాల్.. ఆయనతో సుమారు గంట పాటు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో కాపుల స్థితిగతులు.. రాజకీయ చైతన్యం.. కాపుల ఓటు బ్యాంకు.. ఐక్యత.. రాబోయే ఏపీ ఎన్నికల్లో కాపులు తీసుకోవాల్సిన నిర్ణయాధికారం తదితర అంశాలు వీరి మధ్య చర్చ కు వచ్చాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105